Issued on 30-4-1957



THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

DEBATES

OFFICIAL REPORT

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

Thursday, the 23rd August, 1956.

The House met in the Assembly Hall, Kurnool, at half past eight of the clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

I. QUESTIONS AND ANSWERS.

STARRED QUESTIONS

Tribunals under Estates Abolition Act

204.

* 382-Q : SRI M. NAGI REDDI :—Will the Hon. the Minister for Revenue be pleased to state :

(a) whether the Government abolished the Tribunals constituted under the Estates Abolition Act in Vizianagaram and Chittoor ; and

(b) if so, the reasons therefor?

THE HON. SRI K. CHANDRAMOULI :—

Clause (a) The answer is in the affirmative.

Clause (b) The main reasons for their abolition are :

(1) the work of the Tribunals had of late decreased considerably;

(2) their jurisdictions being rather unwieldy, considerable time was being expended on tours in the va.ious districts although the work in some of these districts was negligible ;

(3) it was considered that it would be more expedient and economical to entrust the work of the Tribunals to the local District Judges.

SRI B. SANKARAIAH :—ఇప్పుడు ఈ జడ్జీలను వేసిన తరువాత కేసులు తొందరగా పరిష్కారము అగుచున్నవా? ఇంకా ఎన్ని పెండింగులో ఉన్నవి.

THE HON. SRI K. CHANDRAMOULI :— వేరే ప్రశ్న వేస్తే చెపుతాను.

[23rd August 1956

SRI V. VISWESWARA RAO : Judges ను నియమించారని అన్నారు గాని ఇంతవరకు నియమించినట్లు లేదు. Work ఏమీ జరగడంలేదని చెబుతున్నారు. వెంటనే నియమించుతారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :— తొందరగా ఆ పని చెయ్యడానికి అభ్యంతరములేదు.

Staff quarters in Community Development Block at Nuzvid

205.

* 148-Q: SRI V. VISWESWARARAO :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) whether the Government are constructing staff-quarters in Community Development Block at Nuzvid.

(b) how many offered their lands for constructing staff quarters; and

(c) why the particular land on which the quarters are consrtucted was selected, which is away from the town without any facility for water?

The HON. SRI K. VENKATA RAO:—

(a) The answer is in the affirmative.

(b) Only one person offered to donate 5 acres of land on the out skirts of the village free of cost for the construction of staff quarters.

(c) The site was selected as it is suitable and has been donated free of cost. The only fresh water tank which is being used by the villagers, is just opposite to the staff quarters. Fresh water also can be tapped at this place.

(ఎ) ఔనండి.

(బి) ఒకరు 5 ఎకరాల భూమి ఉచితంగా ఇస్తామన్నారు. అది గ్రామానికి పరిసరంలో ఉన్నది. ఈ స్థలం ప్రభుత్వం నిర్ణయించడానికి కారణం స్థలం ఉచితంగా దొరకడము, దానికి దగ్గరగా గ్రామస్థులు ఉపయోగించుకునే మంచినీటి చెరువు దానికి ఎదురుగా ఉండడము, ఇప్పుడు కొత్తగా కడుతున్న ఆసుపత్రికి దగ్గరగా ఉండడము; అవసరం అయితే ఆ భూమిలోనుంచి మంచినీరు తీసుకునే అవకాశం ఉండడము.

SRI V. VISWESWARA RAO :— ఒకరే స్థలం ఇస్తామని ముందుకు వచ్చారని మంత్రిగారు చెప్పారు. ముగ్గురు నలుగురు ఇస్తామని వచ్చినా అంగీకరించలేదని చెప్పుకుంటున్నారు. అది నిజమేనా ?

23rd August 1956]

THE HON. SRI K. VENKATA RAO :— అయితే అయి ఉండ వచ్చును. వేళకు ఇచ్చినది లాభిస్తుంది. సమయం అయిపోయాక బాజా ఏమీ లాభించదు.

SRI M. NAGI REDDI :— ఈ Staff Quarters కట్టడం అనేది Nuzvid లో నేనా లేకపోతే అన్ని Block Development, National Extension Services లోనూ కట్టవలెననే ఆలోచన ప్రభుత్వానికి, ఉన్నదా ?

THE HON. SRI K. VENKATA RAO :— అన్ని చోట్లా కట్టాలనే నిర్ణయం ఉన్నది. గవర్నమెంటువారు 25 బ్లాకులకు ప్రస్తుతం అప్పు ఇచ్చారు. కాబట్టి ఆ 25 బ్లాకులలో కట్టుతున్నారు.

Public Latrines for Harijans of Billavalasa village, Srikakulam District

206.

* 49-Q : SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) whether the Harijans of Billavalasa village in Cheepurupalli taluk of Srikakulam District are provided with Public latrines ; and

(b) if not, the reasons for withdrawing Land Acquisition proceedings in G. O. No. 208 Education and Endowments dated 13-3-56 ?

THE HON. SRI G. LATCHANNA :—

(a) The answer is in the negative.

(b) The Collector of Srikakulam has submitted proposals for withdrawal from acquisition of an extent of Ac. 0-40 cents covered by S. No. 7/2 (Part), out of 4-30 acs. notified for acquisition for house sites, the reasons being

(i) that S. No. 7/2 is being used as thrashing floor and Kallam by the owners of the land ; and

(ii) that some of the Harijan families have left the village and some Harijans have constructed their own houses to the East of the Cheri.

(ఎ) లేదండి.

(బి) అక్కడ ఎవరి కోరికపై ఈ proposal చెయ్యబడిందో వారిలో కొంత మంది వెళ్లిపోవడం తటస్థించడముతోపాటు, ఆ site కళ్లంగా ఉపయోగిస్తున్నందు వల్ల దానిని withdraw చెయ్యవలసిందని కలెక్టరుగారు చెప్పినందువల్ల withdrawal గురించి ఆర్డర్లు జారీచేసినారు.

[23rd August 1956

SRI S. VEMAYYA :— కొంతమంది హరిజనులు అక్కడనుంచి లేచి పోయినారని చెప్పారు. ఎంతమంది గ్రామంనుంచి లేచిపొయ్యారు? ఎంత దీర్ఘ కాలంగా correspondence లో ఉన్న తరువాత కలెక్టరుగారు withdraw చెయ్యమని ప్రభుత్వాన్ని కోరినారు ?

THE HON. SRI G. LATCHANNA :—ఇది 1954 డిసెంబరులో జరిగిన notification. 1955 July లో కలెక్టరుగారు విచారణచేసి అక్కడ propose చేసిన 52 families లో కొంతమంది వేరే స్వంతంగా ఇళ్లు కట్టుకోవడము మరికొంతమంది వెళ్లిపోవడం జరిగిందని తెలిసి public latrine కు 40 సెంట్ల భూమి declare చెయ్యడానికి ఆర్డర్లు జారీచేసినారు. ఆ 40 సెంట్ల జాగా ఆసామీలు దానిని కళ్లంగా ఉపయోగించినందునను, కళ్లం మరొకచోట చూపించే అవకాశం లేకపోవుటచేత దానిని విరమించవలసినదని కలెక్టరుగారు ఈ ఆర్డరు జారీచేసినారు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఆ భూస్వాములకు ఈ 40 సెంట్లు తప్ప వేరే భూమిలేదా ?

THE HON. SRI G. LATCHANNA :— లేకపోబట్టే withdraw చేసినాము.

SRI M. NAGI REDDI :—పోనీ ఆ స్థలం కళ్లంగా public కు ఉపయోగపడేది అయితే ఇంకో ప్రదేశాన్ని చూసి కట్టడానికి ప్రభుత్వం ఎందుకుఆలోచించదు ?

THE HON. SRI G. LATCHANNA :—కొంతమంది వేరే స్థలంలో కట్టుకొన్నారని కొంతమంది వెళ్ళిపోయినారని చెప్పిన విషయం సభ్యులు గమనించలేదను కుంటున్నాను.

SRI B. RAMA REDDI :—అధ్యక్షా, హరిజన నివేశ స్థలాలకు ఈ public latrines కొన్ని వేలు ఖర్చుపెట్టి కట్టడము, వారు వాటిని ఉపయోగించక పోవడము తటస్థిస్తున్నది. ఇది కేవలము waste గా ఉన్నది. ఈ విషయము ప్రభుత్వము ఆలోచించి వాటికి scavengers ను ఏర్పాటు చేయిస్తారా ? లేకపోతే అవి వృథా అయిపోతాయి.

THE HON. SRI G. LATCHANNA :—ఇప్పుడు ఈ proposal అనేది open public latrine proposal. గ్రామాలలో హరిజనులు, సవర్ణులు కూడా మరుగుదొడ్లు ఉపయోగించే అలవాటు తక్కువ. వారికి ఈ అలవాటు చెయ్యవలెనని, అది ఆరోగ్యదృష్ట్యా అవసరం అని ప్రభుత్వం మరుగుదొడ్లను ప్రోత్సహించు చున్నది.

SRI P. GUNNAYYA :—అధ్యక్షా, ఈ నివేశన స్థలములకు దరఖాస్తులు పెట్టుకొని కొన్ని సంవత్సరాలు అవుతూఉంది.

Mr. SPEAKER :—ఇది మరుగుదొడ్లకు సంబంధించినది. నివేశన స్థలాలకు కాదు.

SRI P. SATYANARAYANA RAJU :—Site proposal చెయ్యబడినప్పటికే అది కళ్లంగా ఉపయోగించ బడుతున్నదా ? లేక హరిజనులకు ఆ site ఇస్తారని కళ్లంగా ఉపయోగించుటవలన ప్రభుత్వం విరమించుకున్నదా ?

THE HON. SRI G. LATCHANNA :—Proposal కాకముందే కళ్లంగా ఉపయోగిస్తున్నారని ప్రభుత్వ report.

SRI PILLALAMARRI VENKATESWARLU :—కళ్లంగా ఉపయోగించుచున్నదానిని అసలు ఈ proposal క్రిందకు ఎందుకు వచ్చింది ?

THE HON. SRI G. LATCHANNA :—ఒక్కొక్క ఆఫీసరు తనిఖీ చేసినప్పటి దృక్పథం ఇంకొకరికి ఉండకపోవచ్చును. వెంకటేశ్వర్లుగారి దృక్పథం లచ్చన్నగారు అవలంభించాలంటే కాదు. పొలంగాఉన్నదని notification చెయ్యడం జరిగింది. Objection పెట్టినతరువాత కలెక్టరుగారు స్వయంగా enquiry చేసి ఇది కళ్లంగా ఉన్నది మరొక అవకాశము లేదు కాబట్టి withdraw చెయ్యడం మంచిదన్నారు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఇప్పుడు గ్రామ పారిశుధ్యంకోసం public latrine కట్టవలెనని నిర్ణయించినపుడు ఏదో కొంతమంది 5, 6 కుటుంబములు వెళ్ళిపోయారనే కారణముచేత public latrine కట్టే విధానము విరమించడం సవ్యం అని మంత్రివర్యులు భావిస్తున్నారా ?

THE HON. SRI G. LATCHANNA —వీలైనన్ని చోట్ల కట్టాలనే విధానము ఉంది. మరుగుదొడ్ల అలవాటు ప్రోత్సహించవలెనని మా కోరిక విధానం విరమించలేదు. ప్రతిచోటా కట్టాలనే నిర్ణయం లేదు.

SRI N. K. LINGAM :—అధ్యక్షా, ఆ ప్రాంతాలలో సవర్ణులకు ఒక latrine ఉన్నదా ? ఉంటే వారికి అవకాశం కల్పించడానికి ప్రభుత్వం ఆలోచించకుండా కొత్తవి ఎందుకు కట్టుతున్నారు ?

THE HON. SRI G. LATCHANNA :—సవర్ణులకు latrine లేదండి.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ప్రభుత్వ విధానం కాకపోవచ్చును. ఒక గ్రామంలో public latrine కట్టాలని అనుకున్నారు. కళ్ళంగా ఉన్నదానిని wrong గా notification చేశారు. కలెక్టరుగారు withdraw చేసినతరువాత ఇంకో స్థలం ఎందుకు సూచించలేదు ?

THE HON. SRI G. LATCHANNA :—ఎవరినిగురించి కట్టదలచుకున్నారో వారు అక్కడనుంచి లేచిపోయినారని చెప్పిన విషయం సభ్యులు గమనించకపోతే ఎట్లా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—కొన్ని చోట్ల public latrines పగలకొట్టమని కోరికలు వస్తున్నవి.

Integrated Co-operative Credit Scheme

207.

* 390-Q : SRI P. VENKATASUBBAYYA :—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state :

(a) the names of the Districts selected for introducing the integrated Co-operative Credit Scheme ; and

(b) if Cuddapah District is not one among them, the reasons for not selecting that District ?

THE HON. SRI D. SANJIVAYYA :—

(a) The districts selected for working the integrated scheme of rural credit on a pilot basis are Kurnool, West Godavari and Visakhapatnam.

(b) The areas for working the integrated scheme on a pilot basis have been selected, keeping in view the principles laid down by the Conference of State Ministers for Co-operation held at New Delhi in April, 1955, viz., that the areas selected should be compact, self-contained and of representative character in the economic life of the State, so that in the light of the experience gained, the schème might be worked on a wider scale during the Second Five Year Plan period. Cuddapah district was not selected as it was considered that the financial position of the District Co-operative Central Bank in Cuddapah would not permit it to undertake the onerous task of making adequate provision of credit to agriculturists through the reorganised larger-sized societies. The scheme will be extended to the other areas in the State, including Cuddapah, district, in due course.

23rd August 1956]

SRI N. C. SESHADRI :—అధ్యక్షా, మంత్రిగారు యీ integrated rural co-operative credit scheme లో include చేయడానికి కావలసిన అర్హతలు గురించి చదివినారు. అయితే యితర జిల్లాలలో కూడా అర్హతలు యింకా కొన్ని వున్నాయి. ఈ సంవత్సరం మూడు జిల్లాలకు మాత్రమే తీసుకోవాలని నిర్ధారణ ఏమయినా చేసుకున్నారా ? లేకుంటే యితర జిల్లాలకు యీ అర్హతలన్నీ లేవు. అన్ని అర్హతలు యీ మూడు జిల్లాలలోనే వున్నాయని వీనిని తీసుకున్నారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—మూడు జిల్లాలు తీసుకోవాలని లేదు. Pilot basis గా experimental గా try చేస్తున్నాం. ఇది representative character in the economic life of the states అనే టటువంటి విధంగా study చేసి యీ మూడు జిల్లాలలో ఆ తాలూకాలు select చేసినాం. In due course we are extending the scheme to the entire State.

SRI B. APPA RAO :—ఈ experiment లో యిద్దరు సభ్యులు అందులో ఆస్తులున్నటువంటి వారు జామీను ఉంటేగాని అప్పు యివ్వడానికి వీలులేకుండా వున్నది. ఆ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా ? దీని ఉద్దేశ్యం భగ్నం అవుతుంది కాబట్టి దీనిని గమనించి సవరణచేయడానికి ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—నా దృష్టికి రాలేదు. వస్తే ప్రయత్నం చేస్తాను.

SRI S. VEMAYYA :—ఈ జిల్లాలు take up చేసినప్పుడు ఏ ఏ basis ను ఆధారం చేసుకుని ముఖ్యందుగా select చేయడానికి పూనుకుంటారు ?

THE HON. SRI D. SANJIVAYYA :— Selection ఏమీ లేదు. Entire State కు extend చేస్తాం.

Supply of Forms and Registers to Panchayats

208.

* 449-Q : SRI M. NAGI REDDI :—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state :

(a) whether the Government are aware of the fact that the Press at Nellore selected by Government for supplying the required registers and forms etc., to the Village Panchayats has not been supplying them ?

THE HON. Sri A. B. NAGESWARA RAO :— The executive authorities of a few panchayats are reported to have complained to the Examiner of Local Fund Accounts regarding the non-compliance with their indents for registers and forms. The indents have since been complied with.

SRI M. NAGI REDDI :—ముఖ్యంగా యిండ్ల పన్నులు, వృత్తిపన్ను demand notice పుస్తకాలు supply కాలేదు. మరుసటి 6 నెలలు demand notice లు యివ్వకపోతే, అవి tax payers కు అందజేయకపోతే limitation పడతాయి. Demand అందజేయడానికి వీలులేదు. అందువల్ల ఇలాంటి case లలో ప్రభుత్వం ఏమి అవకాశాలు యిస్తుంది?

THE HON. Sri A. B. NAGESWARA RAO :— గౌరవ సభ్యులు చెప్పినవి Government వారికి ఏమీ complaints రాలేదు. Examiner of Local Fund Accounts కు 11 పంచాయతీలు వ్రాశారు. ఆ 11 పంచాయితీలలో మాకు వచ్చిన information ను బట్టి 10 పంచాయతీలకు supply చేశాము. ఒక పంచాయతీకి supply చేయలేదు. గౌరవ సభ్యులు definite information యిస్తే దానిమీద action తీసుకుంటాము.

SRI K. SUBBA RAO :— ఈ పుస్తకాలన్నీ కూడా Hoe & Co. వారి దగ్గరనుంచి తెప్పించుకోవలసినదని పంచాయతీలకు ఉత్తరవు లిచ్చినారు. Hoe & Co. వారు 6 నెలలయినా supply చేయడంలేదని ప్రభుత్వానికి తెలుసునా ?

THE HON. Sri A. B. NAGESWARA RAO :— Hoe & Co., కాదండి. ఈ సంవత్సరమే Municipal forms ను Venkatrama & Co., Local fund forms ను Nellore Printers Association, Nellore supply చేస్తున్నారు.

SRI M. NAGI REDDI :—ప్రతి పంచాయితీవారు వ్రాయాలని కొన్ని పంచాయతీలవారికి తెలియకపోవచ్చు. D. P. O. లందరికీ తెలుసు. డబ్బు M. O. చేసి సంవత్సరమైనది. ఇంతవరకు రాలేదు. ఇప్పుడు ఆ అధికారులు ఏమిచేయాలి ? Limitation పడుతుంది కాబట్టి ఖచ్చితమైన ఉత్తరువులు జారీచేస్తారా ?

THE HON. Sri A. B. NAGESWARA RAO :— గౌరవ సభ్యులు చెప్పారు కాబట్టి ఈ రోజుననే తగిన చర్య తీసుకుంటానని మనవిచేస్తున్నాను.

SRI K. SUBBA RAO :— పంచాయతీలు వేలకొద్ది వున్నాయి. కనుక యీ పుస్తకాలు వేరే కంపెనీల వారికివ్వకుండా ప్రభుత్వమే అచ్చువేయించి అందరికీ supply చేయించడానికి పూనుకుంటారా ?

THE HON. Sri A. B. NAGESWARA RAO :— ప్రస్తుతం వున్న పరిస్థితులనుబట్టి చూస్తే ప్రస్తుతం చేయించే సావకాశం కనబడదు.

SRI P. SREERAMULU :—ఈ పంచాయతీల సంఖ్య రాష్ట్రం మొత్తం మీద ఎక్కువగా పెరిగినందువల్ల adequate supply of forms లేకుండా వున్నది.

కాబట్టి ఏ జిల్లాలోని పంచాయతీలకు ఆ జిల్లా యి చేసేటట్టుగా జిల్లాకు ఒక press నిర్ణయించేసి ప్రభుత్వం ఆ press కు entrust చేస్తుందా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—ఒకసారి agreement enter అయిన తరువాత దానిని cancel చేయడం కష్టమేమో గనుక ఈ సంవత్సరానంతరం ప్రభుత్వం ఆలోచిస్తుంది.

SRI G. NARASIMHA MURTHY :— జిల్లాలో వున్న పంచాయతీలన్నింటికీ జిల్లాలో అయితేనే సకాలంలో supply అవుతుంది. Agreement అయినట్లు మంత్రిగారు శలవిస్తున్నారు. ఎప్పటికీ యీ agreement మారదా ? ఈలోపల మార్చడానికి ప్రభుత్వానికి అవకాశం వున్నదా లేదా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :— గౌరవ సభ్యులు వినిపించుకోలేదు. Agreement తదనంతరం ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవి చేశాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— ఈ agreement ఎన్నాళ్లుందండి ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :— వేరే ప్రశ్న వేయించండి.

Oyster Farm at Gogulapalli village of Kovur Taluk

209.

* 41-Q : SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Agriculture be pleased to state :

the amount of Revenue derived from Oyster Farm of Gogulapalli village in Kovur Taluk of Nellore District for 1954-55 and 1955-56?

THE HON. SRI K. OBULA REDDI :—The Revenue was nil for 1954-55 and Rs. 67-5-4 for 1955-56.

1954-55 ఆదాయం లేదండి. 1955-56 సంవత్సరానికి రు. 67-5-4.

SRI S. VEMAYYA :—ఆదాయం లేదన్నారు. ఆ సంవత్సరానికి ప్రభుత్వానికి దానిమీద ఖర్చువడిందేమో తెలుసుకోవచ్చునా ?

THE HON. SRI K. OBULA REDDI :—మరొక ప్రశ్న వేయండి.

SRI S. VEMAYYA :—ప్రభుత్వం నడుపుతున్నదా లేక private గా వున్నదా ? ప్రభుత్వమే నడిపితే నష్టదాయకంగా వుంటే private వ్యక్తుల కివ్వడానికి పూనుకుంటారా ?

[23rd August 1956

THE HON. SRI K. OBULA REDDI :—ఇది ప్రభుత్వం చేతులలోకి వచ్చి ఒక సంవత్సరమే అయినది. మన ప్రభుత్వం వేలం వేయడం జరిగింది. 3 సంవత్సరాలకు 202 రూపాయలు వచ్చింది. సంవత్సరానికి దాంట్లో 3 వ వంతు ఎంతవుతుందో అంత.

Sharing of income from Religious Endowments

210.

* 402-Q: SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Will the Hon. the Minister for Revenue be pleased to state:

(a) whether there was any agreement reached between the Archakas, the trustees and the Government on the sharing of the income from the Religious Endowments; and

(b) if so, what are the conditions?

THE HON. SRI K. CHANDRAMOULI :—A copy *of G. O. Ms. No. 2496 (Education and Endowments) dated 17–12–1955 containing the terms of agreement between the Archakas and the trustees regarding the apportionment of temple lands is placed on the Table of the House. The Government have no share in the income from the Religious institutions. But for the services rendered, every religious institution would pay to Government a contribution not exceeding 5% and audit fees not exceeding $1\frac{1}{2}$% of its annual income.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా, ఈ ఒడంబడిక వచ్చినతరువాత Audit fees మొత్తంకూడా అర్చకులదగ్గరనుండే వసూలు చేస్తున్నారు. దానికి కారణం ఏమిచెప్పగలరు ?

THE HON. SRI K. CHANDRAMOULI :—Terms of agreement ప్రకారం ఏ case లో ఎవరెవ రేమేమి pay చేయాలో అది ఉభయులూ ఒప్పుకున్నారు. అంతా యీ agreement ప్రకారం జరుగుతుంది. అందువల్ల agreement కు ఏదైనా భంగం వుంటే అది అమలు జరపడానికి ప్రభుత్వ అభ్యంతరం లేదు. వారందరూ agree అయి జరుపుతున్నపుడు complaint లు లేనప్పుడు దీని గురించి ఏమిచేయాలో తెలియడం లేదు.

SRI M. NAGI REDDI :—అధ్యక్షా, ఈ terms లో annexure లో 4 page లో

"Lands whose annual income ranges between Rs. 360/- and Rs. 2000/- in dry areas, and Rs. 750/- and Rs. 2000/- in wet areas proportion to be left in possession of Archakas" అని ఉంది.

* Vide appendix I at page 477 infra.

మెట్ట ప్రాంతాలలో అయితే 360 రూపాయల ఆదాయాన్ని మించి అని, పల్లం అయితే 750 ఆదాయంమించి అని మాత్రమే యీ share లోకి వస్తా యన్నారు. ఆ తేడా ఎందుకు చూపుతారు? మెట్టప్రాంతాలకు కూడా 750 చేయడానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచించకూడదు?

THE HON. SRI K. CHANDRAMOULI:—సామాన్యంగా dry areas నుంచి income రావడం తక్కువగా వుంటుంది. అందువల్ల wet areas ఒక ఎకరం వున్నప్పటికీ income ఎక్కువగా రావడానికి వీలుంటుంది. కేవలం అర్చకుల జీతాలు proportionate గా చేశాము. చేసినప్పుడు కనీసపక్షం 30 రూపాయలయినా యివ్వకపోతే బాగుండదు. Wet lands వున్నచోట ఎక్కువయిస్తే బాగుంటుంది. ఫలసాయంబట్టి వచ్చినతేడా యిది.

SRI T. LAKSHMINARAYANA REDDI:—Audit చేయకుండా audit fees వసూలు చేస్తున్నారన్న సంగతి ప్రభుత్వానికి తెలుసునా? గత 6 సంవత్సరాల నుంచి audit fees ఒకేసారి యిస్తున్నట్లు ప్రభుత్వానికి తెలుసునా?

THE HON. SRI K. CHANDRAMOULI:— Audit చేయకుండా వసూలు చేయడం లేదు. అయితే వసూలు చేయడానికి నేను యిదివరకు amendment లో తీసుకువచ్చాను. కారణము, తగాదాలు వస్తే గత 3 ఫసలీలకు వసూలు చేయడానికి వీలులేకుండా ఉంటుంది అని. ఆ నిర్ణయం అయిన తరువాత ఆ 3 ఫసలీలకు వసూలు చేశాము.

SRI M. NAGI REDDI:—Audit fees క్రింద కట్టాల్సిన డబ్బు share ను బట్టి కట్టాలన్నారు. 360 కు పైన అని మంత్రిగారే చెప్పారు. 360 కు మించి వచ్చే వాళ్ల audit fees అర్చకులమీద పడకుండా మిగతా డబ్బులోంచి కట్టేటట్టు ప్రభుత్వం ఆలోచిస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI:— ఆ విషయం యింత వరకు ప్రభుత్వం notice కు కూడా రాలేదండీ. ఈ terms అన్నీకూడా వారు ఒప్పుకున్నవే. ఏదయినా hardship వుంటే ఆలోచించడానికి అవకాశం ఉన్నది.

SRI S. VEMAYYA:—ఇపుడు అక్కడ ఉన్నటువంటి అర్చకులు లోగడ భూమినుండి అంతకుముందె వెడలగొట్టబడినట్లయితే వాండ్లకు రక్షణ ఏమి కన పడడంలేదు. ఇపుడు మాత్రం భూమిమీద ఉన్నటువంటి వారికి terms ప్రకారం రక్షణ ఇస్తుంది. ఇంతకు పూర్వం తొలగించబడ్డ వాండ్లకుకూడా ఈరక్షణ ద్వారా భూమిని మరల సంపాదించుకొనే దానికి ఏదైనా terms add చేయడానికి పూనుకొంటుందా?

THE HON. SRI K. CHANDRAMOULI :— ఈ terms యొక్క ప్రధాన ఉద్దేశం ఇదివరకు పూర్వము settle అయిపోయి ఉన్నవాటిని గురించి కాదండి. కోర్టులలో dispute లో ఉన్నవి, లేకపోతే ఇదివరకు settle కాకుండా ఉన్నవి, వాటికి మాత్రమే ఈ terms అనువర్తిస్తవి.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— అయ్యా ! terms లోనే ఉన్నాయి. కాని వాటిని implement చేసే trustees తమ క్రింద ఉన్నటువంటి పొలం సంగతి మాట్లాడకుండా వాండ్లదగ్గర ఉన్నటువంటి దానికి రావలసిన contribution కోసము, మొత్తం వసూలు చేయడానికి లేకపోతే trustees ఏమన్నా డబ్బు ఇస్తున్నటువంటి అర్చకులు ఉంటే ఆ అర్చకుల జీతాలు మినహాయించుకొని ఇవ్వడం జరుగుతుంది. అది అన్యాయమని ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—అది గోపాలక్రిష్ణయ్య గారి దృష్టికి వచ్చిందేమో కాని మాకు వచ్చిన రిపోర్టునుబట్టి చూస్తే ఈ agreements ఉభయులు కూడా చక్కగా implement చేస్తున్నారు. తొందరగా పని జరుగుతున్నది.

Grant of loans on Joint Pattas

211.

* 149-Q: SRI V. VISWESWARA RAO :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :—

(a) whether the Government instructed the Block Development Officers not to grant loans on joint pattas ; and

(b) if so, why?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) No.

(b) Does not arise.

(ఎ) లేదండి.

(బి) కాదండి.

SRI V. VISWESWARA RAO :—మంత్రిగారు instructions ఇవ్వలేదని చెప్పారు. కాని ఇవ్వడంలేదని చెప్పి చాలా blocks లో రోజు రోజూ తిప్పడం జరుగుతుంది. కొన్ని కొన్ని సందర్భాలలో partition survey చేయడానికి డబ్బు కట్టినతరువాతకూడ జరగడంలేదు, అని చెపుతున్నారు. కాబట్టి ఇప్పుడైనా joint patta మీద ఇవ్వవచ్చునని positive గ ఆర్డర్సు పంపిస్తారా ?

23rd August 1956]

THE HON. SRI K. VENKATA RAO :— ఈ ప్రశ్న దానికి సంబంధించినది కాదు. ఆయన ప్రశ్న సరిగా వ్రాసుకోకపోతే నా తప్పు కాదు. ఇక్కడ Revenue Dept. G. O. 2462, Dated 15th November 1955 లో నిర్ణయించబడిన పద్ధతినే గవర్నమెంటువారు తక్కావి loans అవి అలాగే ఇస్తున్నారు. అలాగే joint patta లకు సంబంధించి కూడ ఈ National Development Blocks లో కూడ loans ఇవ్వవచ్చు అని గవర్నమెంటువారు instructions పంపించారు.

Mr. SPEAKER :—The Revenue Minister very recently mentioned of relaxation of rules. So far as joint pattas are concerned there was total prohibition. He said that it is being relaxed.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—Joint patta విషయములో Minister గారు సెలవిచ్చింది ఈ flood control కు సంబంధించినంతవరకే relaxation అని చెప్పారుగాని తక్కిన విషయాలలో చెప్పలేదు. మొన్నవారు ఇచ్చిన statement నుబట్టి flood relief వ్యవహారంలో joint patta లు చిక్కు వస్తున్నవి. తక్కావి loans ఇవ్వవలెనంటే ఇబ్బందులు వస్తున్నవి. కనుక అది వీలైనంతవరకు relax చేయించండి. ప్రమాదంలో ఉన్నారని చెప్పారు.

Re-constitution of the Industrial Tribunal

212.

* 383-Q : SRI M. NAGI REDDI :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) whether the Government are considering to reconstitute the Industrial Tribunal ; and

(b) if so, the work that will be entrusted to it ?

THE HON. SRI G. LATCHANNA :—

(a) No, Sir.

(b) Does not arise.

(ఎ) లేదండి.

(బి) అందువల్ల రెండవ ప్రశ్నకు అవకాశం లేదు.

Municipal Council, Kurnool

213.

* 524-Q : SRI M. NAGI REDDI :—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state :

(a) whether the Government have issued orders asking Chairman of the Municipal Council, Kurnool to delegate his powers to the Vice-Chairman, even when he leaves the town for a few hours; and

(b) if so, what are the reasons for that order?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—

(a) The answer is in the affirmative.

(b) It was found that the Chairman was leaving Headquarters now and then without deligating his powers to the Vice-Chairman with the result that his letters addressed to Government were held up and covers containing Government correspondence intended for the Commissioner remained unopened until the Chairman returned to Headquarters.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—వారు ఊళ్లో కొద్ది గంటలు లేకపోయి నా Vice-chairman కు hand over చేయమని వ్రాశారే, ఊళ్లో ఉన్నప్పటికిన్ని కొన్ని గంటలు లేకపోయినాసరే powers delegate చేయమని అన్నారా? కారణం ఏమిటి? ఇట్లాగే అన్నిచోట్ల apply చేయిస్తారా?

THE HON. SRI A. B. NAGESWARA RAO :— ఊళ్లో ఉండి కొన్ని గంటలు absent అయితే అని కాదు. ఊళ్లోనుంచి అవతలికి వెళ్ళినపుదు కొన్ని గంటలు ఆలస్యమైనప్పటికి, అటువంటి specific instances గవర్నమెంటు నోటీసుకు వచ్చినాయి. తర్వాత I. G. of Local Administration, Regional Inspector of Local Boards inspection notes లో వ్రాయడంవల్ల వారికి సలహా పూర్వకంగా చెప్పారుగాని ఇది mandatory గా కాదు. Act కూడ contemplate చేసింది ఏమిటంటే వారు delegate చేయమని ఉందేకాని ఇది mandatory కాదని మీకు మనవిచేస్తున్నాను.

SRI N. K. LINGAM :—ఇపుడు మంత్రిగారు ఒక camp లో పోతే files పోతూ ఉంటాయి. అదేవిధంగా Chairman గారు ఎక్కడన్నా బయటికి పోయినపుడు కాగితాలు తీసుకొని అక్కడికి tappal పంపించడానికి అవకాశం ఉంటుంది. అటువంటి పరిస్థితులలో Vice-Chairman కు powers delegate చేయడానికి కారణాలు ఏమిటి?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—అయ్యా, చట్టం ప్రకారం స్వంత tappals వెళ్లుతాయిగాని office tappals వారివద్దకు వెళ్లవండి.

Forest Produce in Narisipatnam and Madugula Ranges

214.

* 398-Q : SRI VAVILALA GOPALAKRISHNAYYA :— Will the Hon. the Minister for Agriculture be pleased to state :

(a) whether the Government have abolished the monopoly contract system of collecting the leaves and other forest produce in Narisipatnam and Madugula Ranges in Vizag District ;

(b) if so, whether any alternative facilities are arranged for the agency people to collect and sell these products ; and

(c) if not, why not ?

THE HON. SRI K. OBULA REDDI :—

(a) No, Sir.

(b) Does not arise.

(c) The matter is under consideration.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— జరిగేది ఏమంటే, ఇదివరకు వాండ్లకు ఇచ్చినటువంటి produce contractor కు ఇచ్చేసి, వాండ్లను దోయించి, ఏదీకాకుండా ఉంచారు. వీండ్లను తీసుకోనియ్యడం లేదు. మొన్న నేను ఈ విషయము మీ దృష్టికికూడ మీటింగులో తెచ్చాను. దాని విషయం ఆలోచిస్తామంటే పరవాలేదుగాని, ఏదీలేదు అనేదికాదు. అక్కడ problem ఉన్నది.

THE HON. SRI K. OBULA REDDI :—ఈ తగాదా అంత High Court లో ఉన్నదండి. High court decide చేసేవరకు ఎవరికి ఏమి ఇచ్చేదానికి వీలులేదు.

Mr. SPEAKER :—Questions Nos. 202 and 203 may be answered together.

Celebration of Buddha Jayanthi

202.

* 200-Q : SRI S. VEMAYYA :—Will the Hon. the Chief Minister be pleased to state :

the amount sanctioned by the Government for the celebration of Buddha Jayanti this year ?

THE HON. Dr. B. GOPALA REDDI :— Rs. 2,700/– (Rupees Two thousand and seven hundred only).

Expenditure on Buddha Jayanthi

203.

* 302-Q : SRI VAVILALA GOPALAKRISHNAYYA :— Will the Hon. the Chief Minister be pleased to state :

the amount spent by Government on Buddha Jayanthi in Andhra State and places where Government celebrated the Jayanthi officially ?

THE HON. Dr. B. GOPALA REDDI :—Rs. 2,652-2-6 (Rupees two thousand six hundred and fiftytwo and annas two and pies six only) A list *of the places where Government celebrated Buddha Jayanthi in the State is placed on the Table of the House separately.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఇపుడు ఇచ్చినటువంటి జాబితాలో గవర్నమెంటు conduct చేసింది అని చెప్పుతున్నారు. కర్నూలు జిల్లాలో 15 చోట్ల ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఉద్దేశించింది. గాని ముఖ్యమైన గుంటూరు జిల్లా తర్వాత శ్రీకాకుళం జిల్లాలో బౌద్ధ కేంద్రాలు చాల ఉన్నాయి. క్రిష్ణా జిల్లాలోకూడ ఉన్నాయి. అక్కడమాత్రం ఒకటి రెండు కేంద్రాలకు మాత్రం నిర్ణయించవలసిన అవసరం ఏమి వచ్చిందో సెలవిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—గుంటూరు జిల్లా కలెక్టరు గారికి 1000 రూపాయలు ఇవ్వబడింది. శ్రీకాకుళం రెండో ప్రధానమైన కేంద్రం కాబట్టి దానికి 5 వందలు ఇవ్వబడింది. అక్కడ బుద్ధవిహారాలు అని ఉన్నాయి. తర్వాత కర్నూలుకు 2 వందలు, క్రిష్ణా జిల్లాకు మూడు వందలు, కొదమా అన్ని జిల్లాలకు కలిసి 7 వందల రూపాయలు ఇవ్వబడింది.

SRI M. NAGI REDDI :—బుద్ధుడికి సంబంధించినటువంటి, చారిత్రకంగా అన్నివిధాలా ప్రాముఖ్యం కలిగినటువంటి, నాగార్జున కొండవద్దగాని, అదేవిధంగా అమరావతి దగ్గరగాని ఏమి జరిగినట్లు ఇక్కడలేదు. గుంటూరు **town** లో జరిగినట్లుగా ఉంది. మరి 1000 రూపాయలు ఇచ్చారు. ప్రధానమైనటువంటి ప్రాముఖ్యం గలిగినటువంటి ప్రదేశాలలో ఎందుకు చేయలేదు ?

THE HON. Dr. B. GOPALA REDDI :—కలెక్టరుగారికి అన్నికూడా చెప్పినాము. ఎక్కడెక్కడ ప్రధానమైన విహారాలున్నాయో అక్కడంతాకూడ **celebrate** చేయమని చెప్పాము. ఆ జిల్లాలో ఎక్కడెక్కడ celebrate చేశారో మా దగ్గర ఇపుడు సమాచారం లేదు. అందరిని Headquarters లో జరపమన్నాం. అంతేకాకుండా ఎక్కడెక్కడ ప్రధానమైన ప్రదేశాలున్నాయో, అక్కడంతా కూడా **celebrate** చేయమని కలెక్టర్లకు చెప్పాం.

---

* **Vide appendix II at page 483 infra.**

SRI A. VENKATRAMA RAJU:— తూర్పు గోదావరి జిల్లాలో అదుర్రు దీనికి చాల ప్రశస్తమైనటువంటిది. ఇక్కడ celebration ఏమైనా జరిగిందా? దానికి ఏమి ఖర్చు పెట్టారు?

THE HON. Dr. B. GOPALA REDDI:— నాకు ఆ సమాచారం తెలియదండి. మేము మొత్తం మీద కలెక్టర్లకు Head quarters లోనే కాకుండా బుద్ధుడికి సంబంధించినటువంటి ప్రధానమైన ప్రదేశాలలో అన్నిటిలో కూడ ఈ celebrations జరిపించడానికి ప్రయత్నం చేయవలసిందని circular లు ఇచ్చినాము.

THE HON. SRI K. VENKATA RAO:—అదుర్రు గ్రామానికి ఒక కమిటీ వేశారు. పేరూరు జమీందారుగారు ప్రెసిడెంటు - నేను ఒక patron. ఏదో అక్కడ కూడా జరిగిందండి. జరుగక పోలేదు. అంటే వెంకట్రామరాజు గారికి బుద్ధుడి యొక్క సిద్ధాంతాల మీద నమ్మకంలేక ఆయన రాలేదేమో?

SRI V. KURMAYYA:—అమరావతిలో ప్రజలు వారి స్వంత ఖర్చుతో, ఉత్సాహంతో బుద్ధ జయంత్యుత్సవమును నెల రోజులు జరిపినారు. ఈ విషయం ప్రభుత్వానికి తెలుసునా?

THE HON. Dr. B. GOPALA REDDI:— గౌ॥ సభ్యులు తెల్పిన సమాచారమును విని మా హర్షాన్ని ప్రకటిస్తున్నాము. జగ్గయ్యపేటలో కూడ చాలా వైభవంగా జరిగింది.

Teaching of Crafts in Secondary Schools.

215.

* 400-Q: SRI VAVILALA GOPALAKRISHNAYYA:—Will the Hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government have appointed an ad-hoc committee to enquire into the quality of teaching of crafts in Secondary Schools;

(b) if so, who are the members and what are the terms of reference to the Committee; and

(c) will the Government place the report of that Committee on the Table of the House?

THE HON. Dr. B. GOPALA REDDI:—

(a) The answer is in the affirmative.

(b) The members of the committee are:

1. Sri P. Satyanarayana, Divisional Inspector of Schools, Kakinada.

2. Sri K. Hanumantha Rao, Headmaster, Hindu College High School, Guntur.

3. Sri T. Ramachandramurthi, Headmaster, Board High School, Nuzvid.

4. Sri D. Satyanarayana, Deputy Inspector of Schools Bhimavaram, West Range, West Godavari Distrit.

5. Sri N. Hanumantha Rao, Head of Electrical Engineering. Section, Andhra Polytechnic, Kakinada.

Terms of reference

1. to enquire into and report on the present position of craft instruction in the State in all its aspects.

2. to suggest measures for reorganisation and improvement in both the ordinary secondary schools as well as the Higher Secondary Schools.

3. to suggest qualifications and scales of pay for craft instructors.

4. to consider the question of appointment of Industrial School eaving certificate holders for appointment as Craft Instructors.

5. to consider the question of establishing a Craft Instructor's Training Centre like the one attached to the Teachers' Training College, Saidapet, to one of the Training Colleges in the State.

(c) The Committee has not yet concluded the work allotted to it.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—కొన్ని స్కూళ్లలో craft నేర్పుటకు craft teachers ను వేస్తున్నారు. కాని craft కు కావలసిన పనిముట్లు వుండుటలేదు. పరికరాలు కూడా యిచ్చే condition లోనే craft teachers ను నియమించేటట్లు ఏర్పాటు చేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—అసలు schools లో పని జరుగుతున్నదా ? లేదా ? Teachers వుంటే విద్యార్థులున్నారా లేరా ? విద్యార్థులుంటే Teachers వున్నారా లేరా ? teachers, విద్యార్థులూకూడ వుంటే కావలసిన పరికరాలు ఉన్నాయాలేవా ? అనే విషయాలను గమనించడానికే కమిటీ నియమించబడింది.

SRI S. VEMAYYA :—ఇంతవరకూ ఈ కమిటీ రిపోర్టు ప్రభుత్వానికి రాలేదన్నారు. రిపోర్టు యివ్వడానికి ఆ కమిటీకి ఎప్పటివరకు time యిచ్చారు?

THE HON. Dr. B. GOPALA REDDI : సాధ్యమైనంత త్వరలో రిపోర్టు పంపమని చెప్పాము.

SRI G. YELLAMANDA REDDI :—Craft చదివి pass అయిన వారికి ఉద్యోగాలు లభించుటలేదు. ఈ విషయం restriction of terms లో లేదు. మంత్రిగారు గమనిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— ఉద్యోగావకాశాలు కల్పించేది Education Department వారు కాదు. ఉద్యోగాల విషయం Industries వారు గాని, Planning and Development Department వారు గాని చూచుకుంటారు.

Education Department కు సంబంధించినంతవరకు High School లో craft instruction సరిగా జరుగుచున్నదా లేదా ? 5, 6 సం॥లు నేర్చుకున్న తరువాత ఆ విద్యార్థికి ఎంత weaving వచ్చును ? ఎంత spinning వచ్చును ? రాకపోతే ఆ విద్యార్థిని ఏమి చేయాలి ? ఎందుకు రాలేదనే విషయాలను పరిశీలిస్తారు.

SRI P. SREERAMULU :—ఈ కమిటీవారు craft introduce చేసిన అన్ని స్కూళ్లనూ visit చేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—మొదట 40 స్కూళ్లను visit చేసి అక్కడ వున్న పరిస్థితుల నన్నింటినీ సమగ్రంగా పరిశీలించి ఒక రిపోర్టు తయారు చేయమని చెప్పాము. అన్ని స్కూళ్లనూ visit చేయమం 600 స్కూళ్లూ తిరుగుతూ వుంటారు.

SRI K. SUBBBA RAO :—ఈ craft ప్రవేశపెట్టిన అన్ని స్కూళ్లలోనూ నేతనేయడం మాత్రమే నేర్పుతున్నారు. తరువాత వారు నేతనేసే వృత్తి చేసుకొంటుంటే ఖర్చుపెట్టిన డబ్బుకూడా వచ్చుటలేదు. ఈ విషయం ప్రభుత్వానికి తెలుసా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— అటువంటివన్నీ తెలియజేయమని కమిటీని వేశాము.

Opening of a Sub-Registrar's Office in Karampudi

216.

*494-Q : SRI M. NAGI REDDI :—Will the Hon. the Minister for Revenue be pleased to state :

(a) whether the Government propose to open a Sub-Registrar's Office in Karampudi of Palnad Taluk in Guntur District ; and

(b) if so, when it will be opend?

THE HON. SRI K. CHANDRAMOULI :—

(a) The answer is in the negative.

(b) Does not arise.

SRI M. NAGI REDDI :— కారంపూడికి పడమరగానూ మాచర్లకు తూర్పుగానూ, పిడుగురాళ్లకు దక్షిణంగానూ, వినుకొండకు ఉత్తరంగానూ దుగ్గిరాలలో ఒక Sub-Registrar Office వుంది. ఎక్కడనుంచైనా సరే ఆ ఆఫీసు 40 మైళ్ల దూరంలో వుంది. వినుకొండ తాలూకా కంతకూ ఒక Sub-Registrar Office వుంది. అందువల్ల వినుకొండ తాలూకాలోని నియపూరు ఫిర్కా, పలనాడు తాలూకాలోని కారంపూడి ఫిర్కాలకు ఒక Sub-Registrar Office ను ఏర్పాటు చేయుటకు ప్రయత్నం చేస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI :—నాగిరెడ్డిగారు చెప్పే difficulties నాకు కూడా అర్థం అవుతున్నాయి. మెట్టప్రాంతాలలో Sub-Registrar Office దూరంగా ఉండడంవలన అక్కడివారు చాల కష్టపడవలసి వస్తోందని నేను ఒప్పుకుంటాను. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మెట్ట ప్రాంతాలలోని వారికి సౌకర్యాలు కలుగ చేయుటకు Registrar గారికి instructions యిచ్చాను. ఇందుకు మన financial position కూడ చూడవలసిన అవసరం ఉంది. Documents వస్తూ, కొంతడబ్బు వస్తూంటే ఈ విషయమై తప్పకుండా ఆలోచిస్తాము.

Cholera in Kurnool District

217.

* 176-Q: SRI V. VISWESWARA RAO :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) whether the Government are aware that cholera recently took a heavy toll in Kurnool District; and

(b) what preventive action was taken by the Government?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) The answer is in the affirmative.

(b) Action has been taken for the prevention of the spread of cholera epidemic by notification of the Kurnool District as infected with epidemic under section 76 of the Madras Public Health Act by the Collector of Kurnool, by mass inoculation, by isolation of cholera cases in urban areas, by chlorination of all drinking water wells in the rural

areas, by disinfection of all the infected premises by the Health staff, and by posting Reserve Health Inspectors for the institution of control measures.

(a) ఔనండి.

(b) ఈ జిల్లాలో కలరా వ్యాప్తి చెందినదని Public Health Act. Sec. 76 క్రింద notify చేయడం జరిగింది. Urban areas లో వచ్చిన కలరా కేసులను నివారించుటకు Health Inspectors ను వేయడం జరిగింది. అక్కడ బావులన్నింటినీ కడిగించి chlorination చేయడం జరిగింది. Reserve Health Inspectors ను నియమించడం జరిగింది.

SRI S. VEMAYYA :— కలరా వ్యాధి ఎంతమందికి attack అయింది? ఎంతమంది మరణించారు? మంత్రిగారు చెబుతారా?

THE HON. SRI K. VENKATA RAO :— 3-9-1955 నుంచి 28-4-1956 వరకు 1881 మందికి attack అయింది. 781 మంది చని పోయారు.

SRI S. VEMAYYA :— ఇప్పుడు మంత్రిగారు చెప్పిన వివరాల వలన deaths ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తోంది. అందువల్ల ఇకముందైనా చచ్చిపోతున్న వారి సంఖ్యను తగ్గించడానికి ప్రయత్నం చేస్తారా?

THE HON. SRI K. VENKATA RAO :— అది ప్రభుత్వంచేతిలోనూ లేదు. వేమయ్యగారి చేతిలోనూ లేదు. దైవము చేతిలో వుంది. దేముడుమీద వేమయ్యగారికి నమ్మకంలేదు. ప్రభుత్వం ఏమి చేయగలదు?

Report of the Backward Classes Commission

218.

*829-Q: SRI S. NARAYANAPPA :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state:

(a) whether the State Government have received the Report of the Backward Classes Commission from the Central Government;

(b) if so, what are the recommendations made by the Committee; and

(c) whether the report will be placed on the Table of the House?

THE HON. SRI G. LATCHANNA :—

(a) The answer is in the affirmative.

[23rd August 1956

(b) & (c) The Government of India have intsructed that the Report should be treated as 'Secret' till it is published. As it has not yet been published, a copy of the Report cannot be placed on the Table of the House.

(a) ఔనండి.

(b) and (c) ఈ రిపోర్టును కేంద్ర ప్రభుత్వంవారు ప్రకటించవలసి యున్నది. ఈ రిపోర్టు రహస్యం అని తెలియజేసినందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే అవకాశం లేదు.

SRI S. NARAYANAPPA :—అధ్యక్షా, ఈ రిపోర్టు రహస్యమని మంత్రి గారు శలవిచ్చారు. ఈ రిపోర్టు రహస్యమని కేంద్ర ప్రభుత్వంవారు మనకు పంపిన recommendations ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఇంకొక Backward Classes Committee ని ఎందుకు నియమించారు ? ఆ రిపోర్టు వచ్చిన తరువాత సభ్యులకు అందచేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—ఈ ప్రశ్నకు ఇదివరలో సవిస్తరంగా సమాధానం చెప్పాను. అప్పుడు గౌ॥ సభ్యులు వున్నారనే నా విశ్వాసం. హరిజనులకు, కూలీలకు సంబంధించిన కార్యకలాపాలను ఏ విధంగా నవరించుటకు అవకాశం వుంటుందో పరిశీలించుటకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని వేసింది. ఆ కమిటీ రిపోర్టు ప్రభుత్వానికి అందినది. అది ప్రభుత్వ పరిశీలనలో నున్నది. Departments అన్నీ పరిశీలనచేస్తే సాధ్యమైనంత త్వరలో హైద్రాబాదు వెళ్ళకముందే సభ్యులకు అందజేద్దామని ఆలోచిస్తున్నాము.

SRI M. NAGI REDDI :— ఈ కమిటీ రిపోర్టు రహస్యమగుటవలన సభ్యులకు అందజేయలేదని మంత్రిగారు అంటున్నారు. Backward classes కు సంబంధించిన విషయాలలో రహస్యాలేమి వుంటాయో నాకు తెలియదు. పోనీ రహస్యమనుకొన్న portion తీసి మిగిలినదైనా సభ్యులకు అందజేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—గౌ॥ సభ్యులు అడిగిన ప్రశ్న నలుగురూ చదువుకోడానికి సరిపోతుంది. కాని సమాధానం సభ్యులకు తెలియవని కాదు. అది ఇండియా ప్రభుత్వానికి సంబంధించిన రిపోర్టు. దానిని పరిశీలించి ప్రకటించే హక్కు మనకు లేదు.

SRI P. VENKATASUBBAYYA :—Backward Classes Committee సిఫార్సుచేసిన వెనుకబడ్డ జాతులజాబితాను మన ప్రభుత్వం సిఫార్సుచేసి కేంద్ర ప్రభుత్వామోదానికి పంపినట్లు తెలుస్తోంది. దానిని కేంద్ర ప్రభుత్వ ఆమోదిస్తుందా?

THE HON. SRI G. LATCHANNA :— కమిటీ రిపోర్టు లేకుండానే కొన్ని సిఫార్సులు కేంద్ర ప్రభుత్వానికి పంపించాము. మరి రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిశీలిస్తోంది. కేంద్ర ప్రభుత్వామోదం లభిస్తుందని నా విశ్వాసం.

SRI G. YELLAMANDA REDDI :—మన రాష్ట్ర ప్రభుత్వము నియమించినటువంటి, Commission వారు చేసినటువంటి సూచనలు ప్రభుత్వ దృష్టికి మన ప్రభుత్వం తీసుకువచ్చిందా ? ఇప్పుడు ఆ report ను ప్రకటిస్తే మన ప్రభుత్వం ఏ రకంగా వాటిని సమన్వయం చేయడానికి ప్రయత్నం చేస్తుంది ?

THE HON. SRI G. LATCHANNA :—మన రాష్ట్ర ప్రభుత్వంవారు వేసిన కమిటీ తయారుచేసిన report ను మనరాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన department లు పరిశీలన చేస్తాయి. ఇది రాష్ట్ర ప్రభుత్వంలో జరుగుతున్నటువంటి కార్యకలాపాలను పరిశీలనచేసి ఎలాంటి సవరణలు చేయాలో సూచించుటకుగాను నియమించిన కమిటీ. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వమే పరిశీలన చేస్తున్నది. కేంద్రప్రభుత్వమువారు ఏమైన సిఫార్సులు చేసినట్లయితే అవి అమలుపరచుటకు గల అవకాశాలను రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తుంది. అవకాశం లేకపోయినట్లయితే కేంద్ర ప్రభుత్వముయొక్క సహాయం కోరుతుంది.

SRI V. VISWESWARA RAO :— అధ్యక్షా, ఈ report కేంద్ర ప్రభుత్వం ప్రకటించవలసిఉంటుందనిన్నీ, ఇది రహస్యమని చెపుతున్నారు. కనీసం దానిలో వచ్చేటటువంటి recommendations ను అమలుజరపడానికి రహస్యము లేదుగదా ? గనుక ఆ recommendations ను అమలు జరుపుతారా ?

THE HON. SRI G. LATCHANNA :— ఇది కేంద్ర ప్రభుత్వము ఇచ్చినటువంటి కమిటీ రిపోర్టు. కేంద్ర ప్రభుత్వం పరిశీలనచేసి, అక్కడ పార్లమెంటులో ప్రకటించిన తరువాత వారు ఏ సిఫార్సులు అమలుపరచాలో ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా తెలియజేస్తారు.

Opening of Book Depots by Government

219.

*422-Q: SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Will the Hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government propose to open Government Book Depots at Guntur, Vijayawada, Rajahmundry, Visakhapatnam and Tirupathi to sell the publications of the State Government and of the Planning Commission and of the Government of India ; and

(b) if not, will the Government arrange for the sale of the above books at the above Towns and also in every District Head quarters?

THE HON. Dr. B. GOPALA REDDI :—

(a) The answer is in the negative.

(b) There are no proposals at present under consideration of Government.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా, Government చాల పుస్తకాలు ప్రకటిస్తున్నది. ప్రజానీకం వాటిని చదువుకోవాలని ఆలోచిస్తున్నారు. ముఖ్యంగా rules, G. O లు ఇవన్నీ కూడా Government Press కు రాస్తే రావడంలేదు. Government ఇదివరకు కన్న ఎక్కువ పుస్తకాలు అచ్చువేస్తోందనే మా అందరి విశ్వాసం. అవి ప్రజలకు అందాలనే Government ఉద్దేశ్యం కూడా. అందువల్ల జిల్లాకు ఒక డిపో అయినా ఏర్పాటు చేయడానికిగాని, లేక ఏజెంట్లను ఏర్పాటుచేసి అందుబాటు చేయడానికి గాని ప్రయత్నం చేస్తారా? లేకపోతే అచ్చువేసిన పుస్తకాలు ప్రజలకు అందక వృథా అయిపోతున్నాయి.

THE HON. Dr. B. GOPALA REDDI :— ఇది చాల సానుభూతితో ఆలోచిస్తాము.

SRI PILLALAMARRI VENKATESWARLU :— Government Publications దొరికేందుకు గాను book stalls గాని, Higginbothams లాంటి shops గాని ప్రత్యేకంగా పెట్టి అమ్మించడానికి ప్రయత్నము చేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— ఇప్పటికే కొంతమంది agents ఉన్నారు: వాళ్ళు percentage basis మీద Government publications తీసుకొని అమ్ముతూఉంటారు. అది చాలలేదంటే ఇంకా ఎక్కువమందికి ఇస్తే ఇవ్వవచ్చు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఇప్పుడు percentage basis మీద కొందమంది ఏజెంట్సును పెట్టుకొన్నారు. దానికంటె కొన్ని noted book stalls కు, publishing houses కు కూడా వాటినిపంపించి అమ్మించేటట్లయితే, ప్రజానీకానికి కొనుక్కొని చదువుకోటానికి అందుబాటులో ఉంటాయి. కాబట్టి ఆ పని చేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— అడిగిన వాళ్ళందరికి ఇవ్వడానికి మాకేమి ఆక్షేపణ లేదు. ఇదంతా కూడా అమ్ముకుపోవడమే మా ఉద్దేశ్యము. కాబట్టి ఇంకా ఎవరైన అడిగితే తప్పకుండా ఆలోచిస్తాము.

SRI P. SREERAMULU:—మంత్రిగారు సానుభూతితో చూస్తామని చెప్పినట్లుగా ప్రతి జిల్లాలోను కోరిన ప్రకారం చేస్తే బాగానే ఉంటుంది. అలా సాధ్యంకాని పక్షంలో ప్రధానమైనటువంటి railway junctions లో book stalls పెట్టి State Government Publications అమ్మేటట్లు ఏర్పాటు చేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI:—ఇవన్నీ కూడా ఏదో Private Companies, Wheeler & Co., Higginbothams ఇవన్నీ Railway stalls లో ఉన్నాయి. రైల్వేవాళ్ళకు, company వాళ్ళకు ఏదో కొంత agreement ఉంటుంది. ఇవన్నీ చేయాలంటే 50% అడుగుతారు. అమ్మేదేమో బహు కొద్దిగా ఉంటుంది. వాళ్లు తీసుకుంటారో లేదో compell చేయడానికి వీలులేదు. వాళ్ళకు అమ్ముడు పోకపోతే స్థలము వృధాగా పెట్టుకొని ఉంటే, ఇదంతా మాకు దండగ అని కూడా చెప్పవచ్చు. కాబట్టి ఇవన్నీ consider చేయవలసి ఉంటుంది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—ఇదివరకే shops కు చాల ఇస్తున్నామని అంటున్నారు. నా information ప్రకారం మేము పుస్తకాలు కావాలని book shop వాళ్ళను అడిగితే మాకు చాల rules ఉన్నాయి. అవన్నీ ఇప్పుడు తేలవు కనుక మేము ఇవ్వమని refuse చేసినటువంటి కేసులు ఉన్నాయి. ఆంధ్ర దేశంలో ఒక్క book shop లో కూడా Government Publications దొరికేటటువంటి అవకాశం లేదు కనుక దొరికే ఏర్పాట్లు చేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI:—ఈ విషయమై book-sellers దగ్గరనుంచి నాకేమి representation రాలేదు. నాకేమి తెలియదు. ఎవరైన representation చేస్తే తప్పకుండా consider చేస్తాము.

SRI M. NAGI REDDI:— Book-stalls లో ఈ పుస్తకాలు విరివిగా దొరకడంలేదు. ముఖ్యంగా ఉద్యోగస్తులకు Revenue Test, Accounts Test pass కావలసిన వాళ్ళకు ఆ పుస్తకాలు ఎక్కడా దొరకడంలేదు. ఎప్పటివో పురాతనమైనవి, దొరికితే తప్ప వాళ్ళు పరీక్షలకు కూర్చోడానికి కూడా అవకాశంలేకుండా ఉన్నది. Press కు వ్రాస్తే, Assembly కి సంబంధించిన హడావిడివల్ల వాళ్ల దగ్గర నుంచి reply కూడారావడంలేదు. కాబట్టి head quarters లో Collector అధీనంలో కొన్ని test లకు సంబంబంధించిన పుస్తకాలు పెట్టడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

THE HON. Dr. B. GOPALA REDDI:— Tests కు సంబంధించిన పుస్తకాలు ఎక్కడా దొరకడంలేదని నాగిరెడ్డిగారికి నేను వినయ పూర్వకంగా చెప్తున్నాను. Government press లో లేవు, ఇంకెక్కడా లేవన్నసంగతి నాకు

తెలుసును. కొంతమంది Head masters, test లు pass కావలసినవాళ్ళు చాల యిబ్బందులు పడుతున్నారని కూడా తెలుసు. అవి ఇప్పుడు వెంటనే publish చేయ లేకుండా ఉన్నాము. మన Government press లో 200 మంది workers ఉన్నారు. Madras Government press లో 2000 మంది ఉన్నారు. ఇంకా ఎవోకొన్ని ఇబ్బందులు ఉన్నాయి.

SRI RAJA SAGI SURYANARAYANA RAJU :— Bills మీద, Act మీద వచ్చే rules కూడా దొరక్క గ్రామాలలో చాల కష్టంగా ఉంటోంది. కాబట్టి జిల్లా కలెక్టరాఫీసు record room లో పెట్టి Bills మీద Act మీద వచ్చే rules ను అమ్మకానికి పెడితే బాగుంటుందేమోనని నా సలహా.

THE HON. Dr. B. GOPALA REDDI :—ఇవన్నీ Treasury Deputy Collector office లో పెట్టమంటూరా ? అంగడి వ్యాపారం చేస్తున్నట్లుగా ? ఇది ఆలోచించవలసిన విషయం.

SRI SHAIK MOULA SAHEB :—అధ్యక్షా, ఇటువంటి పరిస్థితులలో test లు pass కాలేనటువంటి వాళ్లకు reversion రాకుండా కొంతకాలము exempt చేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— ఆ పుస్తకాలు సంపాదించలేని వాళ్లు Government service లోకి రాకుండా ఉంటే మంచిదేమోనని నా అభిప్రాయం.

Draw-well for Harijans of Tadipatri village in Nellore District

220.

* 209-Q : SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) whether the Government are aware of the fact that the Harijans of Tadipatri village in Atmakur taluk of Nellore district are put to much incovenience for want of a draw-well for which the Panchayat Board agreed to meet $\frac{1}{4}$th of the cost of the estimated expenditure ; and

(b) if so, the reasons for the delay to provide a well to the Harijans ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) No proposal has been received for the provision of a draw-well for Harijans in Tadipatri village either from the Panchayat Board or the Harijans.

(b) Does not arise.

(ఎ) అటువంటి దరఖాస్తులు రాలేదు.

(బి) జనించదు.

SRI S. VEMAYYA :— పంచాయతీ బోర్డువారు తీర్మానించి సంవత్సరం క్రిందటనే పంపించారు. నేను కూడా ఉత్తరము వ్రాసిఉన్నాను. ... గారు అటువంటి దరఖాస్తులే రాలేదన్నారు. ఇప్పుడయినా ఏర్పాటు చేసేదానికి ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేస్తుందా ?

THE HON. SRI K. VENKATA RAO :— కలెక్టరుకు కూడా వ్రాసి కనుక్కొన్నాను. అవి ఎక్కడా దొరకడములేదు. మళ్లీ ఇంకో ఉత్తరం వ్రాస్తే ఆలోచిస్తాము.

Basic Training School, Tiruvur

221.

* 522-Q : SRI M. NAGI REDDI :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government are aware of the fact that Sri Srirama Kumara Varma has resorted to a fast as a protest against the mal-administration of the Basic Training School, Tiruvur ; and

(b) if so, what is the action taken by the Government in the matter ?

THE HON. Dr. B. GOPALA REDDI :—

(a) and (b) The Government have received reports that Sri Kolli Rama Kumara Varma went on fast from 4-6-56 and that he broke it on 15-6-56. No action was taken by Government in regard to the fast.

SRI M. NAGI REDDI :—అది తెనుగు translation లో వచ్చినటువంటిది. Fast చేసిన వాళ్లమీద చర్యలు తీసుకోవాలనేది నా ఉద్దేశ్యం కాదు. Mal-administration వల ......

THE HON. Dr. B. GOPALA REDDI :—ఆస్పత్రికి తీసుకు పోయినారా ? లేక diet ఏదైనా ఇచ్చినారా ? లేకుంటే ఇంజక్షన్ ఇచ్చినారేమో ననుకున్నాను.

SRI M. NAGI REDDI :— నా ఉద్దేశ్యం పైన (A)లోనే ఉన్నది. అక్కడ maladministration జరుగుతున్నందువల్ల Fast చేస్తున్నారు. కాబట్టి ఆ administration ను సక్రమంగా పెట్టడానికి ప్రభుత్వం ఏమైన చర్యలు తీసుకున్నదా ?

[23rd August 1956

THE HON. Dr. B. GOPALA REDDI :—Fast ప్రారంభించడానికి ముందే D.P.I. తో consult చేసి G. O. ను issue చేసినారు. కొన్నికొన్ని irregularities వారికి point out చేస్తూ, అవన్నీ సవరించుకోవలసిందని కొన్ని సలహాలు, కొన్ని ఆజ్ఞలు ఇవ్వడం జరిగింది.

SRI B. SANKARAIAH :— కేవలం irregularities వల్లనేనా, mismanagement, డబ్బు తినేయడం ఇటువంటివికూడా ఉన్నాయా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఇది Aided Elementary School. Aided school మీద మనకున్నటువంటి అధికారం పరిమితంగా ఉంటుంది. జిల్లాబోర్డు, municipality మీద ఉన్న అధికారం కూడా లేదు. అందువల్ల ఆ పరిస్థితులలో mismanagement కు సంబంధించినటువంటిదే గాని డబ్బు తిన్నట్టు, ఏమీలేదు. అక్కడక్కడ కొన్ని irregularities ఉన్నాయి. వాటికి సరిగా accounts పెట్టమని కొన్ని సూచనలు చేస్తూ G. O. issue చేసినారు.

SRI P. BAPAYYA :—ఆ irregularities ఏమిటో మంత్రిగారు సెలవిస్తారా? అవి ఈ సంవత్సరం సవరించుకొన్నట్లుగా అక్కడనుంచి రిపోర్టు ఏమైనా వచ్చిందా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— మేము G. O. issue చేసినతరువాత మాకు ఎలాటి complaints, లిఖితపూర్వకంగా గాని, వ్యక్తిగతంగా గాని రాలేదు. అందువల్ల అవన్నీ సవరించుకొన్నారనే మేము భావిస్తున్నాము. రిపోర్టుకూడా తెప్పించమంటే తెప్పిస్తాము.

SRI N. P. CHENGALRAYA NAIDU :— అక్కడ తప్పులు జరిగినప్పుడు, ప్రభుత్వము ఇచ్చే grants నిలిపివేయవచ్చును. కాని తప్పులు చేసినవారు fair sex కాబట్టి, వారు represent చేసుకొన్నందువల్ల exemption ఇచ్చినారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— తప్పులు చేసినారని రుజువైనప్పుడు తప్పకుండా ప్రభుత్వంవారు చర్య తీసుకొంటారు. దీంట్లో ఎవరికేమి దాక్షిణ్యం చూపడంలేదు. ప్రభుత్వము ఖర్చుపెట్టేటటువంటి డబ్బు వృథాకాకూడదని ఇటువంటివిషయాలలో నిర్దయగా చూస్తాము. Fair sex అనేది ఒకేచోటకాదు ఉన్నది. ఆంధ్రదేశంలో కొన్నివందల girls' institutions, women's institutions ఉన్నాయి. అవన్నీ కూడ సక్రమంగా జరగాలనే ఉద్దేశ్యంతోనే చేస్తున్నాము. Constitution ప్రకారం కూడ, there is no difference in sex in this matter.

SRI T. JIYYAR DASS :— ఈ Tiruvur Basic Training School అనేది దేశ పరివ్యాప్తమై యున్నది. దీనినిగురించి పత్రికలలో ప్రజలు, నాయకులు

చెప్పడమే కాకుండా ప్రాణాలు పోగొట్టుకొనేటటువంటి పరిస్థితి వచ్చింది కదా. దీనిలో తప్పులు ఉన్నవి, irregularities జరిగినందువల్ల వారికి ... చేశామని చెప్పారు. ఇట్లాంటి తప్పులు aided schools లో కూడ ఉన్నాయి. గనుక ఇటువంటివి ఇక చేయకూడదని general గా ఆజ్ఞాపిస్తుందా ప్రభుత్వము ?

THE HON. Dr. B. GOPALA REDDI :—చేసేవాళ్లు చేస్తున్నారు. అటువంటివాళ్ళను పట్టుకోడానికి మేముకూడా ప్రయత్నం చేస్తున్నాము. వాళ్ళకు ఎటువంటి శిక్ష వస్తుందో ఆ management వారికి కూడా తెలుసు. శిక్షించవలసినటువంటి irregularities అక్కడ మా డిపార్టుమెంటువారికి కన్పడలేదు.

SRI V. KURMAYYA :— Tiruvur Basic Training School లో కేవలం maladministration, mis-appropriation of funds కు సంబంధించిన విషయాలే కాకుండా, local తగాదాలు బయలుదేరి వాటినిగురించి ఎక్కువమంది ఎక్కువగా papers లో publish చేయడం అందరికి తెలిసినటువంటి విషయమే. ఈ తిరువూరు Basic Training School ఆంధ్రదేశంలో ప్రథమంగా ఆదర్శ పాఠశాలగా open చేసినటువంటిది. అటువంటిదానిని గురించి ఈ విధంగా వార్తలు వ్రాస్తూఉంటే ప్రభుత్వము ఈ విషయంలో ఏమి చర్య తీసుకొంటున్నది ?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఇది స్థానిక విషయాలకు సంబంధించినటువంటి విషయం కాబట్టి కొంతమట్టుకు ఈ అలజడికి లొంగకుండా ఉండే పరిస్థితి ఏర్పడింది. ఇది కొంచెము స్థూలంగా విచారించవలసిన విషయము. కేవలం అక్కడ పంచాయితీలకు దీనికి ముడిపెట్టి కొంతమంది విమర్శ చేస్తున్నారనేటటువంటి విషయమని కూడా ప్రభుత్వానికి తెలుసు.

SRI K. SUBBA RAO :—ఈ సంస్థను నడిపే వారిపై ఓర్వలేనటువంటి వారు అనేక రకములైన వ్రాతలు వ్రాస్తూంటే, దాన్ని గురించి మంచి పెద్దలు విచారణచేసి అందులో శిక్షింపతగినటువంటి తప్పులేమి లేవని తెలుసుకొన్నదని ప్రభుత్వము ఒక G. O. issue చేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఇదివరకే G. O. issue చేసినాము. Accounts మొదలగు కొన్ని కొన్ని విషయాలలో, అవి ఇంకా సక్రమంగా maintain చేయండి అనే విధంగా కొన్ని సూచనలు కూడా వారికి చేసినాము. G. O. issue చేసినతరువాత మాకు ఏలాంటి complaints రాలేదు. అది issue చేసి దాదాపు రెండు నెలలు కావస్తున్నది. దాదాపు అవన్నీ సక్రమంగానే ఉన్నాయనే ఆశిస్తున్నాము.

Construction of over-head tanks in villages

222.

*217-Q: SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) whether there are proposals with the Government to Construct over-head tanks to supply water through pipes to any villages or towns in the State now; and

(b) if so, the places at which this Scheme will be started?

THE HON. SRI KALA VENKATA RAO :—

(a) No concrete proposals are before the Government, Sir. The type of scheme to supply water to villages will be decided based on the local conditions and the sources of water supply facilities available in the area. Under the Community Development Project scheme the construction of one over-head tank in Draksharama Panchayat with street leading taps was sanctioned at an estimated cost of Rs, 23,600.

(b) Does not arise.

(ఎ) దీనిని గురించి ఎటువంటి ప్రత్యేకమైన proposals ఏవి ప్రభుత్వము ముందరలేవు. గ్రామాలలో ఒకేమాదిరిగానే ఇదే పద్ధతిని మంచినీటి supply చేయడానికి వీలుండదు అనేసంగతి తెలిసినది. అయినప్పటికీ Community Development Project schemes గురించి ద్రాక్షారం. పంచాయితీ బోర్డులో ఇటువంటి over-head tank వీథుల్లోకి తీసుకుపోయేటటువంటి taps కూడా 23,600 రూపాయలు ఖర్చుతోటి ప్రస్తుతం experiment చేస్తున్నాము.

(బి) జనించదు.

SRI S. VEMAYYA :— ఏ ప్రదేశంలో ఈ స్కీము ప్రస్తుతానికి పెట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది ?

THE HON. SRI K. VENKATA RAO :— చెప్పాను కదండీ ద్రాక్షారం పంచాయితీబోర్డులో పెట్టి దాన్ని పరిశోధనచేస్తున్నామని.

STARRED QUESTIONS POSTPONED FROM THE PRINTED LIST FOR 14-8-56.

Additional Police Force in Korrapadu village of Poddatur Taluk.

77

*215-Q: SRI S. VEMAYYA :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

23rd August 1956]

(a) whether the inhabitants of Korrapadu village in Proddatur taluk of Cuddaph district requested Government to keep additional police force in their village: and

(b) if not, the reasons for keeping additional police force there?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) No, Sir.

(b) The village Korrapadu was in a continuously unsettled condition due to factious crime. Since this could not be checked by ordinary preventive measures it has become necessary to station a small police force in the village.

SRI S. VEMAYYA :—అక్కడ ఉన్నటువంటి ప్రజలు కూడా Police force కావాలని అడగనప్పుడు, ప్రభుత్వంవారు police force పెట్టవలసి నటు వంటి అవసరమేమి వచ్చింది?

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఇది ఎంత simple question అండి? వాళ్లు అక్కడ కూనీలు చేసుకొంటూ ఉంటే, మనము ఊరకే చూస్తూ కూర్చోవడమా? శాసన సభ్యులు ఈ ప్రశ్న అడిగితే నాకు ఆశ్చర్యంగా ఉన్నది.

Construction of a reservior on the Vamsadhara River at Sunnanaye

85

*225-Q: SRI M. NAGI REDDI :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether it is a fact that this Government have accepted the proposal to construct a reservoir on the Vamsadhara river at Sunnanaye in Orissa State: and

(b) if so, what extent of land in Andhra will be irrigated under that reservoir?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) The Government propose to construct a reservoir on the Vamsadhara at Gotta, and to investigate, the possibility of constructing a supplementary reservoir on the Sunnanaye. The matter is under discussion with the Orissa Government, I am glad to announce, Sir, that we have come to an agreement with them.

(b) The extent of land which is expected to be irrigate in Andhra under the project is as follows:

Wet. 1st crop: 2,24,750 acres.

Wet. 2nd crop:	50,000	acres.
Jute:	36,000	acres.

STARRED QUESTIONS POSTPONED FROM THE SUPPLEMENTAL LIST FOR 14-8-56

Restoration of Kanchalamma tank.

142.

*454-Q: SRI Y. ADINARAYANA REDDI:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) at what stage is the Scheme to restore the Kanchalamma tank in Rayachoti Taluk; and

(b) if so, when the work will be taken up?

THE HON SRI N. SANJEEVA REDDI:—

(a) The Special Chief Engineer (Irrigation) has been asked to examine the feasibility of irrigating more land under the scheme and his reply is awaited.

(b) The question of taking up the scheme has to be considered on receipt of Chief Engineer's report.

STARRED QUESTIONS POSTPONED FROM THE PRINTED LIST FOR 16-8-56.

Supervisors in Highways and Public Works Department in the State.

92.

*60-Q: SRI S,VEMAYYA:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether the candidates who have put in Government Service for more than five years as Supervisors in Highways, Public Works Department in this State were called for an interview on 20th April, 1956 by the Andhra Public Service Commission;

(b) why their services have not been regularised for all these years; and

(c) whether it is a fact that most of them have drawn more than four increments which are subsequently stopped?

THE HON. SRI N. SANJEEVA REDDI:—

(a) The answer is in the affirmative.

(b) The services of temporary Supervisors in the Highways and Public Works Departments were not regularised as they have not

yet been selected by the Public Service Commission for regular appointment.

(c) The answer is in the affirmative.

SRI S. VEMAYYA:—5, 6 సంవత్సరముల service ఉండి కొన్ని increments ఇచ్చి ఉండి కూడా, దరిమిలా అవి stop చేయడం మంచిదికాదు. కాబట్టి వాళ్ళందరిని regularise చేసి పాత service కూడ కట్టించేందుకు ప్రభుత్వము ప్రయత్నిస్తుందా?

THE HON. SRI N. SANJEEVA REDDI:—అది ఆలోచనలో ఉన్నదని చెప్పాను. మేము 5 ఏళ్ళనుంచి 10 ఏళ్ళకు increase చేయడం మంచిదా, ఇప్పుడు ఎక్కువమంది B. Eds. కూడా వస్తున్నారు అనేది, ఇవన్నీ సమగ్రంగా ఆలోచిస్తాము.

Special Allowances to staff working at Nagarjunasagar Project

100.

*85-Q: SRI VAVILALA GOPALAKRISHNAYYA:— Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether the Government propose to give any special allowance to their staff working at Nagarjunasagar Project; and

(b) whether the Government are aware of the fact that the Control Board is giving 20 per cent over and above the normal allowance to their staff?

THE HON. SRI N. SANJEEVA REDDI:—

(a) The staff working at the Nagarjunasagar Project under the Control of Nagarjunasagar Control Board were granted the following special allowances for one year (during 1956) or till the quarters and other amenities are provided whichever is earlier:

Rs. 50/- for officers of the Executive Engineer and equivalent grade;

Rs. 35/- for officers of the Assistant Engineer and equivalent grade;

Non-Gazetted staff: 10% of pay subject to a maximum of Rs. 25/- p. m.

The same allowances have since been granted to the staff working under the right side canal.

(b) No.

23rd August 1956]

COMMUNITY RECEIVING SETS FOR THE YEAR ENDING 31st MARCH, 1956.

Public Works and Transport Dept.

104.

*218-Q: SRI S. VEMAYYA:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) the amount of subsidy sanctioned by the Centre to this Government towards the community receiving sets for the year ending 31st March, 1956; and

(b) the manner in which the amount was allocated?

THE HON. SRI N. SANJEEVA REDDI:—

(a) The answer is in the negative.

(b) Does not arise.

SRI S. VEMAYYA:— మన ప్రభుత్వము కేంద్రప్రభుత్వాన్ని అర్థించ లేదా? లేకపోతే, ఎందువల్ల అర్థించలేదు?

THE HON. SRI N. SANJEEVA REDDI:— అడిగినాము. గడచిన సంవత్సరం సంగతిగదా మీరు అడిగేది. 1957-58 లో కూర్చుందామని అనుకొన్నాము. అప్పుడు మన share of the money లేక వాళ్ళు ఇవ్వడం, ఇది సరిగా జరుగలేదు. కాబట్టి 1957-58 part II schemes క్రింద postpone చేసుకొన్నాము.

SRI M. NAGI REDDI:— 1955-56 సంవత్సరానికి సంబంధించి నటువంటి ఈ sets కొరకు చాలా పంచాయితీ బోర్డులు డబ్బు ప్రభుత్వానికి చెల్లించాయి. మొన్న, బడ్జెటు సమావేశములో కూడా ఉపముఖ్యమంత్రిగారు April ఆ ప్రాంతములో వస్తాయని అన్నారు. కాని ఇప్పటివరకు ఒక పంచాయితీబోర్డుకు కూడా రాలేదు. కాబట్టి అవి వచ్చేందుకు త్వరితంగా ప్రభుత్వము ఏర్పాట్లు చేస్తుందా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— Subsidy డబ్బు విషయములో కొంత ఇబ్బంది లేకపోలేదు. కాబట్టి Part II Scheme క్రింద తీసుకోవలెనని నిశ్చయించుకొన్నాము.

SHORT NOTICE STARRED QUESTIONS

Land Revenue Surcharge.

222-A.

*878-A-Q: SRI D. GOPALA RAO;—Will the HON. the Minister for Revenue be pleased to state:

23rd August 1956]

(a) whether any amount has been collected by way of surcharge of land revenue from any ryot in East Godavari District; and

(b) if so, how much?

THE HON. SRI K. CHANDRAMOULI :—

Clause (a) & (b) An amount of Rs. 4110/- has so far been collected towards Land Revenue surcharge in the East Godavari District:

Fees for the Children of Teachers, joining Harijan Hostels
222-B:

*852-B-Q: SRI P. GUNNAYYA :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state:

whether any fee is collected from the Children of Teachers joining the Harijan Hostels or Christian boarding Hostels?

THE HON. SRI G. LATCHANNA :—

No fee is being collected from any boarder of either a subsidised or a Government Hostel aided or run by the Social Welfare Department. Government are not aware whether any fee is being collected by the Christian Boarding Homes which are private institutions.

గవర్నమెంటు hostels లో గాని. subsidized hostels లో ని ఇట్లాంటి fees ఏవీ వసూలు చేయడం లేదు. Christian Boarding Homes లో ఇట్లాంటిది జరుగుతున్నదో లేవో ప్రభుత్వానికి ఏమి report లేదు.

SRI V. KURMAYYA :—ఈ ప్రశ్న ముఖ్యంగా విద్యాశాఖకు సంబంధించినది. ఉపాధ్యాయుల పిల్లలు ఉన్నట్లయితే, వాళ్లకు జీతాలు వస్తాయనే ఉద్దేశంతోటి, ఆరువందల రూపాయలకు తక్కువగా భార్యాభర్తలకు జీతము వచ్చినప్పటికీకూడా వాళ్ల పిల్లలకు, Boardings లో (అంటె subsidized Boardings maintained by the Christian Missionaries) free గా addmission చేయవద్దని ప్రభుత్వము ఈమధ్యన ఒక G. O. జారీచేసింది. అంతకుముందు High Schools లో అయితే 12 వందలు, Colleges కు అయితే 15 వందల పైన ఉంటె కట్టవలెనని ఉన్నది, కాని ఇప్పుడు, ఆరువందల కంటె తక్కువ తీసుకొన్నప్పటికి కూడా వాళ్ల పిల్లలు Boarding fees కట్టాలని ఒక సిద్ధాంతము ఉన్నది. దానిని ప్రభుత్వము ఆలోచించి 12 వందలకు, 15 వందలకు ఆ limit పెంచుతారా?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఇంత పెద్ద ప్రశ్న వేస్తే ఆలోచిస్తామని చెప్పవచ్చును. కాని కూర్మయ్యగారు చెప్పినది నాకు సరిగా అర్థం కాలేదు. కాబట్టి వారు ఒక D. O. letter వ్రాస్తే తప్పకుండా ఆలోచిస్తాము.

SRI P. ANTHONY REDDI :—Sir, in 1955 Government issued G. O. interpreting the word 'destitute' as whoever gets an annual income of less than Rs. 300/- will be declared a destitute. Because of this particular G. O., teachers, especially, elementary school teachers who are living in villages and who get a monthly salary of Rs. 50/- are not eligible for admission into these boarding homes without any boarding fees. Therefore Mr. Kurmayya wants Government to reconsider this G.O. and make it possible for elementary school teachers at least to be eligible for admission into these boarding schools.

THE HON. Dr. B. GOPALA REDDI :—I now understand the question of Mr. Kurmayya. Many representaions were made to me and especially the Bishop of Visakhapatnam discussed the matter with me. The matter is under the consideration of Government.

Selection of Officers for Andhra Pradesh Government.

222-C.

* 899-A-Q : SRI K. V. S. PADMANABHARAJU :— Will the Hon. the Chief Minister be pleased to state :

the principles on which the Committee of Ministers selected the persons for the various posts in the future Andhra Pradesh Government?

THE HON. Dr. B. GOPALA REDDI — A few nominations only have been made tentatively based on seniority, suitability, experience of administration in the two areas and the needs of the Departments of the integrated State.

SRI K. V. S. PADMANABHA RAJU — అధ్యక్షా ! ఇప్పటివరకూ పత్రికలలో వచ్చిన వార్తలనుబట్టిచూస్తే Revenue Board అయిదుగురు మెంబర్లతో ఏర్పాటు అవుతుందనిన్నీ, అందులో ముగ్గురు యిక్కడివారని, మిగిలిన యిద్దరు తెలంగాణావారనిన్నీ తెలుస్తున్నది. అలాంటి agreement ఏమైనా జరిగిందా ? అలాంటిది కానిపక్షములో వారిది Central Government service గనుక, వాళ్ళ seniority ని అంగీకరించి, దానిప్రకారము ఏర్పాటుచేయటానికి కేంద్రప్రభుత్వం అంగీకరించారా ?

THE HON Dr. B. GOPALA REDDI :—పత్రికలలో వచ్చిన వార్తలు ఏమిటో నేను చూడలేదు. పద్మనాభరాజుగారు చెప్పిన విషయాలన్నీ కేంద్రప్రభుత్వంవారు ఆలోచించి ఒక నిర్ణయానికి వస్తారు. అంతేగాని వారు దుబారా నిర్ణయము చేయరు.

SRI K. V. S. PADMANABHARAJU : అధ్యక్షా ! హైదరాబాదు ప్రభుత్వంలో probationary period లో ఉన్న ఉద్యోగస్థులను confirm చేస్తు

న్నారా ? ఆవిధంగా చేస్తే చాలామంది affect అవుతారు. దానికి safe-guards ఏమైనా ఆలోచించారా ? ఇదిగాక service నుంచి retire కావటానికి సిద్ధముగా ఉన్నవారు సెలవుకు apply చేసినప్పటికిన్ని, వారికి సెలవుయిచ్చి పంపకుండా యింకా service extend చేస్తున్నారని తెలుస్తున్నది. ఆవిధముగా చేస్తే, క్రింద ఉద్యోగస్థులు, ప్రమోషను కావలసినవారు చాలామంది affect అవుతారు. అలా కాకుండా ఈ విషయము కూడా ఏమైనా ఆలోచించారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— అన్ని విషయాలు సమగ్రంగా ఆలోచించి, యిక్కడ ఉద్యోగస్థుల services affect కాకుండా, service లో ఉన్నవారికి ఏవిధముగాను నష్టము రాకుండా ప్రయత్నము చేస్తామని హామీ యివ్వగలమేకాని, అంతకన్నా ఎక్కువ చెప్పటానికి వీలులేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంటులో ఉండబోయే సెక్రటరీల పేర్లు కొంతమందివి ప్రకటించారు. (interruption)

Mr. SPEAKER :— ఆ list యింకా finalise కాలేదని చెప్పారు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— Finalise అయిందని పత్రికలలో వచ్చిందండి. పేపర్లలో వచ్చినవారి పేర్ల విషయము చెప్పటానికేమండి ? ఇప్పుడు ఆ పేర్లు ఏమికావాలి ?

THE HON. Dr. B. GOPALA REDDI :—పేపర్లలో వచ్చిన పేర్లు నేను చూడలేదు.

(Question time over)

THE HON. Dr. B. GOPALA REDDI: — అధ్యక్షా, నిన్నటిదినమున furniture విషయములో అప్పారావుగారు ప్రశ్న వేశారు. దానికి యిప్పుడు సమాధానము చెబుతున్నాను,

We tried to contact the officers in the matter. దానికి జవాబు వచ్చింది. దానికి రెండునెలల క్రిందటనే జవాబు పంపించారట. ఆ సమాధానము ఎక్కడనో miss అయిపోయింది. దానికి వారు మరొక కాపీ పంపమని అడిగితే పంపిస్తున్నామని అన్నారు. అది రాగానే సభ్యునికి communicate చేస్తాము.

Mr. SPEAKER :—The matter may be communicated to the Hon. Members.

SRI VAVILALA GOPALA KRISHNAYYA :— ప్రశ్నలకు సమాధానములు యిచ్చే విషయములో ప్రభుత్వం యిక్కడ Table మీద పెట్టిన అయిటములలో Motor Workers కు సంబంధించిన జి. ఓ. ఒకటి ఉన్నది. ఈ జి. ఓ.

[23rd August 1956

ప్రకారము చూస్తే, యిదివరకటికంటే యింకా అధ్వాన్న పరిస్థితులు ఏర్పడే టట్లుగా మార్చబడింది. ఆ G. O. ను Table మీద పెట్టినప్పుడు దాన్ని గురించి చర్చించటానికి అవకాశము ఉండాలి. కాని ఆ అవకాశము లేదు. కాబట్టి మంత్రి గారు దీనిని దృష్టిలో పెట్టుకోటానికి మీ దృష్టికి తెస్తున్నాను. ఆ జి. ఓ. లో ఏమి ఉన్నదంటే,—

Mr. SPEAKER :— Is he calling the attention of the Minister to the point or does he want to move a motion on that ?

SRI VAVILALA GOPALA KRISHNAYYA :— లేదండి. ఆ G.O. యిప్పుడు యిక్కడ ఉన్నది గనుక ఈ విషయము మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

Mr. SPEAKER :— Let the Hon. Member bring it to my notice first. I will Communicate it to the Hon. Minister. But the Hon. Member cannot take the Minister by surprise and ask him to give information.

SRI VAVILALA GOPALAKRISHNAYYA: — దీనిని మంత్రిగారు అంగీకరిస్తున్నారండి. ఇప్పుడు ప్రభుత్వము Table మీద పెట్టిన G. O. లో The licensing authority may like-wise decline to renew a conductor's certificate. In any case, etc. etc. అని చెప్పబడియున్నది. దీనివల్ల ప్రభుత్వము యిదివరకు యిస్తూవచ్చిన అవకాశమును యిప్పుడు యీ జి. ఓ. మూలంగా తీసివేస్తున్నారు. అది తీసివేసి, యిప్పుడు executive కు యిస్తున్నారు. ఇది చాలా అన్యాయము కాబట్టి, దీనిని మార్చాలని అంటున్నాను. దీనికి మంత్రిగారు ఏమి చెబుతారని అడుగుతున్నాను. అందుకనే యిది వారి దృష్టికి తెస్తున్నానని మీతో చెబుతున్నాను. నేను యిదివరకు వారితో చెప్పాను గూడా.

THE HON. SRI D. SANJIVAYYA :— I want notice, Sir.

Mr. SPEAKER :— The Hon. Minister wants notice. We proceed to the next item in Agenda. The Hon. Mnister for Revenue will now make his motion for consideration as well as [for refering it to the Select Committee.

II. POINT OF INFORMATION RE: NEW RAILWAY LINES

SRI M. SATYANARAYANA RAJU :— అధ్యక్షా ! ఈ Electricity and Social Welfare Minister గారు కేంద్ర ప్రభుత్వములో రైల్వే శాఖామంత్రిగారితో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఏర్పడే హైదరాబాదుకు ఒక Express train వేయమని మాట్లాడినట్లు చూచాను. అది నిజముగా వేసేటట్లయితే, వాల్తేరు [illegible] నుంచి గాని, పలాసానుంచిగాని వేస్తే, శాసనసభకు వచ్చే M. L. A. లకుగాని, ప్రజలకుగాని సదుపాయముగా ఉంటుంది. ప్రస్తుతము తెల్లవారుఝామున రెండు గంటలనుంచి, సాయంత్రము ఆరు గంటలవరకు ఆ వైపున ఒక passenger train అయినా లేదు. ఆ ప్రాంతాలలో ఉన్న ఏ చిన్న స్టేషనులో కూడా మెయిలు బండ్లు ఆగవు. పగలుబండ్లు లేవు. కాబట్టి యీవిధముగా [illegible] చాలా యిబ్బందిగా ఉంటున్నది. మంత్రిగారు ఆ ప్రకారము చేయిస్తారని ఆశిస్తున్నాను.

Mr. SPEAKER :—If you want to draw the attention of the Hon. Minister, please first inform me in writing and I will put it before the Hon. Minister so that we may not take him by surprise because the Ministers cannot give answers for every matter raised here off hand.

SRI G. YELLAMANDA REDDI ;—I have drawn the attention of the Hon. Minister for Land Revenue to a matter of urgent public importance and till now no statemeut has been made by the Minister.

THE HON. SRI K. CHANDRAMOULI :— ఈ విషయములో సభ్యులు నాకు ఏదైనా వ్రాస్తే, దానిని నేను వెంటనే చూస్తాను. ఇదివరకు కూడా యిదే చెప్పాను. అలాంటివి ఏవైనా జరుగుతూంటే, అవి నా దృష్టికితెస్తే, నేను అవి stop చేయటానికి వెంటనే చర్యతీసుకుంటాను.

[Note :—An asterisk* at the commencement of speech indicates revision by the Member.]

III GOVERNMENT BILL
THE ANDHRA TENANCY BILL, 1956
(L. A. BILL NO. 19 OF 1956)

THE HON. SRI K. CHANDRAMOULI :—Mr. Speaker, Sir, I beg to present to the House the report of the Select Committee on the Andhra Tenancy Bill, 1956, and move :

"That the Andhra Tenancy Bill, 1956, as amended by the Select Committee, be taken into consideration."

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా, క్రిందటి సారి యీ బిల్లును కమిటీవారు పరిశీలించిన రిపోర్టు సభ్యులకు అందజేయడములో ఎంత త్వరగా సభ్యులకు అందజేస్తే అంతమంచిదని వ్యవధి ఉండాలని, శెలవిచ్చారు. అది సభ్యులు చూచుకోటానికి సైము తగినంత ఉంటుందనే ఉద్దేశ్యముతో త్వరలో అందజేయుమని instructions యిచ్చారు. కాని యీ రిపోర్టు చేరింది యిప్పుడే. ఇందులో ప్రధానమైన మార్పులు కూడ చేసినట్లు తెలుస్తున్నది. క్రిందటి రాత్రి 12 గంటలకే యిది మాకు అందింది. మీరు క్రిందటి రోజున యిచ్చిన instructions ను పాటించకుండా, ఆలస్యముగా అందజేశారు ఇప్పుడు దీనిని చూడడానికైనా వ్యవధి లేదు. కొంచెమైన పరిశీలించటానికి వ్యవధి లేకుండా యిచ్చారుగనుక, దీనికి మా objection వెల్లడి చేస్తున్నాము.

Mr. SPEAKER :— There is an amendment for circulation and all these points will be relevant in connection with that.

(The Hon. Sri K. CHANDRAMOULI rose to speak.)

SRI PILLALAMARRI VENKATESWARLU :— On a Point of order, Sir Present చేసిన తరువాత రెండురోజులు time ఇవ్వాలనికోరుతున్నాను.

Mr. SPEAKER :—You are refering to Rule 127 of the Assembly Rules.

SRI PILLALAMARRI VENKATESWARLU :— Yes, Sir, the House must be informed of that so that we too can express our opinions.

Mr. SPEAKER :— I wish to bring to the notice of the House one thing. On the day when this Bill was moved for reference to the Select Committee, we came to an understanding that on the 21st and 22nd the Select Committee would sit and on the 22nd evening the report would be circulated to all the members, and on the 23rd the Bill shall be difinitely taken up for discussion.

SRI PILLALAMARRI VENKATESWARLU :— Sir, we wer promised that we would be supplied with the report by 3 P. M. whereas we could get the report only at 9.30 in the night. Sir, I am not blaming the staff.

సెలక్టుకమిటీ రిపోర్టు 3 గంటలకు ఇస్తామని చెప్పారు. రాత్రి 9-30 గంటలకు ఇచ్చారు. ఇక్కడకు వచ్చిన తరువాతనే రిపోర్టును చూసిన సభ్యులున్నారు. Amendments ఇవ్వటానికి కూడా time లేదు.

Mr. SPEAKER :— There is a contributory negligence on your part also. You did not give your minute of dissent till 3 P. M. yesterday and the publication had to be delayed for a few hours.

SRI PILLALAMARRI VENKATESWARLU :— May I correct you, Sir. I gave my minute of dissent at about 12 Noon yesterday.

THE HON. SRI K. CHANDRAMOULI :— ఆ వేళ అనుకున్నది evening న ఇస్తాము అని, ఏమైనా wilful గా చేస్తున్నామని వెంకటేశ్వర్లుగారంటే నేను బిల్లు withdraw చేసుకుని వెళ్లిపోతాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :— మంత్రిగారికి చెప్పేది వినే ఓపిక లేకపోతే ఎట్లా? It was received at 9-30.

SRI S. K. V. KRISHNAVATARAM :—అన్ని రాజకీయ పక్షాల వారూ సెలక్టు కమిటీలో ఉన్నారు. వారికి తెలిసినవిషయమే. ఇపుడు ఈ రకంగా చెప్పడంలో అర్థం కనబడడం లేదు. వాయిదా వేయడంవల్ల రైతాంగానికి చాలా నష్టం కలుగుతుంది.

THE HON. SRI K. CHANDRAMOULI :— The Report of the Committee is already in the hands of the Members and I shall confine myself to briefly explaining the salient changes made by the Select Committee and the reasons therefor.

The Bill as published drew a distinction in respect of the miximum rents payable by a cultivating tenant in the case of crops other than commercial crops, between lands irrigated from Government irrigation sources classified in the Revenue Accounts as first class and lands irrigated under other Government irrigation sources. In the case of the former, the maximum rent was specified as 50% of the gross produce, while in the case of the latter, a maximum rent of only 45% of the gross produce was prescribed. The Committee felt that inasmuch as even irrigation sources of the second class provided adequate supplies of water and inasmuch as the cost of cultivation of lands irrigated under

Sri K. Chandramouli] [23rd August 1956

these sources did not materially differ from those under first class sources, it would be invidious to make any distinction between them. The Select Committee accordingly decided to abolish the distinction and to lay down that the maximum rate of rent should be 50% of the gross produce in the case of all crops other than commercial crops grown on lands under all Government irrigation sources except where baling was required.

The original Bill provided for a minimum period of lease both in the case of future and existing tenancies, but did not specifically provide for the vacating of the land by the tenant on the expiry of the lease. The Select Committee felt that a specific provision in this regard was necessary, and also considered that the tenant should vacate the land sufficiently early to enable the landlord to make adequate arrangements for the further cultivation of the lands after the expiry of the lease. The Bill as amended by the Select Committee accordingly provides that the tenant should vacate his holding and deliver possession thereof to the landlord not later than one month before the commencement of the agricultural year immediately following the last year of the tenancy or at the expiry of his tenancy whichever is earlier.

The original Bill also did not specifically provide for a surrender of tenancy by the tenant during the currency of a lease. The Select Committee has now provided that the tenant should have the option to terminate the tenancy and surrender his holding at the end of any agricultural year by giving to the landlord not less than 3 months' notice expiring with such year. It has, however, been made clear that no tenant should be allowed to surrender only a part of his holding.

A few other changes have also been made by the Select Committee. The Original Bill defined 'agricultural year' as the year commencing on the 1st of June. As agricultural conditions differ from district to district, it was felt that the rigid appplication of this date to all regions might not prove feasible. The definition has accordingly been amplified so as to allow the Government to notify different dates for different localities, having regard to the usage and custom of the locality, in respect of the commencement of the agricultural operations in such localities. The definition of 'plantation crop' has beeen enlarged so as to include casuarina, thereby ensuring that this Bill does not apply to casuarina platations. It has also been made clear that this Bill does not apply to the lands leased for grazing purposes. Finally, I may state that clause 10 of the Bill has been amplified so as to provide that stamp and registration charges in respect of lease deeds required to be executed

under the Bill should be borne by the landlord and the tenant in equal shares.

At this stage, I may disclose that the Government have decided to bring forward one further amendment to the Bill, as modified by the Select Committee. As Hon. Members are aware Clause 10 of the Bill provides for a minimum period for agricultural leases. Clause 11 of the Bill provides that in the event of a change in the ownership of any land during the currency of a lease, the cultivating tenant should be entitled to continue the tenancy on the same terms and conditions as before for the unexpired portion of the lease. Government consider that these provisions might result in hardship in cases where the title to the lands is under dispute and the lands are under the management of Court receivers. Under the existing provisions the real owner will not be entitled to resume the land for personal cultivation immediately after the termination of the receivership, as any tenant that might have been put in by the receiver would be entitled to all the rights conferred by the Bill. Government therefore consider that special provision should be made that in the case of such lands, the tenancy should terminate as soon as possible on the termination of the receivership. An amendment to this effect will be moved at the appropriate time.

I now request that the Bill, as amended by the Select Committee, be taken into consideration.

Mr. SPEAKER. Motion moved:

"That the Andhra Tenancy Bill, 1956, as reported by the Select Committee, be taken into consideration at once".

SRI S. VEMAYYA: Sir, I move:

"That the Bill be circulated for eliciting public opinion thereon."

SRI B. RATNASABHAPATHI:—అధ్యక్షా, ఈబిల్లు మొదట ప్రవేశ పెట్టినపుడు దీని objects ను గురించి - దీనిని ఎందుకు తీసుకురావలసి వచ్చింది అనే విషయాన్ని గురించి - ఎక్కువగా మాట్లాడడానికి సభ్యులకు అవకాశాలు ఇవ్వ లేదు. చర్చనుకూడా బిల్లులో ఉండే provisions కే పరిమితం చేశారు, మంత్రి వర్గంవారుకూడా అదేవిధంగా పరిమితం చేశారు. సెలెక్టు కమిటీలో కూడా దీనిని చాలా hurry up చేశారు. అక్కడకూడా ఇప్పుడు ఈ legislation ఎందుకు తీసుకువచ్చినారో చెప్పలేదు. భూసమస్యలను గురించి సమగ్రంగా legislation

Sri B. Ratnasabhapathi] [23rd August 1956

తీసుకురావలసిన అవసరం ఉన్నపుడు దానిని గురించి తీర్మానం చేయకుండా - దానిపై ఒక decision ప్రభుత్వంకాని శాసనసభకాని చేయడానికి అవకాశం లేకుండా - చేశారు. అందుచేతనే ఈ బిల్లును సెలక్టు కమిటీకి తిరిగి పంపాలని లేదా circulation కు పంపాలని ప్రతిపాదనలు వచ్చాయి. ఇప్పట్లో కొన్ని విషయాలు మాత్రం చర్చించి కనీసం రేపటికయినా యీ సమావేశాన్ని వాయిదా వేయాలని కోరుతున్నాను. వీలుంటే బిల్లును మళ్లీ సమావేశంవరకు వాయిదా వేయాలని కోరుతున్నాను. ఇది చాలా ముఖ్యమైన విషయం. సుమారు 14 లక్షల రైతులను గురించి మనం విచారిస్తున్నాము, వారి సమస్యా పరిష్కారానికి మనం ప్రయత్నం చేస్తున్నాము. అంతేకాకుండా land reforms కు సంబంధించినంత వరకు తొలిసారిగా ఈ శాసనసభలో చర్చిస్తున్నాము. ఇది చిన్న విషయమే అయినా పెద్దసమస్య అయినా భూసంస్కరణలకు సంబంధించి యున్నది. అందువల్ల దీనిని ఇంతగా hurry up చేయడం మంచిదికాదని మనవి చేసుకుంటున్నాను. దీనివిషయమై ఎక్కువ శ్రద్ధ తీసుకొని సమగ్రంగా, వివరంగా, విపులంగా, విమర్శించి ఒక నిర్ణయానికి రావలసి యున్నది. మొట్టమొదట మనం ఈ legislation ఏ ఉద్దేశంతో తీసుకు రాబడిందో, ఎందువల్ల ఇది అవసరమయినదో తెలుసుకోవాలి. మీకు ఇదివరకే తెలియచేశాను. ఇది పెద్దసమస్య అయిన land reforms లో ఒక భాగం అని, మొదట ఒక family గాని ఒక వ్యక్తిగాని ఎంత పరిణామంగల భూమిని ఉంచుకోవచ్చు ననేది మొదట సమస్య. తరువాత వ్యవసాయ కూలీల సమస్య ఒకటి ఉన్నది. ఇటువంటివారు సుమారు 41 లక్షలమంది ఉన్నారని లెక్కలలో చూపించారు. తరువాత సమస్య tenancy సమస్య. రైతులకు భూఖామందులకు ఉండే సంబంధాలు ఎట్లా ఉండాలనే విషయమై ఆలోచించవలసి యున్నది. ఇరువురు produce లో ఏ విధంగా shares తీసుకోవాలి ; lease period ఎన్ని సంవత్సరాలపాటు ఉండాలి — ఇవన్నీ ముఖ్యమైన విషయాలు. కేవలం ఒక lease period, share నిర్ణయిస్తే పరిష్కారం పూర్తికాదు. మద్రాసు రాష్ట్రంలో ఇదివరలో ఒక కమిటీని వేశారు. వారు సమగ్రంగా విచారించి అందులో కొన్ని principles, నియమాలు lay down చేశారు. అందులో tenancy legislation గురించి కొన్ని అభిప్రాయాలు చెప్పారు. భూ సమస్య పరిష్కారం చేయడానికి Ceiling ఏర్పాటు చేయాలని దానిని అమలు చేయడానికి tenancy legislation అవసరమని ఆ కమిటీవారు తెలియచేశారు. Ceiling నిర్ణయించిన తరువాత compensation ఇవ్వాలనే ప్రశ్న వస్తుంది. Compensation ఇవ్వడానికి డబ్బు లేదుకనుక గవర్నమెంటుకు కష్ట

సాధ్యం కనుక ఇటువంటి legislation తీసుకువచ్చి tenancy ని discourage చేయాలని — making tenancy less attractive అని — చాలామంది personal cultivation resume చేసే పరిస్థితులు ఏర్పడినాయి అని, దానిపై ceilings అమలు చేయడానికి వీలు అవుతుందనే అభిప్రాయం చెప్పారు. ఇది idealistic approach అని కొంతమంది విమర్శించారు. ఇది ఏటువంటి idea అయినప్పటికినీ కమిటీలో చేసిన సిఫార్సులను అన్ని పార్టీలు ఒప్పుకున్నాయి. ఈ ఉద్దేశంతోనే tenancy legislation తీసుకువస్తున్నాము. ఈ tenancy విధానం feudalistic విధానం కాబట్టి దానిని discourage చేసి దానికి personal cultivation resume చేయడానికి వీలుగా ఈ legislation తీసుకురావలసి యున్నది. ఇతర రాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీవారు చేసిన తీర్మానాలుకూడా ఇదే అభిప్రాయాన్ని కలిగిస్తున్నవి. కాని ఈ రోజున మనముందు ఉన్న బిల్లులో ఇటువంటి ఉద్దేశాలు లేవు. ఆర్డినెన్సును జారీచేస్తూ వారు చెప్పింది ఏమిటంటే, lease period, fair rent fix చేస్తే రైతులకు ప్రతిరోజు, ప్రతి సంవత్సరం evict చేస్తారనే భీతిపోయి కొంత protection కలుగుతుందని చెప్పారు. సెలక్టు కమిటీలో సభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయాలను బట్టి, కొంతమంది కాంగ్రెసువారు చెప్పిన అభిప్రాయాలనుబట్టి, ఈ బిల్లును tenants కు protection ఇవ్వాలనే అభిప్రాయంతో కాక rents, కవులు కాలాన్ని regulate చేసి స్థిరపరచాలనే ఉద్దేశంతో మాత్రమే తీసుకొనివచ్చినట్లు కనిపిస్తుంది. ఇదే వారి ఉద్దేశమయితే ఈ బిల్లు ఎందుకు పనికిరాదని కేవలం land lords protection కోసము మాత్రమే ఉద్దేశింప బడిందని tenants కు ఏ విధంగాను ఉపయోగపడేది కాదని చెప్పవలసి వస్తుంది. Tenancy legislation ఎందుకు తీసుకురావలసి యున్నదో ఆంధ్ర ప్రభుత్వంవారు నియమించిన సుబ్బారావు కమిటీవారు కొన్ని అభిప్రాయాలు ఇచ్చారు. ఈ బిల్లు land lord protection కోసమా, tenants protection కోసమా అనేది తెల్సుకోవాలి. సుబ్బారావు కమిటీవారు ఈ విధంగా చెప్పారు—

"The quantum of rent paid depends upon a variety of factors, chief among them being the nature and fertility of the soil, the kind and the assuredness of the irrigation available, the cost of cultivation of the crop grown, and the demand for land in the locality. The rate of rent will therefore differ from village to village and indeed from field to field. Nevertheless, Sri N. Raghavendra Rao who conducted an investigation into the question of rent in 1946-47 found that, subject to numerous exceptions depending upon local conditions, the rent was generally 2/3

Sri B. Ratnasabhapathi] [23rd August 1956

of the gross produce in wet lands under very good sources of irrrigation and one-half of the gross produce in wet lands under ordinary sources of irrigation. The straw usually went to the tenant......

"Sri N. Raghavendra Rao also found that the cost of cultivation including the cost of the labour of the tenant and his family was one-half of the gross-produce in the case of ordinary wet lands, and 1/3 or 35 per cent of the gross produce in the case of very fertile wet lands."

"The impression left is, therefore, that the cost of cultivation generally absorbs the major portion of the tenant's share leaving him only a small profit."

కొన్ని ప్రదేశాలలో రెండుభాగాలు భూఖామందు తీసుకుంటున్నాడు. కొన్ని చోట్ల సమంగా తీసికుంటున్నాడు. పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయి. కనుక రైతుకు protection ఇవ్వడం అవసరం కనుక, రైతుకు వచ్చే share ఖర్చులకే సరిపోతుంది కనుక, హెచ్చు share ఏర్పాటు చేస్తూ fair rent fix చేయడం అవసరమని వారు చెప్పారు. నాకు తెలిసినంతవరకు కాంగ్రెసుపార్టీ వారి అభిప్రాయాలను తెలిసినంతవరకు ఇపుడు ఉన్న system ను regulate చేయడమే ఉద్దేశంగా కనిపిస్తోంది కాని tenants కు protection ఇవ్వడం ఉద్దేశముగా కనిపించడంలేదు. Fair rents ఏ విధంగా నిర్ణయించాలనే విషయమై చాలామంది అభిప్రాయాలు తెలియచేశారు. ఈ బిల్లులో భూములను రెండు తరగతులుగా విభజించారు. సెటిల్మెంటురోజుల్లో జరిగిన విభజన ఇది. First class water sources ఉండే భూములకు rent ఏ విధంగా ఉండాలో వారు నిర్ణయించారు. తరువాత రాయలసీమలో water sources ఉండే భాగాలను రెండవతరగతిగా విభజించారు. మిగిలినవి 3, 4, 5 తరగతులుగా విభజించారు. First class water sources వుండే ప్రాంతాల్లో ఈనాడు పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో రాఘవేంద్రరావు కమిటీ రిపోర్టు తెలియచేస్తున్నది. దాని ప్రకారం రెండు భాగాలలో భూఖామందుకు ఒక, భాగం మాత్రమే tenant కు ఇస్తున్నారు. ఈ పరిస్థితిని చాలా తీవ్రంగా విమర్శించి, ఇది చాలా అన్యాయం కనుక fair rents fix చేయాలని నిర్ణయించారు. వారు, సుబ్రహ్మణ్యం కమిటీవారు దీనిని గురించి విచారణ చేశారు. రాఘవేంద్రరావు కమిటీ వారి సలహాలను విమర్శిస్తూ సుబ్రహ్మణ్యం కమిటీవారు class I irrigation sources వుండే చోట్ల 45%, 50% భాగము tenants కు ఇవ్వాలని సలహా ఇచ్చారు. ఈబిల్లు తయారుచేసిన వారు సుబ్రహ్మణ్యం కమిటీవారి సలహాలను తీసుకోరు; రాఘవేంద్రరావు కమిటీవారి సలహాలను తీసుకోరు; తమ ఇష్టంవచ్చిన

ప్రకారం దీనిని పంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ రెండింటికి మధ్యస్థంగా ఉన్నా, పోనీ పరవాలేదు అనుకోవచ్చు. రెండింటినివదలి ప కమిటీలు అవసరం లేదు ; అన్నీ obsolete అయిపోయినాయి ; క్రొత్త సిద్ధాంతం తీసుకువస్తామన్నట్లు చివరకు landlords కు protection ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. సుబ్రహ్మణ్యం కమిటీవారు భూఖామందుకు 45% ఇవ్వాలని అన్నారు. అదికూడా కాకుండా 50% చేస్తున్నారు ఇప్పుడు ఈ బిల్లులో. నా దృష్టిలో 45% ఇవ్వడం కూడా న్యాయంకాదు. డబ్బుపెట్టి కొన్నంత మాత్రాన భూఖామందుకు ఎక్కువ భాగం ఇవ్వడం, కష్టపడి పనిచేసే tenants కు తక్కువ భాగం ఇవ్వడం అన్యాయమైన విషయం.

Subramanyam Committee వారు ఈ Rent Fixation లో ఒక నిర్ణీతమైన సూత్రము అవలంబించవలెను అని అన్నారు.

"Apart from these considerations, the most signal point which has now to be taken note of is that even the conception of a fair rent has undergone a radical change in recent years. The old customary notions of what should be the proper share respectively for the landlord and tenant are no longer acceptable. In the simplest terms the present argument is that the tenant, who contributes the labour, is rightly entitled to a higher proportionate share in the produce than the landlord whose contribution is merely the supply or the use of the land which he owns. We find it difficult to deny the fundamental justice of this argument."

అందులో clear గా చెప్పారు కనుక ఈ నిర్ణీతమైన సూత్రాన్ని పాటించవలసిన అవసరం ఉన్నది. Fair Rent fix చేసే సందర్భములో కేవలము డబ్బు పెట్టుకొన్నాడనే సిద్ధాంతముకాదు. దీనిపైన ఖర్చుపెట్టి పండించిన రైతుకు కూడా ఖర్చులు పోగా కొంత Fair Rent నియమించవలసిన అవసరం ఉన్నది. కాంగ్రెసుపార్టీవారు, ప్రభుత్వంవారు తమ principles ను మార్చుకోవలసిన అవసరం లేదు. వారి అభిప్రాయం కేవలము కాలదోషం పట్టినదని మాత్రం చెప్పవలసి ఉన్నది. బిల్లు సందర్భములో ఒక explanation లో 'all crops' అన్నారు. ఈ అనడములో భూకామందుకు రైతుకు, ఒక్క straw తప్ప, అన్నింటిలోను భాగములు ఉండవలెను అనే అర్థము ఉన్నది. ఈ విషయములో catch crops exclude చెయ్యవలెనని మేము సెలక్టు కమిటీలో వప్పించాలని ప్రయత్నం చేసినాము. Catch crops కు difinition ఇచ్చారు. దానిప్రకారము ⅓ గాని ¼ గాని భూస్వామికి ఇచ్చి మిగతాది రైతు తీసుకొనవలెనని అన్నారు. ఇప్పుడు ఎక్కడా కూడా ఈ catch

Sri B. Ratnasabhapathi] [23rd August 1956

crops లో గాని గడ్డిలో గాని భూస్వామికి భాగము ఇవ్వడంలేదు. మా ప్రాంతాలకు, మీ ప్రాంతాలకు చాలా తేడా ఉన్నదికనుక భూస్వామికి భాగము కావలెను అని చాలామంది అన్నారు. అయితే కాంగ్రెసుపార్టీ సభ్యులే కొంతమంది ఇది చాలా అన్యాయంగా ఉన్నదని అన్నారు. సుబ్రహ్మణ్యం కమిటీలో ఈ విషయం స్పష్టముగా తెలియచేశారు. మద్రాసులో కూడా ఈ విధమైన పద్ధతి లేదన్నారు.

మా అనుభవం చెప్పినాకూడా కొంతమంది సభ్యులు catch crops లోను గడ్డిలోను భాగము రావలెనని అన్నారు. ఇది చాలా అన్యాయముగా ఉన్నది. ఇంకో మార్పు తీసుకొనివచ్చారు. 1st class 2nd class sources ను రెండింటిని ఒకటిచేసి 50% తీసుకొనడం ఒకఅన్యాయం. Catch crops ఇంతవరకు custom గా గాని tradition గా గాని రైతే తీసుకొంటున్నాడని సుబ్రహ్మణ్యం కమిటీరిపోర్టులో వివరముగా తెలిపినాకూడా అది తీసివేసి మళ్లీ భూస్వామికి చెందేటట్లు చేస్తున్నారు. ఇది మళ్లీ ఆలోచించవలసిన అవసరం ఉన్నదని తెలియచేస్తున్నాను.

Fixity of tenure అనేది అసలువిషయము. అసలు మీబిల్లు ఎందుకు తీసుకు వచ్చారు, ఏ ఉద్దేశములో తీసుకునివచ్చారు అని అన్నాము. 1875 వ సంవత్సరం బ్రిటిషువారి రాజ్యం ఉన్నప్పటినుంచి దానిపైన చర్చలు జరిగినవి. ఇది పెద్ద సమస్యగా ఉన్నది. 1, 2 సంవత్సరములకు భూస్వామికి ఇష్టం ఉండేంతవరకు టెనెంటును ఉంచుకొని తరువాత తీసివేసే అవకాశము కల్గింది. దానివల్ల ఉత్పత్తి ఒకటేకాదు దెబ్బతినేది, land utilisation ఒకటేకాదు, (Social Justice) సాంఘిక న్యాయం ఒకటి ఉన్నదికనుక దానినికూడా పాటించవలసి ఉన్నది. కాబట్టి ఈ Fixity of Tenure అనేది మనము ఆలోచించవలెను. కాంగ్రెసు పార్టీ నియమించిన Agrarian Committee వారు Fixity of Tenure తీసివేసి permanent occupancy right ఇస్తే చాలునని నిర్ణయించారు. ఆరు, ఎనిమిది సంవత్సరములు continuous గా ఒకరే వ్యవసాయంచేస్తూ ఉన్నట్లు రుజువు జేసుకుంటే permanent occupancy right ఇవ్వాలని అన్నారు. దానివల్ల మధ్యతరగతివారు cultivation చెయ్యకుండా, ఎక్కడో ఉండి వ్యవసాయానికి తోడ్పడకుండా, సంబంధం ఉండకుండా, ఉండే ఆ class ను complete గా extinguish చేసి personal cultivation resume చేస్తూ Peasant proprietorship అనే విధానాన్ని అమలుచేసేదానికి అవకాశము వస్తుంది. ప్రపంచములో ఈనాడు అది ముఖ్యమైన సిద్ధాంతము. చాలా ఉప యోగమైనదిగా ఉన్నది. అది మనమెంతో ఆశించిన వ్యవస్థకనుక అటువంటి permanent occupancy right ను అమలు జరుపవలెను అని Agrarian

Committee వారు చెప్పారు. Subramanyam కమిటీవారు కేసే అభిప్రాయానికి వచ్చారు. దానిలో permanent occupancy right పెడితే చాలా ఇబ్బందులు వస్తవి. రెండు, మూడు సంవత్సరాలు తీసివేసి ఆరు గాని 10 సంవత్సరాలు కాని చేస్తాము అన్నారు. తీవ్రముగా ఆలోచించి కొందరు 5 సంవత్సరాలని, కొందరు 6 సంవత్సరాలని సిఫార్సుచేసినారు. గాని ప్రతి మూడు సంవత్సరాలకు ఒక calamity వస్తూవున్నది. Famine, floods వస్తున్నవి. రైతుకు Fertilisers వేసి భూమి ఉత్పత్తి ఎక్కువచెయ్యడానికి ఉత్సాహముఉండదు. 6 సంవత్సరాలలో రెండుమార్లు ఏ famine గాని flood గాని వచ్చే అవకాశం ఉందికనుక నాసలహా ఏమిటంటే 10 సంవత్సరాలకు పెంచి రైతుకు protection ఇవ్వండి.

తరువాత ఇంకొక విషయము ఉంది, Irregular utilisation of water. రైతుకు అధికారము లేకపోయినా గట్లు తెగగొట్టి Government source నుంచి నీరు తీసుకొంటున్నాడు. అలాంటప్పుడు ప్రభుత్వం penalty వేస్తే ఎవరు కట్టుకోవలెను. ఇంతవరకు భూస్వామి కడుతున్నాడు. ఇపుడు ప్రభుత్వం వారు ఒక provision ద్వారా అది టెనెంటు కట్టవలెనని ఒక సవరణ తీసుకు వచ్చేరు. మొన్న సెలక్టు కమిటీలో ఒక విషయము మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చేను. నా అనుభవంలో ఎక్కడా రైతు నీరు ఎక్కువగా తీసుకొని ఉత్పత్తిచేసి దానిని తానే తీసుకొనలేదు. దానిలో భాగము భూస్వామికి ఇస్తున్నాడు. ఆయనకు తెలిసి, at his connivance, జరుగుతూ ఉంది. తెలియకుండా, వద్దన్నా చేస్తున్నారని కొంతమంది అన్నారు. ఈ ఎక్కువగా వచ్చిన ఆదాయాన్ని టెనెంటుకు ఇవ్వడములేదు.

ఈ బిల్లులో ఒక provision వున్నది. దాని ప్రకారం irregular గా water గనుక utilise చేసుకుంటే అపడే penalty ని tenant పెట్టుకోవాలని వున్నది. నేను చెప్పే దేమిటంటే with the connivance of the landlord the tenant utilises that water. లేదా తెలియక పోయినా ఎక్కువ వచ్చిన ఆదాయంలో landlord తీసుకున్నట్టువంటి instance ఇప్పు డెక్కడా లేదు. యింతవరకు tenant penalty కట్టుకోడం ఎక్కడా లేదు. తరువాత ప్రభుత్వంకు సంబంధించినటువంటి భూము లున్నాయి. ఆ భూములు రైతులు చేసుకుంటున్నారు. ఈ బిల్లు గవర్నమెంటు భూములకు మట్టుకు వర్తించదన్నారు. అది చాలా అన్యాయంగా వున్నది. ఈరోజు మిగతా landlords చేసేటటువంటి eviction కు రైతు ఎంత భయ పడుతాడో అంతకంటే ఎక్కువగా Government కు భయపడతాడని యిక్కడ

తెలియజేస్తున్నాను. కేవలం landlord తో నేరుగా tenant కు సంబంధం ఉంటుంది గనుక కొన్ని considerations అయినా పొందుతాడు. చాలమంది officers ఉన్నారు. Eviction అనేది officers చేతులలో వున్నది కాబట్టి corruption వల్ల వచ్చే మిగతా ప్రమాదాలకు దారి తీస్తుంది.

Mr. SPEAKER :—దీనికీ బిల్లుకూ ఏమి సంబంధం వున్నది ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఈ Bill ప్రభుత్వాని కున్నటువంటి భూమికి వర్తించరాదని వున్నది.

Mr. SPEAKER :—The Hon. Member has already taken 15 minutes. The Member may take another two or three minutes.

SRI B. RATNASABHAPATHI :— So, Sir, I want some more time.

Mr. SPEAKER :—There must be some limit to the speeches. There are as many as 25 members desiring to take part in the debate.

SRI B. RATNASABHAPATHI :—
"A catch crop on wet lands should go, however, entirely to the tenant, as is the custom now."

Mr. SPEAKER :—This Bill does not apply to cultivation of lands of the Government.

SRI B. RATNASABHAPATHI :—I want that this Bill should be applied to such lands also.

Mr. SPEAKER :—You have already taken half-an-hour.

SRI B. RATNASABHAPATHI :—I cannot help it, Sir. I am just appealing to you to give me some more time because I have not spoken on the first day.

Tenants గురించి యింకోవిషయం తెలియజేయలేదు. అది ప్రభుత్వంవారికి మనవిచేస్తున్నాను. ఈ రోజు రైతులు వ్యవసాయ ఖర్చులకు మిగతా కొన్ని ఖర్చులకుగాను ప్రతిసంవత్సరం— నేను Select Committee లో తెలియజేశాను. —అప్పు తెచ్చుకోవలసిన అవసరంవుంది. ఈ రోజు tenants debt పెద్ద సమస్యగా పరిణమించింది. దీనిని గురించి bill లో సూచనకూడాలేదు. ఈ విషయం ప్రభుత్వం తీవ్రంగా యోచనచేసి **tenants debt** ఏ విధంగా తీర్చుకోడానికి అవకాశం కల్పి

స్తారో దానికి ఒక conciliation పెట్టో రైటుచేసి రైతుకు relief కలిగిస్తారని మనవిచేస్తూ ఈ బిల్లు అంశాలను గురించి ప్రభుత్వం మళ్లీ ఆలోచించి విపులంగా Select Committee కి గాని లేక ప్రజలుగాని ఆలోచించడానికి అవకాశంయిస్తారని మనవి చేస్తున్నాను.

SRI T. GOPALAKRISHNA GUPTA: కౌలుదారీ బిల్లు పైన 1, 2 విషయాలు మాత్రం గౌరవ సభ్యుల దృష్టికి ప్రభుత్వం దృష్టికిన్ని తీసుకురావలెనని నా ఉద్దేశ్యం. ముఖ్యంగా యిందులో తరి సాగు విషయంలో రెండవ తరగతికి రైతు 28⅓ percent యివ్వవలసినదిగా తీర్మానం చేసినారు. మూడవ తరగతి సేద్యంలో రైతుకు 45% యిచ్చేటట్లు తీర్మానించారు. ఇది కొంతవరకు ఆశ్చర్యముగానున్నది. ఈ మూడవ తరగతి అంటే ఒక రైతుకు తన సొంతభూమి వుంటుంది. అందులో తాను ద్రవ్యం ఖర్చుపెట్టినటువంటి బావి వుంటుంది. ఆ బావి క్రింద యీ యొక్క భూమిని సాగుచేసుకుంటూవుంటాడు. కాని అక్కడ రైతుకు ఎక్కువ కష్టంవున్నది. ఈ కష్టం ఏమిటంటే అతనికి ఎద్దులు కావాలి, బాన కావాలి, మోకులు కావాలి— అయితే కొన్ని పదాలు కొన్ని జిల్లాలలో వేరుగా వాడుతారేమో— మా జిల్లాలో వాడేటటువంటి పదాలు నేను వాడుతున్నాను. మోకు, బాన, ఎద్దులు యివన్నీ కూడా దానికి కావలసినవి. ఖర్చు ఎక్కువగా వుంటుంది. అటువంటప్పుడు నూటికి 45 వంతులు భాగం అతని కిస్తారు. కాని ఏదో ఒక కైము ఒక కుంత అందులో యీ చెఱువుల క్రింద కొంత కానా అనేటటువంటి ప్రదేశాలుంటాయి. అందులో ఏదో ఒక 4 మూర 5 మూర కుంత త్రవ్వినంత మాత్రంచేత ఎక్కువగా నీరుంటూ వుంటుంది. అందులో కవిలి కట్టడు. అతనికి ఎద్దులు అవసరం లేదు. ఇతర వ్యవసాయ. పరికరాలు అవసరంలేదు. మేము గూడ వేసుకువేది అంటాం, ఉదయం ఏ ఒక్క గంటసేపో గూడ వేసుకున్నంత మాత్రంచేత ఒక ఎకరం జమీనుకు నీళ్లు పెట్టడానికి సులభంగా వీలుంటుంది. నీళ్లు పెట్టుకోవచ్చు. అటువంటప్పుడు రైతుకు కష్టం తక్కువగా ఉండే కారణంచేత అతనికి ఎక్కువభాగం యివ్వవలసి ఉంది. భూస్వామికి అక్కడ తక్కువ యివ్వడం ఏమిటి? ఎక్కువ కష్టం రైతుకు ఉండేటప్పుడు తక్కువ భాగం యివ్వడం ఏమిటి? ఎక్కువ యివ్వడం ఏమిటి అనేటటువంటి విషయంలో మాత్రం కొంతవరకు న్యాయంగానే యీ తీర్మానం జరిగిందని నాయొక్క అభిప్రాయం. 6 సంవత్సరాల నాయిదా యింకా 1, 2 సంవత్సరాలకు తగ్గిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ఒక జమీను ఒక. కౌలుదారుకు గుత్తకు

Sri T. Gopalakrishna Gupta [23rd August 1956

యివ్వబడినపుడు అదే జమీనును ఆ సొంతదారు యితరులకు విక్రయిస్తే tenancy period అయిపోయేవరకు ఆ tenent స్వాధీనంలోనే ఉంటుందని అన్నారు. ఒకవేళ కొనేటటువంటి అతనూ ఒక పేదరైతు అయివుండవచ్చు. అటువంటప్పుడు అతను తన ద్రవ్యం ఖర్చుపెట్టి ఆ జమీనుకొని వెంటనే సాగు చేసుకొనేటటువంటి అవకాశం లేకుండా పోతుంది. కాబట్టి అటువంటి పరిస్థితులలో ఎవరైతే వ్యవసాయదారులో అటువంటివారు కొన్నటువంటి జమీనును కొన్నప్పటి నుంచీ కూడా సాగుచేసుకొనే అవకాశం వారికి కలిగించవలసినదని నేను కోరుతున్నాను. ఈ రెండు విషయాలు గమనించవలసినదిగా కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

SRI N. P. CHENGALRAYA NAIDU :— అధ్యక్షా, మన ప్రభుత్వం ఇపుడైనా ఈ tenancy బిల్లు తేవడం చాల సంతోషమైన విషయం. ఇక్కడ మన సభ్యులు కొంతమంది చెప్పారు. ఇది ఏమి అంత సహాయకారిగఉండదు, దీనికంటే and reforms తెచ్చిఉంటే బాగా ఉంటుందేమో అనే విషయం వెలిబుచ్చారు.

SRI B. RATHNASABHAPATHI :— Land reforms తెచ్చేముందు ఈ tenancy bill తీసుకొని రావలసిన అవసరం ఉందని నేను చెప్పాను. చాలా గ్రామాలలో కాంగ్రెసుకమిటీలు కూడ నిర్ణయించినాయి. దానిని ఒప్పుకొన్నారని నేను చెప్పానేగాని......

SRI N. P. CHENGALRAYA NAIDU :—కొందరు సభ్యులు దీని విషయంలో చాల ఆక్షేపణచేశారు. న్యాయంగా కొన్ని ప్రాంతాలలో 1st class water source క్రింద రెండు భాగాలు భూస్వామికి, ఒక భాగం రైతుకుకూడ ఇస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో ఇంకొక రకంగా ఉంటుంది. ప్రతి ప్రాంతంలో కూడ అన్ని ఒకే తీరుగా లేవు. మన రాష్ట్రంలో మన ప్రభుత్వంవారు ఎక్కువగా ఉండేవి అన్ని తగ్గించి ఒక తీరుగా తెచ్చినారు. ఎక్కడైనా ఇంకా కొంచెము తక్కువగ ఉండవచ్చును. అయినా ప్రభుత్వంవారు ప్రవేశపెట్టిన బిల్లులో maximum అన్నారేగాని అందరుకూడ ఇంతే పెట్టుకోవాలని ఎక్కడాలేదు. దానికంటే తక్కువ 4 ఇంట ఒక భాగము, లేకుంటే 3 ఇంట ఒక భాగము పెట్టుకోవచ్చును, రైతు భూస్వామి ఇద్దరు ఒకటైతే, ఎంతవరకు కావాలంటే అంతవరకు తగ్గించుకోవచ్చు. మనం ఎప్పుడుకూడ భూస్వామికి, రైతుకు విరోధం ఉంది, వారు సక్రమంగాలేరు అని ఎందుకు అనుకోవలసివస్తుందో అర్థం కాకుండా ఉన్నది. ఎక్కడకూడ మన సోదరులు ఎవరైనా కొత్తవిషయాలు చేర్చి వాండ్లను

ఇబ్బంది పెట్టినపుడే భూస్వామికి రైతుకు ఎడబాటు వస్తుంది. లేకుంటే రైతు భూస్వామికూడ చాల అన్యోన్యంగా భాగాలు పంచుకొంటున్నారు. ఎక్కడా అటు వంటి బాధలు లేవు. అయినా ఇది maximum అన్నారు గాని మనం percent విషయం ఆలోచించవలసిన పనిలేదు. ఇక్కడ మాట్లాడిన వారిలో కొందరు భూస్వాములు ఉన్నారు. వారు పెద్ద భూస్వాములు అయినా మన రత్నసభాపతిగారి మాదిరి ఎవరికి నేల ఇవ్వరు. 1000 ఎకరాలు ఉన్నా స్వంతంగా చేసుకొంటారు. కాబట్టి వారికి ఈ సాధక బాధకాలు తెలియవు.

SRI B. RATNASABHAPATHI :—"రత్నసభాపతి 1000 ఎకరాలు ఉన్నది ఒక ఎకరాకూడ ఇవ్వరు" అని అన్నారు. నాకు తక్కువగ ఉన్నది మిగతాది వారిని ఇవ్వమని కోరుతున్నాను.

SRI N. P. CHENGALRAYA NAIDU :— ఆ మాదిరిగా అన్నాను గాని ఆయనకు 1000 ఎకరాలు ఉన్నదని చెప్పలేదండి. ఆయన, ఎంత భూమి ఉండినా, tenant ను ఎవరిని పెట్టుకోలేదని నాతో చెప్పారు. Personal గా ఏమి లేదండి. భూమి ఉండినా రైతుకు ఇవ్వకుండాఉండే వారికి ఆ కష్టాలు తెలియవు. రైతుగ పనిచేసిఉంటే ఆ కష్టాలు తెలుస్తాయి. రైతుగా అయినా, భూస్వామిగాఅయినా ఉండేవారికే కష్టాలు తెలుస్తాయిగాని, రెండూ కానివారికి అటువంటి కష్టాలు తెలియవు అని నేను మనవి చేస్తున్నాను. ఈ బిల్లులో కొన్ని సవరణలు చేయవలెనని పెట్టిన కాగితములు కూడ కొన్ని మాకు వచ్చినాయి. అందులో విశ్వేశ్వరరావుగారు పెట్టిన సవరణలకంటే రత్నసభాపతిగారు పెట్టిన సవరణలు ఇంకా తక్కువగా ఉన్నాయి. ఎందువల్ల అంటే అతను రైతు కాబట్టి అతనికి కొన్ని సాధకబాధకాలు తెలిసిఉంటాయేమో. అందుకనే ఎక్కువగ పెట్టినారనుకొంటాను. ఏది ఉండినా maximum అన్నప్పుడు ఈ percent గురించి మాట్లాడవలసిన అవసరంలేదు అని మనవి చేస్తున్నాను. పోతే రాష్ట్రంలో అనేక జిల్లాలలో భూస్వాములకు పశువులున్నాయి. ఆ పశువులన్నిటికి కూడ ఇప్పటివరకు రైతు కసువులో భాగంఇస్తున్నాడు. బిల్లులో గడ్డి భాగము లేకుండా చేశాము. అంటే ఇదివరలో భూస్వామికి గడ్డిలో భాగం ఇస్తే, భూస్వాములదగ్గర ఉన్న పశువుల ఎరువు అంతా కూడ ఆ రైతుకే ఇస్తూవచ్చివారు. ఇప్పుడు గడ్డిలో భాగం ఇచ్చేదిలేదు అని చెప్పినపుడు, అక్కడ కావలసిన పశువుల ఎరువులు కూడ ఇచ్చేందుకు వీలులేకుండాపోతుంది. అందువల్ల ముఖ్యమంత్రిగారు Select Committee తో చెప్పినట్లుగ, భూస్వామికి, మూడు లేక నాలుగింట ఒకభాగము గడ్డి

ఇస్తే బాగా ఉంటుందని నేను మనవిచేస్తున్నాను. ముఖ్యంగా మన సోదరులు ఈ బిల్లును శీఘ్రంగా చర్చించి శాసనముచేస్తే బాగా ఉంటుంది గాని ప్రతి అడుగుకు దానికి ఆక్షేపణలు తెలుపుతూ, బిల్లు రాకుండా చేయాలనే ధోరణి కట్టిపెట్టి, ఈ బిల్లును సభ్యులందరు ఒలపరచవలెనని మనవిచేస్తున్నాను.

SRI A. VENKATRAMA RAJU :—అధ్యక్షా! లక్కరాజు సుబ్బారావు గారి కమిటీ రిపోర్టు పత్రికాముఖాన ఆంధ్ర రైతాంగంముందుకు వచ్చినతర్వాత కొద్దికాలానికే ordinance కూడ వచ్చింది. దాంట్లో ప్రస్తుతం భూమిలో ఉన్నటువంటి కౌలుదార్లకు బిల్లు వచ్చేవరకు ఏ ఏ రక్షణలు ఇవ్వవలెనో ముక్తసరిగా తెలియచేయడం జరిగింది. ఆలా ఉండగానే ప్లానింగు కమిషనువారు అడిగినమీదట ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారనే పేరుతో పత్రికలలో మరొకవార్తకూడ వచ్చింది. ఇప్పుడు మద్రాసు రాష్ట్రంలోను, మరికొన్ని రాష్ట్రములలోను వారు అవలంబించుచున్న కౌలురేట్లకన్నా అధికమైనటువంటి రేటువాటా, భూస్వామికి ఇచ్చేటట్లు ఆంధ్రదేశములో పెట్టవలసిన అవసరం ఏమి వచ్చింది? ఆలాగే Planning Commission వారు ఇచ్చినటువంటి recommendation ను అధిగమించి, భూస్వామికి ఎక్కువ ఇచ్చే పద్ధతులను మీరు ఆలోచించినట్లు కనిపిస్తుంది, దీనికి కారణం ఏమిటి అని కమిషనువారు అడిగితే, ఆంధ్ర దేశంలో ఉండే ప్రత్యేక పరిస్థితులు వేరు అని ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పినట్లు పత్రికలలో కూడ వచ్చింది. ఈవేళ మనముందు తీసుకొనివచ్చిన ఈ బిల్లును అతివేగంగా చాల తక్కువ వ్యవధి ఇచ్చి దానిని pass చేయడానికి పూనుకోవడంలోనే సరియైనటువంటి ఆలోచనతో దానియొక్క లోతును ప్రభుత్వం పరిశీలించలేదనే అభిప్రాయాన్ని నేను వెల్లడిస్తున్నాను. రెండవది అసలు ఈ కౌలుదార్లకు ఇచ్చేటటువంటి భూమి కలిగినటువంటివారు ఆంధ్ర దేశంలో 3, 4 తరగతులుగా ఉన్నారు. వందలాది ఎకరములు ఉన్నటువంటి భూస్వాములు, అసలు ఈ వ్యవసాయముతోను, వ్యవసాయ పరికరాలతోను, వ్యవసాయానికి కావలసిన సాధన సంపత్తితో నిమిత్తము లేకుండా, absent landlords గ ఉండేటటువంటి తరగతి ఉంది. 1953-54 వరకు ఉంటూవచ్చింది. ఇక 25, 30, 40 ఎకరములు ఉండేవారు గ్రామములోనే ఉంటూ, వ్యవసాయం, భూములయొక్క అభివృద్ధితోను, ముఖ్యమైన repairs తోను సంబంధం ఉంటూ, అప్పుడప్పుడు పాటిమన్ను సహాయం చేస్తూ, భూమియొక్క స్తోమతు చెడిపోకుండా కౌలుకు మాత్రం మొత్తం ఇచ్చి కౌలుదార్లమీద ఆధారపడి వ్యవసాయం చేయించేటటువంటి తరగతికూడా ఉంది. ఇక 10, 15, 20 ఎకరాలు ఉన్న

వారు, వారు కొంత స్వంత సేద్యం చేయడం కొంత కౌలుకు ఇవ్వడం అనే తరహాకూడ ఉన్నది. ఆంధ్రదేశంలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయి కాబట్టి కౌలుదార్లకు ఇచ్చే సౌకర్యాన్ని తగ్గించి, ఈ భూస్వాములకు ఇచ్చే సౌకర్యములను మేము ప్రత్యేకంగా ఆలోచించవలసి వచ్చింది అని ముఖ్యమంత్రిగారు ఇచ్చిన సమాధానం. అసలు ఈ బిల్లుయొక్క స్వభావాన్ని ఆ దృష్టినుంచి పరిశీలించితే, భూస్వామిని ఎంత జాగ్రత్తగ, మెలుకువగ కాపాడవలెననేది అను కుణంకూడ ప్రభుత్వం ఆలోచిస్తుంది అనే అర్థం చేసుకొనుచున్నాను. ఇక వివరములకు వచ్చినపుడు, ముఖ్యంగా రెండు విషయాలు మాత్రం ప్రభుత్వదృష్టికి నేను ప్రధానంగా తీసుకొని రాదలచాను. రెండు విషయాలలోను, ఉన్నటువంటి పరిస్థితుల నుంచి ఈరోజు, భూస్వామినుంచి కౌలుదారు అనుభవిస్తున్నటువంటి సౌకర్యాలను వెనుకకు తీసుకొని వెళ్లేదానికి ఇది ప్రయత్నం చేస్తున్నది. అందులో ఒకటి వ్యాపార పంటలకు సంబంధించి ఉన్నది. పసుపు, చెరుకు, అరటి వ్యాపారపంటలలో చేర్చా న్నారు. ఈ మూడు విషయాలలో Select Committee లో కూడ కమిటీ దృష్టికి నా అభిప్రాయాన్ని తీసుకొని వచ్చాను.

ఆవిషయమై మంత్రిగారు చెప్పిన సమాధానం నాకు సంతృప్తినికలిగించలేదు. ఇప్పుడు చెరుకు, అరటి, పసుపు తోటలు వేయు కౌలుదార్లు పంటలో 3 వ వంతు కంటే ఎక్కువ భూస్వామికి యిచ్చుటలేదు. వివిధ పక్షాలనుంచి మాట్లాడిన సభ్యులు ఈ విషయాన్ని చెప్పారు. చెరుకుతోట వలన 12, 15 వందల వరకు gross income వస్తుందంటున్నారు. దానిమీద భూస్వామికి యిచ్చే కౌలు రేటు 400 రు॥ల నుంచి 5 వందల రు॥ల వరకు వుందని చాలామంది సభ్యులు చెప్పారు. అందువల్ల gross income లో 3 వంతులు మాత్రమే ధనరూపంలో యిచ్చి కౌలుకూడా ఉన్నదని మనకు బోధపడుతున్నది. చెరుకు పంట ఎకరమునకు 25 నుంచి 30 పుట్ల వరకు sugarcane అవుతుంది. కనుక 10 పుట్ల నుంచి 12 పుట్ల వరకు కౌలుదార్లు భూస్వామికిస్తున్న పరిస్థితులున్నాయని చాలా మంది సభ్యులు చెప్పారు. కౌలుదారు భూస్వామికి వస్తురూపంలో యిచ్చినప్పటికీ కూడా 3 వ వంతు కంటె ఎక్కువ యివ్వడం లేదు. ఇట్టి పరిస్థితులలో మాటికి 45—55 అని ఈ బిల్లులో వ్రాయడం అంటే ఇదివరకు కౌలుదారు భూస్వామికి $33\frac{1}{3}\%$ యిస్తోంటే ఈ బిల్లు ద్వారా 45% యివ్వాలనేది ఇప్పుడున్న పరిస్థితులను వెనుకకు తీసుకువెళ్లడం ఔనో, కాదో మాటిగా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. లేకపోతే ఈ విషయంలో వెనుకకే పోతున్నామని ఒప్పుకోవాలని కోరుతున్నాను.

Sri A. Venkatarama Raju] [23rd August 1956

2 వ పంట విషయంలో ఒక్క గడ్డితప్ప మిగతా అన్ని పంటలకూ కూడా వివిధ తరగతులుగా నిర్ణయించిన రేట్లు వర్తిస్తాయని బిల్లులో తీసుకువచ్చారు.

ఆంధ్ర దేశములోని Godavari delta లో 28 లక్షల ఎకరాలు వరిపండే ప్రాంతంలో రమారమి 34 లక్షల ఎకరాల భూమిలోకూడ రెండవ పంటకు ఇతర పంటలకు నిర్ణయించిన ratio లోనే వర్తించాలని తీసుకువచ్చిన ప్రతిపాదన యదార్థ పరిస్థితులకు అనుగుణంగా లేదు. ఉన్న పరిస్థితులను మాత్రం వెనక్కు తీసుకువెడుతోంది. రెండవపంటతో భూస్వామికి సంబంధంలేని పరిస్థితులు ఈనాడు అనేక ప్రాంతాల్లో వున్నాయి.

ఈనాడు catch crops అన్నింటిలోనూ నిర్ణయించిన రేటు ప్రకారం తప్పనిసరిగా భూస్వామికి యివ్వాలని ఈబిల్లులో తీసుకువచ్చారు. ఇందువల్ల ఉన్న పరిస్థితులను వెనక్కు తీసుకు వెళ్లడమే అవుతుందని మనవిచేస్తున్నాను.

గడ్డికి సంబంధించిన విషయంలో రాయలసీమ మున్నగు మెట్ట ప్రాంతాల వారికి, ceded జిల్లాలవారికి కూడా ఒక పెద్ద సమస్య వచ్చింది. భూస్వామికి కూడా పశువులుంటాయి. కౌలుదారు భూస్వామికి గడ్డిలో వాటా యివ్వకపోయి నట్లయితే పశువులను మేపుకొనలేదు. ఇప్పుడు 3 వ వంతునుంచి సగం వరకు కౌలు యిస్తున్నారు కాబట్టి 3 వ వంతునుంచి కొంచెం తగ్గించి అయినా గడ్డిలో వాటా యివ్వాలని కొంతమంది అన్నారు. సుమారు 50, 33 లక్షల ఎకరాలు వరి సాగుచేసేటటువంటి 2 డెల్టాలలోని కొన్ని ప్రాంతాలలోనూ, ఎకరానికి 5 పుట్లు అయ్యే పరిస్థితిలోనూ కొన్నిచోట్ల భూస్వామికి గడ్డి యివ్వడం వున్నది, కొన్ని చోట్లలో గడ్డి యివ్వడంలేదు. ఈనాటి బిల్లులో గడ్డిలో కూడా 3 వ వంతు భూస్వామి కివ్వాలనే సవరణ తీసుకొచ్చినట్లు కనిపిస్తోంది. అందుచేత మనం కొన్ని ముఖ్య విషయాలలో యదార్థ పరిస్థితులకు దూరంగా వున్నామనే చెప్పాలి. ఉన్న పరిస్థితులనుంచి వెనక్కి వెళ్ళడం అంటే అర్థం ఏమిటి, మనం ఎందువల్ల అట్లా వెనక్కి వెళ్ళడం జరుగుతోంది, అని మనం ఆలోచించుకోవలసిన అవసరం వున్నది.

రైతాంగాన్ని కలగూరగంపమాదిరిగా చేశారని నా అభిప్రాయం. ఈనాడు భూస్వాములకు స్వంతంగా వ్యవసాయం చేసుకునేందుకు అవకాశం లేకపోతోంది. ఒకవేళ చేలు పంటమీద వున్నట్లయితే ఆ పంట ముగిసినతరువాత వచ్చేసంవత్సరం కౌలుదారు భూమి ఖాళీచేయాలని అప్పటినుంచైనా భూస్వామి స్వంతంగా

వ్యవసాయం చేసుకొనేందుకు అవకాశం కల్పించాలి. 5 standard acres ప్రతివారికి స్వంత సాగు చేసుకొనుటకు అవకాశం యివ్వాలి. 2 ఎకరాలనుంచి 200 ఎకరాల వరకు భూమి వున్నవారందరికి భూస్వామి యను పేరుపెట్టి పెద్ద రైతులను రక్షించడానికి చేసిన పథకం తప్ప మరొకటి కాదు. దీనిని limit చేయుటకు ప్రభుత్వం ప్రయత్నించకపోతే యిది వందలాది ఎకరముల భూములుగల పెద్ద భూస్వాములను రక్షించుటకు చేసిన పని అవుతుంది. కౌలు పరిమితిని నిర్ణయం చేయుట గురించి అనేక రిపోర్టులు మనముందు ఉన్నాయి. ఈనాటి బిల్లులో కౌలుదారుగా వున్నవారికి మాత్రం 3 సం॥లు కాలం అని నిర్ణయించారు. దానికి కారణ మేమిటో వివరంగా చెప్పలేదు. అసలు కారణమేమీ లేదు. కాబట్టే వ్రాయలేదు. ఇది సరైన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టులో 10 సం॥ల వరకు వుండాలని, భూమిని కౌలుదారు బాగుచేయడానికి, భూసారమతను కాపాడుటకు కౌలుదారుకు భూమిమీద నమ్మకం కలగాలని చెపుతూ వారుకూడా 6 సం॥లు కాలపరిమితిని recommend చేశారు. ఈ బిల్లు వచ్చినతరువాత కౌలుకు యిచ్చిన భూములకు 6 సం॥ల పద్ధతి కాకుండా ఈనాడు కౌలుదారుగా వున్నవారికి గాని, లేక రేపటినుంచి కౌలుకు తీసుకొన్న వారికి గాని 10 సం॥ల కాలపరిమితి ఉండాలని నిర్దిష్టం చేయాలి.

1953 లో మద్రాసు రాష్ట్రంలో Tanjore Tenancy Act తీసుకు వచ్చినపుడు ముందు ఒక జిల్లాలో ప్రవేశపెట్టి చూద్దాము, Protection Bill వచ్చిన తరువాత భారతదేశమంతా పెద్ద ఎత్తున సాగించవచ్చునని రాజగోపాలాచారి గారు ప్రకటించారు.

ఇది ఆంధ్ర రాష్ట్రానికికూడా వర్తిస్తుందనే అభిప్రాయంతో అనేకమంది భూస్వాములు చిన్నచిన్న కౌలుదారులను తొలగించి స్వంత సేద్యం పెట్టడం జరిగింది. అందువల్ల 53 వ సంవత్సరం వరకు ఎప్పుడూ కౌలుకు యిస్తూ అప్పుడు స్వంత సేద్యం ప్రారంభించిన భూస్వాములనుండి భూములను తీసుకొని తిరిగి కౌలుదార్లను తీసుకువచ్చి ఆ భూమిలో ప్రవేశపెట్టి కౌలురేటు ప్రకారం కౌలుదారులకు యిప్పించాలని నా అభిప్రాయం. ఆ restrospective effect తీసుకు రాకపోయినట్లయితే ఈ బిల్లు ఎవ్వరికీ ఉపకరించదు. బిల్లును తీసుకువస్తారనే ఉద్దేశ్యంతో కౌలుదార్లను తొలగించడం మాత్రమే జరుగుతుంది. అందువల్ల restrospective effect కలిగేటట్లు, ఆ కౌలుదారులను భూములలో తప్పకుండా ప్రవేశపెట్టాలని కోరుతూ ఇంతటితో ముగిస్తున్నాను.

[23rd August 1956

SRI V. KURMAYYA:— అధ్యక్షా, ఈ Andhra Tenancy Bill ప్రభుత్వం తీసుకురావడం చాల హర్షనీయమే. అంతేకాకుండా ఈ Bill తీసుకురాక పూర్వము ప్రభుత్వము అన్ని విషయాలు కూడా Cabinet లో ఆలోచించి అందరు కూడా ఒప్పుకున్నతర్వాతనే దీనిని బిల్లురూపంగా మన అందరిఎదుట తీసుకురావడం జరిగిందనే విషయం అందరు నమ్మదగినటువంటిదే. ఈ బిల్లు చాల ప్రాముఖ్యము వహిస్తుంది. ఎందుచేతనంటె కాంగ్రెసు గత 30 సంవత్సరముల నుంచి కలలు గన్నటువంటి రాజ్యాన్ని అనగా Secular State ను స్థాపించడం అనే విషయంలో రైతుకు రక్షణకల్పిస్తామని పదేపదే తీర్మానాలద్వారా, public ఉపన్యాసాలద్వారా చేశారు. ముఖ్యంగా మేము కాంగ్రెసులో ప్రవేశించడం కాంగ్రెసునే అంటిపెట్టు కొని ఉండడం కాంగ్రెసుద్వారా ఈ రైతుకూలి లోకానికి సేవచేస్తూ వాళ్లందరికి తగినటువంటి భోజనవసతి, బట్ట కలుగజేయ గలుగుతామనే భావంతోనే. కాంగ్రెసులో ఉన్నాము. కాని ఈ రోజున ఈ బిల్లునుగురించి Select Committee చేసిన సిఫార్సులనుబట్టి చూస్తే ఆ ఆశయాలన్నీ వట్టి కలలేమో అనుకొంటున్నాను. మహాత్మ గాంధీగారు "Tiller of the soil should be made the owner of the soil" అని అనేకసార్లు చెప్పారు. అయితే మన ఆంధ్ర ప్రభుత్వము ఈ Land Reforms Committee ఏర్పాటు చేసినతరువాత అందులో ఒక ప్రాముఖ్యమైనటువంటి సభ్యుడు ఈ విధంగా చెప్పాడు. "భూమి దున్నేవాడు ఎవరు? దున్నపోతు దున్నుతుంది, ఎద్దు దున్నుతుంది. కాని మనుష్యులు దున్నుతారా? కాబట్టి ఎద్దుకు, దున్నకు భూమిని ఇస్తారా?" అని ఆయన remark చేశాడు. ఇలాంటివారిని కమిటీలో వేస్తున్నారని చెప్పడానికి ఈ విషయం చెపుతున్నాను. రాఘవేంద్రరావు కమిటీ, సుబ్రహ్మణ్యం కమిటీ, High Command వారు appoint చేసిన Agrarian Reforms Committee ఇవన్నీ కూడా వేశారు. కాని ఇవన్నీకూడా అనవసరమని చెపుతున్నాను. ప్రతి రైతుకు, ప్రతి ప్రజకు, ప్రతి సేవకునికి కూడా గ్రామాలలో ఏమి జరుగుతుందో తెలుస్తుంది. అయితే ఈ కమిటీ reports ఎందుకు తెప్పించుకొంటున్నారు అంటే ఎదో ఒక విధంగా వారి interests ను రక్షించికోడానికే చేస్తున్నారు గాని నిజమైన reforms దేశంలో తీసుకురావడానికి చేయడంలేదు. నేను గత 20 సంవత్సరాలనుంచి ఈ Assembly లో అయితేనేమి బయట అయితేనేమి ఈ విషయం గురించి చెబుతూనే ఉన్నాను. ముఖ్యంగా గోపాలరెడ్డిగారితో చెబుతున్నాను. మీరు ఏదైన కమిటీ వేసినపుడు దాని వలన ఎవరు affect అవుతారో ఎవరికి లాభంచేయడానికి ఏర్పాటుచేస్తున్నారో అటువంటి సభ్యులను half to half వేసి impartial గా ఉండే ఒక Judge ని వేసినట్లయితే

ఆ committee report సక్రమంగా ప్రజానుకూలంగా, ప్రజానురంజకంగా ప్రజలకు సేవచేసే ఉద్దేశ్యంతో వస్తుంది. కాని ఎవరో landlords ను ఆ committees లో వేసి land reforms తీసుకొని వస్తామంటే అది land reforms రాకుండా చేయడానికే ఉపయోగపడుతుందని చెప్పుతున్నాను. నిజమైనటువంటి land reforms తీసుకురావడానికిగాని లేకపోతే రైతు, landlord యొక్క relation తీసుకు రావడానికిగాని committees ను వేసినట్లయితే అన్ని classes కు చెందినటువంటివాళ్లను వేయాలి. ఈ విషయంలోనే నేను మొట్టమొదటనుంచి ప్రభుత్వంతోటి differ అవుతూఉన్నాను Democracy అని చెప్తున్నారు. నిజమే, కాని Democracy లో ఉన్నప్పుడు ఒక Select Committee లో ఎటువంటివారిని వేయాలి? మేము opposition కొరకు చెప్పడంలేదు. వ్యవసాయ కూలీలకు రైతు లోకానికి సంబంధించి నటువంటివాళ్లను హృదయపూర్వకంగా మేము చెప్పుతున్నాము. మేము ఈవిషయాన్ని Select Committee లో ఉన్నవారికి కూడా appeal చేసినాము. అయితే వాళ్ళు మా మాటలు ఎందుకువింటారు. వాళ్ల pocket, వాళ్ల ఆస్తులు touch అవుతున్నప్పుడు ఏదో రైతుకు ఇవ్వడానికి వారికి ఇష్టంలేదు. అటువంటివారినివేస్తున్నారన్నమాట ఈ committees లో. కాంగ్రెసుఎప్పటినుంచో కలలు కంటున్నటువంటి ఈ రైతుకు landlords కు మధ్యనఉండవలసిన సంబంధం ఏమిలేదని చెప్పుతున్నాను. దీనిని Tenancy Bill అనేదానికంటే Protection of the Land Lords Bill అంటే చాల బాగుంటుందని చెప్పుతున్నాను. సెలక్టు కమిటీలో కూడా చెప్పాను. బైటకూడా చెప్పాను. ఇక్కడ కూడా చెప్పుతున్నాను. ఎందుచేత నంటే Land Reforms కమిటీ వచ్చినపుడు దానిలో ఏవిధంగా ఈ భూస్వాముల హక్కులను కట్టుదిట్టం చేసుకోవాలో, ఆ ఏర్పాట్లన్నికూడా ఆ కమిటీలో చాల గట్టిగా వ్రాయబడి ఉన్నాయి. అయితే కమిటీలు వేయకుండా ఉంటే ఎట్లా అని ప్రభుత్వం అనవచ్చు. కమిటీలు వేయవలసినదే. అయితే కమిటీలు వేసినపుడు effect అయ్యేటటువంటి class లేకపోతే లాభంపొందేటటువంటి class వీరిద్దరికి కూడా representation ఉండాలి. ప్రభుత్వంలోఉన్న మంత్రులుకూడా త్యాగముచేసినవారే, అందరుకూడా స్వరాజ్యసంపాదనకొరకు పాటుపడినవారే. వారు కూడా పెద్ద భూస్వాములుగాని, భాగ్యవంతులుగాని కారు. అటువంటప్పుడు ఇటువంటి బిల్లు ఎందుకు తెచ్చారా అని నాకు చాల ఆశ్చర్యంగా ఉన్నది. అయితే ఇది Land Lord's Government కాదని నేను గట్టిగాచెబుతున్నాను. కాని Land Lords తో influence చేయబడినటువంటి Government అని మాత్రం స్పష్టంచేస్తున్నాను. ఈ మాట నేను cent percent కాంగ్రెసు వాడుగా feel అయి చెప్పుతున్నాను.

Sri V. Kurmayya] [23rd August 1956

కాబట్టి ఇటువంటి బిల్లులుతెచ్చి కాంగ్రెసుకు ప్రభుత్వానికీ అవమానం కూడా కలుగచేస్తారని నేను feel అవుతున్నాను. ఎందుకంటె కాంగ్రెసు కలలు గన్నటువంటి ఈ landlords, tenants కు సంబంధం అనేది ఇందులో ఎక్కడాకూడా లేదు. కాని ఒక్క విషయం గురించి మాత్రం నేను చాల సంతోషిస్తున్నాను. నేను 25 సంవత్సరాలనుంచి Agricultural Labour లో Association కు President గా ఉన్నాను. అప్పటినుంచి కూడా రైతు అంటే ఎవరో, landlord అంటే ఎవరో, వ్యవసాయకూలి అంటే ఎవరో, అనే విషయం గురించి రంగాగారితోటి ఇంకా ఇతర నాయకులతోటి ఎప్పుడూ వాదోపవాదాలు వస్తూ ఉండేవి. అప్పుడు రంగా గారుగాని, మన నాయకులుగాని landlord ను రైతు అనేవారు. కాని నేను వాళ్లను landlords అనేవాడను. ఈ విషయంలో ఇప్పుడు ఒక reform మాత్రం వచ్చినందుకు చాల సంతోషిస్తున్నాను. Land-lord and tenant అనేది ప్రభుత్వం ఇప్పుడు స్పష్టం చేసింది. అయితే పూర్వం మేమంతాకూడా ఈ landlords రైతులనే వాళ్లం. ఇప్పుడు వీళ్ళందరూ కూడా రైతులుకారు, వీళ్లందరు landlords. గట్టుమీద గొడుగు పట్టుకుకూర్చుని రైతు ఎవరో పండిస్తూ ఉంటే వానికి తిండి, గుడ్డ లేకుండా చేసి అనుభవించడానికి ఏర్పడినటువంటి వర్గమే ఈ landlords అని ఈ ప్రభుత్వం ఇప్పుడు ఒప్పుకొన్నది. కాబట్టి 20 సంవత్సరముల నుంచి కలలు గన్నటువంటి ఈమార్పును ప్రభుత్వం తీసుకొని వచ్చినందుకు నేనుమాత్రం అపరిమితంగా ఆనందిస్తున్నాను. Highcommand వారు Agrarian Reforms Committee వేసినపుడు కుమారప్పను Chairman గా వేసినారు. ఆయన ఆరితేరినటువంటి కాంగ్రెసు వాది. పెద్ద economist, త్యాగికూడా. అటువంటి కమిటీలో agricultural labour తరఫున ఎవ్వరులేరని అప్పుడు మంత్రిగా నేను ఒక D. O. వ్రాశాను. అప్పుడు మన అదృష్టవశాత్తు ఇక్కడనే ఉన్నటువంటి శ్రీ రాఘవులు ఆ కమిటీలో ఉన్నారు. ఆయన అనుభవంకూడా అందులో ఉంది. వారు కాంగ్రెసు సిద్ధాంతాల ప్రకారంగా ఒక report ను తయారుచేస్తే ఈ ప్రభుత్వాలు వచ్చినతరువాత దానిని shelf చేసి పారేశారు. ఎందుచేతనంటే నిజముగా త్యాగంచేసి నిజముగా స్వరాజ్యాన్ని సంపాదించి ప్రజలందరికి కూడా తిండి బట్ట కలుగజేసేటటువంటి వర్గము ముఖ్యంగా మంత్రివర్గంలో లేదు. ఇదంతాకూడా opportunity దృష్టితో ఉన్నవాడు ప్రవేశించడమువల్ల, డబ్బుగల వాళ్లు ఈ శాసనసభలో కాంగ్రెసు పార్టీలో చేరడంవల్ల ఇటువంటి చట్టాలు వచ్చి దేశానికి తీరని అపచారము కలుగజేస్తాయని చెపుతున్నాను. నా ఉద్దేశ్యంలో ఈ బిల్లు ఇప్పుడు అవసరంలేదు. కనుక దీనిని post-

pone చేయండి. ఆంధ్రప్రదేశ్‌లో ఆలోచించుకోవచ్చునని చెప్పాను. ఇప్పుడు ordinance ఒకటి వేశామే మరేమి చేసేది అంటున్నారు. Ordinance దేనికి వేశారు? భూస్వాముల హక్కుల రక్షించడానికి తొందరపడి ప్రభుత్వమువారు ఈ ordinance ను issue చేశారనుకొంటున్నాను. అయితే దీనిలో false prestige అనేది ఒకటి ఉన్నది. నిజమైన prestige అనేది ఉన్నట్లయితే ఎందువల్ల దీనిని postpone చేయకూడదు. Postpone చేసినట్లయితే ఏమీ నష్టంరాదు. ఈ false prestige అంతా కూడా పెట్టుకొని Assembly సమావేశమైన 6 వారాలలో ఈ చట్టం చేసుకోవలెనని చేస్తున్నారు. ఈ ordinance వచ్చినతరువాత గాని లేక చట్టము అమలులోకి వచ్చిన తరువాత గాని 3 సంవత్సరాల వరకు landlord resume చేసుకోకూడదని ఉన్నది. అంటే lease amounts యొక్క proportion ఈ దేశంలో ఆచారంలో ఉన్నదానికంటె చాల ఎక్కువగా పెట్టారు. నిజంగా పొగాకు లేకపోతే చెరకు మొదలైనటువంటివాటికి 3 వ వంతుకంటె ఎక్కువ ఇవ్వడంలేదు. దాదాపు average land లో 10 పుట్లు పండితే మహా ఇస్తే రెండు పుట్లు ఇస్తారేమో అంటే ¼ మాత్రం landlord కు వస్తుంది. అటువంటిది ఇక్కడ మనం 45% పెడుతున్నాము. అందుచేత ఈ కౌలుదార్లను సత్వరంగా వెళ్ళగొట్టాలనే intention పెట్టుకొని ఈ బిల్లును తెచ్చినట్లు నేను భావిస్తున్నాను. ఇంకొక విషయం ఏమిటంటే ఈ సంవత్సరంలో కౌలుకు అందరికి ఇచ్చిన తరువాత ఊడ్పులు ఊడ్చుకొన్న తరువాత పైరులు వేసుకొన్న తరువాత ఎకరాకు 100 రూపాయలు ఇచ్చి landlords ఈ lessees అందరిని వెళ్ళగొట్టేశారు. ఇది అందరికీ తెలిసిన విషయమే. ఇదేమీ రహస్యం కాదు. అయితే ఈ lease వల్ల భూస్వాములు మాత్రం affect కారు. ఎక్కడో పట్టణాలలో కాపురం చేసేవారు 2, 3 ఎకరాలు ఉన్నవారు కౌలుకు ఇస్తే అటువంటి కౌలుదార్లుమాత్రం ఉన్నారు. అసలైన పెద్ద భూస్వాముల దగ్గర ఉండే కౌలుదారు మాత్రం కాదు. Select Committee లో నేను ఒకవిషయం అడిగాను. Tenant కు భూమి ఇచ్చినట్లయితే చివర రెండు సంవత్సరాలలో భూమికి fertility లేకుండా చేస్తాడు. Manure వేయడు, భూమి పాడైపోతుంది. మళ్లీ మేము ఇంకొకరికి ఇవ్వడానికి manure చేయడానికి డబ్బు ఖర్చుపెట్టలేము అనే విధంగా రైతు చెపుతున్నాడని కనుక రైతు interest లోను landlord interest లోను కూడా manure కు అయ్యేటటువంటి ఖర్చులో మాత్రం సగము landlord భరించవలసిందని కోరాను. This is my humble request on behalf of tenant. దానికికూడా వారు ఒప్పుకోలేదు. ఇది ఆచారములో ఉన్నదని చెప్పాను. కాని కొంతమంది లేదని చెపు

Sri V. Kurmayya] [23rd August 1956

తారు, opinions differ. కాని రెండవ crop మాత్రం landlord కు ఇవ్వడమనేది లేదు. అదికూడా కనీసము తీసివేసినట్లయితే తుదకు 50, 45, 2౦½ అనేదానిని నేను మనస్ఫూర్తిగా ఒప్పుకొంటానని చెప్పాను. కాని దానిని కూడా చేయలేదు. నేనెందుకు చెపుతున్నానంటే ఆ Select Committee లో ఉన్నటువంటి వాళ్ళందరు కూడా అక్కడ భూమికి సంబంధించినవారే గాని, వ్యవసాయము చేసేటటువంటివారు గాని లేకపోతే కౌలు భూములు చేసేటటువంటివారుకూడా లేరు. అటువంటివారు లేకపోవడంచేత ఇటువంటి చట్టాలువచ్చాయి. జమీందారీ రద్దు బిల్లు వచ్చినపుడు Planning Minister గారు ముఖ్యమంత్రి అయినటువంటి గోపాలరెడ్డిగారు ఆబిల్లువల్ల intermediaries గా ఉండే దళారీలు బాగుపడతారుగాని అసలు భూమి దున్నేవాడు బాగుపడడు అని ఒకరు అన్నారు. ఇది ఒక step forward అని అనుకొన్నాము. భూమి అంతా గోపాలునిదే. అంటే దేవుడుకి చెందినదే. కాబట్టి నేను సక్రమమైన చట్టాలు తీసుకువస్తానని ఆ రోజున 8 సంవత్సరాల క్రితం చెప్పారు. నేను అదికూడా mention చేశాను, వారు కూడా విని ఊరుకొన్నారు.

అందుచేత ఈ Tenancy Bill చాలా ప్రాముఖ్యాన్ని వహించింది. ముఖ్యముగా కాంగ్రెస్ ప్రభుత్వంలో జమీందారి వచ్చినతరువాత, ప్రథమంగా రైతుకు భూస్వామికి ఒక సంబంధాన్ని కలుగజేయడానికి ఈ చట్టము తెచ్చాము. ఈ చట్టము తీసుకురావడంలో ఉద్దేశం, to help the tenant అని మన ముఖ్యమంత్రి గారు కూడ కమిటీలో చెప్పారు. To help the tenant అని మళ్ళీ ఇక్కడ మా అభిప్రాయాలు అడగడమెందుకని అంటున్నాను. వారు అక్కడ Cabinet కు Chairman గా ఉండి వారే ఇదంతా చేసిఉండి నట్లయితే ఈ కష్టాలువచ్చి ఉండేవికాదు. ఈ బిల్లు పార్టీలో కూడ discuss చేశారు. అప్పుడు పార్టీలో కూడ కొద్దిమందే వచ్చారు. 140 మంది పైకి, ఏ 20, 30 మంది మాత్రమే వచ్చి discuss చేసి ఇది చేశారంటే ఇది democracy అవునా అనేటటువంటి Conscious objection నాకు ఉన్నది. ఈ విషయంలో ఏమిచేయాలని, ఏమి discuss చేయబోతున్నామని నేను అడుగుతున్నాను. ఇది మనదేశంలో నూటికి 90 మందిగా ఉన్న tenants, వ్యవసాయ కూలీలకు సంబంధించిన విషయము. అటువంటప్పుడు, ఈ 90 percent ఉన్న వారికొరకు కాకుంటే ఏ 3 percent 4 percent 10 percent ఉన్నటువంటివాళ్ళకొరకు, at the cost of 90 percent చేస్తున్నారంటే ఇది న్యాయం కాదు. ఇది ప్రజాస్వామికములో ఉండవలసిన లక్ష్యముకాదు, కాబట్టి దీనిని

23rd August 1956] [Sri V. Kurmayya

మళ్ళీ తీవ్రంగా ఆలోచించి అందరియొక్క opinion కొరకు పంపడం మంచిదని తెలియచేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందులకు అధ్యక్షులకు నా కృతజ్ఞత తెలియ జేస్తున్నాను.

SRI RAJA V. V. KRISHNAMRAJU BAHADUR :— అధ్యక్షా, ప్రస్తుతము గవర్నమెంటువారిచే ప్రవేశపెట్టబడిన ఈ రైతురక్షణ బిల్లు అనేది ఈరోజు ఇక్కడచర్చిస్తున్నామంటే అది కాంగ్రెసువారు అనుసరిస్తున్న fundamental rights సిద్ధాంతం ప్రకారమేనని చెప్పవలసి యున్నది. కౌలుదార్లకు ఆర్థిక స్తోమత కలుగజేయడమే ఈ బిల్లుయొక్క ఉద్దేశముగాని రైతును ఏవిధంగాను అధ్వాన్నస్థితిలో పెట్టే ఉద్దేశం కాదు. భారతదేశము యొక్క వ్యవసాయక రంగంలో గత చరిత్రలో, కౌలుదారు, భూస్వామి మంచి సంబంధ బాంధవ్యాలు కలిగి స్వంత కుటుంబములాగా ఉండినారు. ఆ కారణంగానే వందలాది కుటుంబాలను అనేక రీతులుగా పోషిస్తూ వారిరువురు ఎంతో ఇష్టాగోష్ఠిగా ఉంటూ ఉండినది చరిత్రాత్మకమైన విషయమని వేరే చెప్పనక్కరలేదు. అట్టి పరిస్థితులలో ఈరోజున సీలింగు ఏదో రాబోతున్నది. సుబ్బారావు కమిటీ వచ్చింది కదా అనే భయముతో రైతులను వొత్తిడిచేసి తప్పిస్తారేమో ననే అభిప్రాయముతో గవర్నమెంటువారు రైతుయొక్క మంచి చెడ్డలు ఆలోచించి ordinance ఒకటి pass చేసిన కారణంగానే ఈరోజు ఈ బిల్లు మనముందు పెట్టడం జరిగింది. ప్రభుత్వము వారు ఎంతో జాగ్రత్తగా యోచించుకొని రైతుయొక్క శ్రేయస్సును కోరే ఈ విధంగా చేశారనే విషయాన్ని సభ్యులు గుర్తించాలని తమద్వారా మనవి చేస్తున్నాను. రెండవది, ఈబిల్లు ద్వారా, కౌలుదార్లకు ఎన్నో కష్టనష్టాలు కలిగి, వారు కనిన కలలు అన్నికూడ నిరాశలయి పోయాయని అనేకమంది సభ్యులు ముచ్చటించారు. అది కేవలం వారికి అనువైన పద్ధతిలో చెప్పారని నేను మనవి చేస్తున్నాను. ఎందుచేతనంటే, ఇదివరకు సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టు ప్రకారంగా చూచినప్పటికి కూడా, 52 వ page లో ఏమి చెప్పబడిందంటే "Paddy and the good source of irrigation is 55 percent, రెండవ రకము 50 percent, ordinary dry lands కు 50 percent" అని ఉన్నది. అంతేకాకుండా రైతు తన స్వయంకృషి వల్ల నీరు సరఫరా చేసుకొనేటటువంటి dry lands లో మాత్రం 33⅓ percent వేసిఉన్నారు. ఆ సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టులో, అంతేకాకుండా ఇదివరకు మనకు composite state లో Chief Minister గా చేసినటువంటి ఒమండూరు రామస్వామి రెడ్డిగారు ఇచ్చినరిపోర్టు ప్రకారం చూస్తే (22 వ పేజీ, 8 వ statement లో) విశాఖపట్టణం జిల్లాలో కౌలు

లకు 41·4% న్నా, పశ్చిమ గోదావరి జిల్లాలో 41·1 percent మాత్రమే కౌలుదారుకు వస్తున్నదని తెలుస్తున్నది. అటువంటి పరిస్థితులలో ఈ కౌలుదారుకు 50 percent ఈ బిల్లు ద్వారా చేకూర్చారు అంటె దానికి ఎంతో హర్షాన్ని వెలిబుచ్చుటకుబదులు, దానికి అనేక comments చేస్తున్నారంటె, వారు రైతుగా గాని, లేక రైతుకు ఇచ్చే భూస్వామిగా గాని ఉండి అనుభవసిద్ధమైన పరిస్థితి లేనికారణంగానే ఆ విధంగా మాట్లాడుతున్నారని మాత్రము చెప్పుతున్నాను. తరువాత ఈ బిల్లు ద్వారా రైతులు ఆరు సంవత్సరాలు చక్కగా తన కౌలును సాగించుకొనే పరిస్థితి కలుగజేసినప్పటికిని, దీనిని చాలామంది ఆమోదించలేదంటె మాత్రము అది చాలా విచారించవలసి యున్నది. కాని ఈ రోజు నా ముందు మాట్లాడిన ప్రతిపక్షసభ్యుల యొక్క ఆశయాల ప్రకారంగా, వారు చేసిన సూచనలు ఏమాత్రం అమలులో పెట్టినప్పటికికూడాను, అది రైతు భక్షణ బిల్లు అవుతుందేగాని రైతు రక్షణబిల్లు కాదని మాత్రము వారికి హెచ్చరిక చేస్తున్నాను. ఎందువల్లనంటె, రైతుకు భూస్వామికి ఉండే అవినాభావ సంబంధంతోటి, వారు ఎప్పుడూ ఇష్టాగోష్టిగా ఉండాలనేది ప్రభుత్వమువారు ఇప్పుడు ప్రతిపాదించిన ఈ బిల్లు యొక్క ఉద్దేశము. అంతేకాని ప్రతిపక్ష సభ్యులు చెప్పే పద్ధతిలో చేస్తే మాత్రం, ఆరు సంవత్సరముల అనంతరం, ఈ కౌలుదార్లంతా కూడ ఏ రూపములోను అవకాశం లేని పరిస్థితులలో, అధ్వాన్న స్థితిలో పడిపోతారని చెప్పకతప్పదు. ఏదో ఒకవిధంగా కౌలుదార్ల రక్షణకోసం చెప్పుతున్నామని చెప్పుతున్నారే గాని అనుభవసిద్ధంగా చూచినట్లయితే, వారు చెప్పింది అమలులో పెట్టినయెడల ఆరు సంవత్సరముల అనంతరం కౌలుదార్లు ఈ లోకములో అగుపించరని గుర్తించవలసిందిగా ప్రతిపక్ష సభ్యులకు తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఎందుచేతనంటె రైతు, భూస్వామి అవినాభావ సంబంధంతోటి ఇష్టాగోష్టిగా చేసుకొంటూఉండడం చేతనే ఈ వ్యవసాయాన్ని సక్రమంగా చిరకాలము సాగించవచ్చునని, తద్రూపేణ కౌలుదార్లకు ఆర్థిక స్తోమత చేకూరుననే ఉద్దేశంతోనే, ప్రభుత్వంవారు మంచిచెడ్డలన్నీ యోచించుకొని, భూత, భవిష్యద్వర్తమానములంతా తెలుసుకొని, ఈ స్థాయిలో ఈ బిల్లు చేయాలని చేశారు. అంతేగాని ఏదో ఆవేశపూరితంగా, లేక ఏదో విధంగా భూస్వామిని ఉద్ధృతం చేసే ఉద్దేశంతో చేశారు అనడం చాలా శోచనీయమైన విషయము. ఇంతకుముందు కూర్మయ్యగారు మాట్లాడుతూ నూటికి 90 మంది కౌలుదార్లు ఉన్నారని చెప్పారు. అది పొరపాటని చెప్పుతున్నాను. ఇప్పుడు రెండు ఎకరాలకు తక్కువగా భూమి ఉన్నవారు నూటికి 51 మంది, రెండు ఎకరాలమంచి అయిదు ఎకరాల వరకు భూమి ఉన్నవారు 31 మంది,

5 నుంచి 10 ఎకరాల వరకు భూమి ఉన్నవారు 7 మంది. 10 ఎకరాలపై ఉన్నవారు 11 మంది మాత్రమే ఉన్నారని వారికి తెలియచేస్తున్నాను. అంతే కాకుండా భూస్వాముల గురించి పదేపదే హెచ్చరిక చేయడం చాలా శోచనీయమైన విషయం. ఎందుచేతనంటె, ఆంధ్రరాష్ట్రములో వెయ్యిరూపాయలు, అంతకు మించి పన్ను కట్టేవాళ్లు single pattadars 37 మంది మాత్రమే ఉన్నారు. Joint pattadars 39 మంది మాత్రమే ఉన్నారు అనేది ఈ సభముందు ఇదివరకే వచ్చింది. అట్టిపరిస్థితులలో భూస్వాములు, భూస్వాములు అని వారిని గురించి అట్టే చెప్పడం మాత్రం సమంజసంగా లేదని రైతు యొక్క క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొనే, మంచిచెడ్డలన్నీ జాగ్రత్తగా యోచించుకొనే ప్రభుత్వము ఈ బిల్లు ప్రవేశపెట్టారని తెలుసుకొంటె మంచిదని మనవి చేస్తున్నాను. ప్రతిపక్ష సభ్యులు చెప్పే సూచనలు అమలు జరిపినప్పటికినీ, ఆరు సంవత్సరముల తరువాత రైతు అధోగతికి పడిపోతాడని చెప్పుతున్నాను. రైతు, భూస్వామి ఇష్టాగోష్టిగా ఉండి, వారి సంబంధాలు తెగగొట్టకుండా ఉంచేనే, రైతు బాగుంటాడు, వారి కుటుంబాలు బ్రతుకగలవు. ఎందుచేతనంటె నూటికి 14 మంది మాత్రమే ప్రత్యేకంగా కౌలుదార్లు ఉన్నారని చెప్పుతున్నాను. ఆ కుటుంబాల రక్షణ కోసమే, వారి శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొనే ఈ బిల్లు పెట్టారు గాని, రైతుల భక్షణకోసం కాదని మనవి చేస్తున్నాను. కూర్మయ్యగారు చెప్పినా, మరొకరు చెప్పినా, వారి సూచనలు ఏమాత్రము ఈ బిల్లులో పెట్టినా, అది రైతుల భక్షణే అవుతుంది గాని, వారి రక్షణ కాదని మరొకసారి తెలియజేస్తున్నాను. వారి ఉపన్యాసాలు ఏదో పత్రికలలో పడుతుందని వారు లేనిపోనిదంతా చెప్పుతున్నారేగాని అవి అనుభవసిద్ధంగా లేవని చెప్పుతూ, దీనిమీద ఇంకేమి చర్చించకుండా అందరు సంతోషపూర్వకంగా దీనిని ఆమోదించవలెనని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

SRI P. SREERAMULU :— అధ్యక్షా, ఈ కౌలుదారీ రక్షణబిల్లును తీసుకురావడంలో, దీనియొక్క అవసరాన్ని ఏఇతర రాజకీయ పక్షాలు గుర్తించినా వానికన్నా తక్కువ ఏమాత్రము కాంగ్రెసు పక్షము గుర్తించలేదని మనవిచేస్తున్నాను. కాంగ్రెసు పక్షముగాని కాంగ్రెసు ప్రభుత్వాలు గాని కౌలుదార్ల రక్షణ చట్టాలు అమలులోకి తీసుకురావలెనని, భూమిని సేద్యంచేసేటటువంటివారికి తగిన రక్షణలు వెంటనే కల్పించడం చాలా అవసరమని ఎన్నాళ్లనుంచో ఆందోళన పడడమే కాకుండా, చాలా ప్రచారం కూడా చేస్తూ వచ్చారు. దానికి అనుగుణంగానే మన గోపాలరెడ్డిగారి నాయకత్వాన నడుస్తున్నటువంటి ఈ ప్రభుత్వము

Sri P. Sreeramulu] [23rd August 1956

అందరు కూడా హర్షామోదాలు వెలిబుచ్చినటువంటి విషయం కూడ అందరికి తెలుసును. అయితే ఎక్కడ తగాదా వస్తున్నదంటే, భూమి ఉన్నటువంటివారిని భూస్వామి అని పిలువడంలో మాత్రం వస్తున్నది. Landlord అనేదానికి తెలుగులో భూస్వామి అనగానే ప్రతి వారికి ఈర్ష్యా, ద్వేషము కలగడానికి అవకాశాలు వస్తున్నాయి. భూస్వామి అనే దానికన్నా భూకామందుఅంటే భూమికలవాడిపైన ఉన్న ఈ ద్వేషము, అసూయ తగ్గుతుందేమోనని నా యొక్క వ్యక్తిగతమైన అభిప్రాయము. నిజంగా ఆలోచించండి. మన చంద్రా రాజేశ్వరరావుగారు గజపతిరాజుగారు లాంటి భూస్వాములు మనకు ఎంతమంది ఉన్నారు? అలాంటి వారు మనకు చాలా తక్కువ మంది ఉన్నారు. మంత్రివర్గములో ఉన్న గోపాలరెడ్డి, చంద్రమౌళి, కళా వెంకట్రావుగార్ల వంటి సామాన్య రైతులుకూడ రాష్ట్రములో చాలా తక్కువ మంది ఉన్నారు. అట్లాంటి యీవన్మంది రైతుల భూములు సేద్యముచేసే రైతుల హక్కులకు రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యము అందరము అంగీకరించవలసిందే. తరతరాలనుంచి సేద్యముచేసే రైతుల జీవనానికి కష్టాలురాకుండా, ఎలాంటి అనుమానములు కలిగించకుండా వారందరికీ ఒక రకమైన విశాలస్థాయి కలిగించ వలసిన అవసరము ఉన్నది. సేద్యముచేసే రైతులుకూడ ఎన్నో ఏండ్లనుంచి తర తరాలుగా సేద్యము చేస్తూ జీవనముగడుపుకుంటున్నవారు. వారి హక్కులుకూడా భూస్వాములు, భూఖామందులు అయినవారు కూడ గుర్తించి కాపాడాలి. ఆ బాధ్యత వహించవలసినది, భూఖామందులు. అవి నిలిపే బాధ్యత ప్రభుత్వముమీద ఉన్నది. వానిని నిలిపే బాధ్యత భూఖామందులకూ, సేద్యముచేసే రైతులకునూ సన్నిహిత సంబంధభావములు ఉండేటట్లుకూడ ఇరువైపులవారుకూడ పెంపొందింప చేసుకోవాల్సిన అవసరమున్నది. ఈనాడు భూములున్నవారు గ్రామాలలో ఎంతోమంది నివాసంగా ఉంటున్నారు. కాని ఎకరము, రెండు ఎకరాలు, అయిదు, పది ఎకరాలు యీ విధముగా కొద్ది కొద్దిగా భూమి వున్నవారు గ్రామాలు విడిచి, ఉద్యోగాలలో గ్రామాంతరములలో వుంటున్నవారుగలరు. అలాంటివారు వితంతువులుగాని, మైనర్లుగాని భూమిని స్వయంగా అజ్మాయిషీ చేసుకోలేనివారు గ్రామాలలో ఉంటున్నారు. పరాయి ప్రదేశాలలో కూడా ఉన్నారు. ఇలాంటివారి భూములనన్నీ సేద్యము చేసే రైతుల చేతులలోపెట్టి, వారు యిచ్చే మక్తాలవల్ల జీవిస్తున్నవారు ఎంతోమంది ఉన్నారు. కొద్ది భూ వసతి గల వితంతువులు, లాయర్లు, గుమాస్తాలు, డాక్టర్లు, యీ విధముగా అనేక రకాలుగా వివిధ వృత్తులలో అన్నిచిన్నరైతులు గ్రామాలు విడిచిపెట్టి, భూములు

సేద్యము చేసే రైతుల చేతులలో తమ భూమినిపెట్టి వాటినుండివచ్చు మక్తాలను అనుభవిస్తున్నారు. ఈ బిల్లు ప్రకారము చూస్తే, యిలాంటి చిన్న భూఖామందులు ఈ విధానంవల్ల, ఎన్నో యిబ్బందులకు గురికావల్సి ఉంటుంది. కాబట్టి యీ బిల్లు నుండి అలాంటి చిన్నచిన్న భూఖామందుల భూములను వర్తింపుచేయక మినహాయింపు చేస్తే మంచిది. వారికి ఉంటున్న ఉద్యోగ బాధ్యతలవల్ల ఫసలీ ఆఖరులో క్రమమైన నోటీసు యివ్వాలి. రాబట్టుకొనే జాగ్రతలో నడచుకొంటానికి వీలులేక పోవచ్చు. అందువల్ల అలాంటి చిన్న చిన్న extents ను అంటే అయిదు ఎకరాల లోపు వారిని యీ బిల్లునుంచి మినహాయింపు చేస్తే సౌకర్యముగా ఉంటుంది. ఫసలీఆఖరు కాగానే ఎలాంటి వత్తిడిలేకుండగనే రైతులు భూములు భూఖామందులకు hand over చేయాలనేది చాలా ఉత్తమము. ఈ విధానము ప్రభుత్వపక్ష సభ్యులుకూడా ఆమోదించారు గనుక, దానికి తగిన సవరణ యీబిల్లులో తేవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మరొక విషయము చెప్పదలచాను. కౌలు పరిమితి ఆరు సంవత్సరములు అని పెట్టారు. ఆరు సంవత్సరాలు జరిగిన తరువాత భూఖామందుకు భూమిని స్వాధీనము చేసేటప్పుడు భూమిని నిర్వీర్యంగాచేసి hand over చేయకుండా, ప్రతి సంవత్సరము భూమిని బలపరుస్తూ భూమిని మంచిస్థితిలో ఉంచి hand over చేయాలి. అలాకాకుండా బ్రిటిషువారు మన దేశమును మనకు అప్పగించేటప్పుడు scorched - earth policy ని అవలంభించినట్లుగా, కౌలుదారుడుకూడ భూమిని దానియొక్క soil ను చెడగొట్టి hand over చేసేటట్లుగా కాకుండా, యీ బిల్లులోనే ఒక provision ఉండాలి. కౌలుదారుడు hand over చేసిన తరువాత యింకొక కౌలుదారుడు ఆ భూమిని సేద్యము చేయడానికి వీలుగా ఉండే పరిస్థితిలో భూమిని ఉంచాలి. ఇలాంటి రక్షణలకు యీ బిల్లులోనే ఒక provision ఏర్పాటు చేయాలని చెబుతూ, యింతటితో విరమిస్తున్నాను.

SRI B. SANKARAIAH :— అధ్యక్షా! మన దేశములోఉన్న వివిధ రాష్ట్రాలలో కౌలుదారీ విధానమును గురించిన చట్టాలు అనేకరకాలుగా వస్తున్నది. ఇప్పుడు ప్రభుత్వము మన రాష్ట్రానికిగూడ ఒక కౌలుదారీ రక్షణ చట్టములు తెచ్చి ప్రవేశబెట్టారు. ఇలాంటి బిల్లు, దీనిలోఉన్న విధానము మనదేశములో ఏరాష్ట్రములోనూ లేదని అనుకుంటున్నాను. ఇందులో చాలా లోపాలు ఉండబట్టే, యీ బిల్లు సరియైనది కాదని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ బిల్లును చూస్తే యిది కౌలుదారును రక్షించేదిగా కనబడడము లేదుకాని, భూస్వాములను,

Sri P. Sreeramulu] [23rd August 1956

వారియొక్క భూములమీద ఉన్న హక్కులను రక్షించే బిల్లుగా కనబడుతున్నది. ఈ బిల్లులో రక్షణ అనేమాటే లేకుండాచేశారు. ఈ బిల్లులో కౌలుదారీ రక్షణ అనేది పేరుకు కూడా లేదు. ఇది భూస్వాముల హక్కులను కాపాడుతున్నది. కాబట్టి ఈ బిల్లు కౌలుదారి రక్షణకు బదులు భూస్వాముల రక్షణకు వుపయోగ పడుతూ ఉంది.

మనము ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో ఉన్నప్పుడు కౌలుదార్ల రక్షణకు మొదట్లో ordinance ప్రకటించి, తరువాత బిల్లును తెచ్చారు. అందులో కేవలము కౌలుదార్లకే రక్షణ కాకుండా, Tenants కు, పన్నయాల్చుకు వ్యవసాయ కూలీలకు కూడ అవసరమైన రక్షణ ఇచ్చారు అంటే అందరకి కలిపితెచ్చారు. ఆ బిల్లుద్వారా మూడు నాలుగు సంవత్సరాలలో కౌలుదార్లకు, వ్యవసాయ కూలీలకు రక్షణ కల్పించారు. మనము యిప్పుడు 1956 వ సంవత్సరములోనే కేవలము ఏదో fair rent యీ బిల్లుద్వారా నిర్ణయిస్తున్నాము. ఈనాడుయీబిల్లు ద్వారా కౌలుదార్లకు, భూస్వాములకు అందరికీ కలిపి, యిరుపక్షములవారికి అనుకూలంగా రక్షణ కలుగజేస్తున్నాము, అని చెప్పడంలో ప్రయోజనములేదు, అదేమిసబబుగా లేదని చెప్పవలసి వస్తున్నది. ఇలాంటి చట్టము ఎందువల్ల తేవలసి వచ్చింది ? ఇప్పటివరకూ ఏ పార్టీవారు అయినా కాకపోతే, ప్రభుత్వము నడుపు తున్నటువంటి కాంగ్రెసు పార్టీవారు అయినా, కౌలుదార్లకు రక్షణ కలిగించాలి అని చెబుతూ వస్తున్నారా, లేకపోతే భూస్వాములకు రక్షణ కలిగించాలని చెబుతూ వస్తున్నారా ? ఈ విషయము కొంతసేపు ఆలోచించమని అంటున్నాను. కౌలు దార్లకు రక్షణ కావాలి అని చెబుతూ వచ్చారు. అలాంటప్పుడు భూస్వాములకు, వారి భూములమీద వారిహక్కులు పారంపర్యంగా హక్కులు ఉంటున్నప్పుడు, ఈ బిల్లుద్వారా వారికి ప్రత్యేకంగా రక్షణకలుగజేయటానికి అవసరము ఏమి వచ్చింది? ఈ బిల్లు ద్వారా యిరుపక్షాల వారికి రక్షణ కలుగజేస్తున్నామని చెబుతున్నారు. ఇద్దరికి గూడ సహాయపడేటట్లుగా తెచ్చామని అంటున్నారు. కౌలు రేట్లు నిర్ణ యించుతున్నామని అంటున్నారు. ఇవి న్యాయమైన రేట్లేనా ? ఇది కాకపోయినా, ప్రభుత్వము యీ బిల్లు ద్వారా fix చేస్తున్న రేట్లు చూస్తే, చాలా సందర్భాలు యిప్పుడు ఉంటున్న రేట్లే ఎక్కువ బాగా ఉన్నవని ఇటు ప్రతిపక్ష సభ్యులు కాకుండా అటు ప్రభుత్వపక్ష సభ్యులు కూడా అంగీకరిస్తున్నారు. ముఖ్యంగా మా నెల్లూరు జిల్లా ఉదాహరణగా తీసుకోండి. అనేక విషయాలలో, అనేకప్రదేశాలలో యీ బిల్లులో నిర్ణయిస్తున్న రేట్లకంటే యిప్పుడు యిస్తున్న రేట్లే అనుకూలంగా ఉన్నవని స్పష్టముగా కనబడుతున్నది. మా జిల్లాలో పెన్నార్ డెల్టా క్రింద సుమారు

రెండులక్షల ఎకరాలకు పైగా సాగు జరుగుచున్నది. ఈ రెండు లక్షల ఎకరాలలో catch crop లో భాగము యిస్తున్నారేమో విచారించండి. అలాంటి భాగము ఎక్కడా లేనేలేదు. అటువంటప్పుడు యీ బిల్లులో catch crop లో కూడా, అందులో ఏ కొంచెం కూడా కాదు, సగభాగము యివ్వాలి అంటున్నారు. ఇది కౌలుదార్లకు న్యాయము కలిగించేదేనా అని అడుగుతున్నాను. భూస్వామి అనిపించుకునేవాడు ఎవరైనా catch crop లో భాగము తీసుకుంటున్నాడేమో విచారించండి. ఎక్కడైనా ఉంటే, మంచితనముమీద ఏ ఒక్క పరసెంటో యిస్తే యివ్వవచ్చు. ఇవ్వాలని ఎక్కడా నిర్బంధములేదు. అటువంటిది ఏదైనా ఉంటే, అది వారిమధ్య ఉన్న మంచితనమున యిస్తే యిస్తూండవచ్చు. నిజానికి ఖర్చులు అన్నీ భరించుకుని, ఎంతో కష్టపడి, రాత్రింబగళ్లు కష్టించి పంట పండించి, భూస్వామికి భాగం అంద జేస్తున్నాడు. ఈ ఖర్చులన్నీ గిట్టింపజేసుకోటానికి ఆ కౌలుదారుడు పంటలో ఏ ఒక్కబస్తానో, రెండుబస్తాలో మిగిలితే, అవి అతని ఖర్చులకు సరిపోదుకాబట్టి, అతడు యీ catch crop మీద ఆధారపడి ఉంటాడు. అలాంటిది యీ catch crop లో 50% యివ్వాలని పెట్టితే, యిక యీ కౌలుదారునకు ఖర్చులు ఏవిధంగా గిట్టింపుచేసుకోగలడు? ఇంతకంటే వేరు అన్యాయము ఏమైనా ఉంటుందా? ఇలాంటి ఏర్పాటు, మా నెల్లూరుజిల్లాలో ఎక్కడైనా ఉన్నదేమో విచారించండి. మా జిల్లాలోకూడా commercial crops ఉన్నవి. పసుపు, తమలపాకులు, చెరుగడ్డ, యిలాంటివి అనేక రకాలైన crops వేసి పండిస్తున్నారు. ఎక్కడైనా సరే పంటలో నాల్గవవంతు; మహా అయితే మూడువంతుల కంటె జాస్తిగా యిచ్చేచోట్లు ఎక్కడైనా ఉన్నవేమో చెప్పండి? ఎకరానికి రెండువందలు, రెండువందల యాభై, మూడువందలు, యీమాదిరిగా డబ్బు రూపములో కౌలు రేట్లు ఉన్నవి. ఎకరము ఒకటికి 1200, 1300, 1400, 1500 వస్తుందని కౌలు తీసుకుంటే, commercial crops వేసేటప్పుడు అతనికి ఖర్చులకే 700, 800 రూపాయలదాకా అవుతాయి. ఇంత ఖర్చు చేసినప్పుడు, యిందులో సగభాగము అంటే, అతనికి జీవనము జరిగేదివిట్లా. అతను కుటుంబ పోషణానికి దేనిమీద ఆధారపడాలి? ఇందులో 45% యివ్వాలి అంటే, యిది న్యాయముకాదు. ఇంత హెచ్చు రేటు ప్రభుత్వము నిర్ణయించడము సబబేనా అని అడుగుతున్నాను. ఇలాంటి అన్యాయపు బిల్లును ప్రభుత్వం ఎందువల్ల తీసుకునిరావలసి వచ్చింది? ఇప్పటివరకూ కౌలుదారీ రక్షణకొరకు ఏర్పాటు చేసిన అన్ని రాష్ట్రాలలోనూ Select Committee వారు అందజేసిన రిపోర్టులు అన్నీ ప్రభుత్వం పరిశీలించారా అని అడుగుతున్నాను. ఈ విషయము మన ఒక్క

Sri P. Sreeramulu] [23rd August 1956

రాష్ట్రానికే సంబంధించినది కాదు. ఇతర రాష్ట్రాలలో ఏ విధమైన విధానము జరుగుతున్నదో గూడా పరిశీలించాలి. పరిశీలించి, మన రాష్ట్ర పరిస్థితుల కనుగుణ్యముగా కౌలుదార్లకు అన్యాయము జరగకుండా ఉండే విధానమును తేవాలి. ప్లానింగ కమిషను వారుకూడ కొన్ని సూచనలు చేశారు. ఆ సూచనలైనా అనుసరించి యీ బిల్లును తెచ్చారంటే, అదేమీ కనబడదు. ప్లానింగు కమిషనువారు యిచ్చిన సూచనలలో ఉన్న విధానము కూడ అప్పుడప్పుడు పరిస్థితులను బట్టి మారుతూఉంటాయని చెప్పారు. మారినవి అంటే, ఏ ఏ విషయాలు, ఎప్పుడెప్పుడు మారినవి ? పోనీ, ఆ మారినవరకైనా యీ బిల్లులో సమోదు చేసినారా ? ఈ విధమైన బిల్లునుతెస్తే, దీనివల్ల కౌలుదారుకు ఏ విధమైన రక్షణ, సహాయము చేకూరగలదు ? కౌలు కాలపరిమితి ఆరు సంవత్సరాలు అని నిర్ణయించిపెట్టామన్నారు. ఈ కాలపరిమితి ఇకముందు కౌలుకు తీసుకోబోయే వారికి గాని, పాతవారికి కాదట. ఇపుడున్న కౌలుభూములకు ఈ సంవత్సరంగాక రెండు సంవత్సరములే పరిమితి పెట్టేరు. అసలు కౌలు కాలపరిమితి ఆరుసంవత్సరాలని ఎందువల్ల నిర్ణయించవలసి వచ్చింది ? ఇప్పుడు ఉన్న కౌలుదార్ల సంగతి కాకుండా ముందు రాబోయేవాళ్ళ సంగతి యీ చట్టములో అవసరము ఏమి వచ్చింది ? ఈ హెచ్చు రేట్లవల్ల కౌలుదారుకు ఎంత నష్టమో సెలెక్టుకమిటీవారే కాదు, సభ్యులు ఎవరైనాగాని, మంత్రివర్గముకాని ఆలోచించారా ? ఇకముందు తీసుకొనేవారి కౌలు కాలపరిమితి ఆరు సంవత్సరాలేకాదు, వెయ్యి సంవత్సరాలు కానివ్వండి, రెండువేలసంవత్సరాలు కానివ్వండి, అది ఎంతైనా ఇపుడు సమస్య కాదుగదా ! ఇపుడున్న కౌలుదార్ల పరిమితి. ఆ కాలపరిమితి వారికే విడిచిపెట్టాలి. అయినను ఆరుసంవత్సరాలు కాదుగదా ! రెండు సంవత్సరాలు అని ఎందుకు పెట్టకూడదు ? యిది యిట్లుండ ప్రధానమైనలోపాలుఇంకాఉన్నవి. ఈ బిల్లులో భూస్వాములకు, చిన్నరైతులకు, భేదము ఏమైనా చూపించారా ? ఎక్కడైనా రెండు ఎకరాలు, మూడు ఎకరాలుఉన్న చిన్నరైతులు కౌలుకిచ్చియుంటే వారిదగ్గరనుంచి భూములు లాగుకొని వారు సాగుచేసుకొనటానికి వీలుకాకుండా, యీ బిల్లును తెచ్చారని స్పష్టముగా కనబడుతున్నది. వెయ్యి ఎకరాలు ఉన్నవారు కూడా 2 సం. తరువాత బలవంతముగా తీసుకోవచ్చునట. సెలెక్టు కమిటీలో కూడా భూస్వాములకే సహాయము జరిగేటట్లుగా సవరించారు. ఈ బిల్లులో కౌలుదారుకు రక్షణ కాకుండా భూస్వాములకే అన్నివిధాలా ఉపయోగించే విధముగా సెలెక్టు కమిటీద్వారా ప్రభుత్వము రిపోర్టు తయారుచేయించిదన్నమాట. ఎక్కడైనా ఒక ఎకరము, రెండు ఎకరాలుఉన్న చిన్నరైతులు ఎవరికైనా కౌలుకు యిచ్చుకుంటే,

అవి పెద్దభూస్వాముల చేతులలో ఉన్నచోట్ల, కూడా భూమిని పిడిచిపెట్టకుండా భూస్వాముల చేతులలోనే ఉండటానికి వీలుకలుగజేస్తున్నారు. భూస్వాములు పేదలకు కౌలుకిచ్చిన 2 సం. తరువాత పేదలను భూములనుండి వెళ్ళగొట్టి భూస్వాములు స్వాధీనం చేసుకోవడానికి చిన్న చిన్న భూభాగములు నష్టపడడము, కౌలుదార్లకు రక్షణ లేకపోవడము తప్ప మరొకటి కన్పించడములేదు. ఇది కౌలుదార్లకు రక్షణా, భూస్వాములకు రక్షణా, ఏదో చెప్పండి. Debt Relief Act వచ్చినప్పుడు ఏమిజరిగిందో మనకు తెలుసును. కొంతమంది భూస్వాములైనవారు, వడ్డీ - అసలు కలిపి అసలుక్రిందనే క్రొత్తగా నోట్లు వ్రాయించుకొని యిబ్బంది లేకుండానూ చేసుకున్నారు. కౌలుదారుకు భూమి surrender చేయటానికి దానికి ఒక provision ఏర్పాటు చేస్తున్నారు. కౌలు కాలపరిమితి తీరిపోకముందే కౌలుదారుకు భూమిని విడుదల చేయటానికి, ప్రత్యేకంగా provision కావలసి వుంటుందా? దానికి వేరే provision ఎందుకు? కౌలు తీరిపోగానే, hand over చేస్తాడుగదా, అందువల్ల సెలెక్టు కమిటీలో వారు చేసిన మార్పులుగాని, అసలు బిల్లులోని provision ను గాని చూస్తే, కౌలుదార్లకు ఏ విధంగాను రక్షణ అనేది యేమాత్రమూ కన్పించదు. ఇప్పుడు 1956 సంవత్సరం జరుగుచున్నది. ఈనాడు దేశములో పెద్దపెద్ద పరిశ్రమలు నిర్మించి ప్రజల యొక్క కొనుగోలు శక్తిని పెంచటానికి, ప్రజల ఆర్థికస్థితి బాగుచేయటానికి Tenancy Act ను తీసుకొని రమ్మని planning కమిటీవారు చెబుతూఉంటే, మేము అందరినీ సమానంగా చూస్తున్నామనిచెప్పడం, యింకా భూస్వాములకు ఎక్కువ కార్లు ఉండాలి, వారికే సౌకర్యాలు ఎక్కువగా కలుగజేయాలి, సామాన్య ప్రజలు, పేద ప్రజలు ఎట్లాగైనా పోనివ్వండి అనే మనస్తత్వంతో, ప్రభుత్వం యీలాంటి బిల్లులు తెచ్చి ప్రజలను ఘోషించేటట్లు చేయడం తప్ప మరొకటి కనబడడంలేదు. అంతేకాని ప్రజలలో నూటికి 95 మందికి కొనుగోలు శక్తి తగ్గిపోయింది. వీరందరికి ఆదాయము ఏ విధంగా అభివృద్ధి చేయటానికి ప్రయత్నిద్దాము, వీరందరికి కొనుగోలుశక్తి, అందరికి సమాన ఆదాయము వచ్చేది ఎట్లాఅనే యోచనయే ప్రభుత్వానికి ఉన్నట్లు లేదు. సూయజ్ కెనాలు విషయములో యింకా వారికి 8 సంవత్సరములదాకా కౌలు పరిమితి ఉంటే, వాళ్ళు దానిని జాతీయము చేయాలని అనుకుంటూంటే, దానిని మన కేంద్ర ప్రభుత్వం వారు బలపరుస్తున్నారు. ఇపుడున్న కౌలురేట్లకంటే యింకా కొంచెము కౌలుదార్లకు వచ్చేదానిలో తగ్గించి, భూస్వాములకే సౌకర్యములు, లాభాలుచేకూర్చటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని స్పష్టముగా కనబడుతున్నదే కాని, యీ బిల్లువల్ల ఎకరము రెండు ఎకరాలు కలవాళ్ళు మరల

Sri P. Sreeramulu] [23rd August 1956

భూములు కావాలంటే, తీసుకోటానికి వీలుకాకుండా చేస్తున్నారు. అందువల్ల యీ బిల్లువల్ల చిన్న భూఖామందులకు రక్షణ కన్పించదు. కౌలుదార్లకు రక్షణ కన్పించదు. కేవలము భూస్వాములకే రక్షణ కన్పిస్తున్నది. కాబట్టి యిప్పటికైనా బిల్లులో తగిన మార్పులు తీసుకునివచ్చి కౌలుదార్లకు, పేదవాళ్ళకు, సామాన్య ప్రజలకు సహాయకారిగా ఉండే బిల్లు తెస్తారని, ఆశిస్తూ యీ బిల్లువనికిరాదని చెబుతూ యింతటితో విరమిస్తున్నాను.

SRI T. V. RAGHAVULU :—Mr. Deputy Speaker, Sir, I rise to support the Bill placed before us in the House. In the first place, I must congratulate the Government upon the bold step they have taken.........

An. Hon. Member :—Please talk in Telugu.

SRI T. V. RAGHAVULU :—I have the right to speak either in English or in Telugu. I would like to express myself in English and that is for my convenience sake.

I must congratulate the Government upon the bold step they have taken in this direction. It is a right step in the right direction and progress should be measured in two ways, the distance covered and the direction in which we are going. If we view things from that perspetive, I think we have taken the right step in the right direction and at the right time. Sir, in any tenancy legislation two things must be looked to. One is the regulation and fixation of fair, just and equitable rent for the tenant, and the other thing is security of tenancy. These are the two things that should be provided for in a tenancy legislation. If we go through this Bill and if we go through the general features of the Bill, we can be highly satisfied that the Btll will go a long way in affording to create cordial relationship between the tenant on the one hand and the landlord on the other. True, we may differ in our aspect, in our angle of view towards things. There are some people Sir, who believe that there is that class conflict, conflict of interests between the tenant on the one hand and the ryot on the other. But unfortunately standing as we are at the threshold of the Second Five Year Plan, it is high time for us to give up that idea and see that both of them should join together and both work for the well-being of the country. We know the objective before us is to step up production. Agriculture being the basic industry of the country, and agriculture as we know from its precarious nature being a gamble dependent the monsoon, we should not try to play this way or that way with the lives of the people in the countryside, Sir. So this tenancy Bil is long over due and it should be at once passed into law.

Of course, it has been mentioned in this House Sir,—of course, I say, it is an extreme view on one side—that the tiller of the land, the actual man behind the plough should straight away be made the owner of the land. That is one view Sir. There is the other extreme view also but thanks to the Government, this Bill provides for a goldenman between these two things. I therefore, whole-heartedly support the Government upon the step they have taken. It is true in this connection that it is not just that we should put heart into the subject and that we should allow ourselves to be guided by mere emotions. You know Sir, in this House we have passed a law governing the rate of interest. How many peasants are in a position to borrow money at the rate prescribed under the law? None Sir, because the credit available is very inadequate. They have been obliged to borrow money at the higher rate, but at the same time, they will have to observe the law more in its breach than in its implementation. Therefore, it is not enough Sir, to run away with emotion. We will have to see whether we can implement the law before we make it. Supposing we put the tenant's share at 60 per cent or 80 per cent for the matter of that and put that of the landholder at 20 per cent. Will we be in a position to implement it? We know there is too much of pressure on land and we know Sir in villages people are suffering under that chronic underemployment and unemployment, and that being the condition, supposing we provide for the tenant's share at 80 per cent, would it be possible for us to implement it. The law would, in that case, be honoured more in its breach than in its observance. So it is better than before we begin to run, let us learn to walk. I therefore think that we are taking a very wise and bold step in the right direction and the Bill goes a long way in promoting the cordial relationship that ought to prevail between the tenant on the one hand and the ryot on the other. It is true we may go on with slogans but practically thinking, it is impossible to translate those slogans into actions, much less into legislative enactments; and on a subject like this which covers so many lakhs of people, we must exercise our calm, cool and deliberate thinking and I wholeheartedly support the Bill and congratulate the Government. It shall be a feather in the cap of the Government. Thank you Sir.

SRI G. V. NARASIMHA MURTY :— అధ్యక్షా ! ఈ బిల్లులో చెప్పిన పాళ్లు పద్ధతి అటు రైతుకు ఇటు భూమి స్వంతదారుకు - ఉభయులకూ కూడా లాభదాయకం కాదని నేను మనవిచేస్తున్నాను. ఈ విషయమై నా అనుభవంలోని విషయాలను తమద్వారా ప్రభుత్వంవారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

[23rd August 1956

THE HON. Dr. B. GOPALA REDDI :—ఎవరికీ లాభం లేదనా మీ రనేది ?

SRI G. V. NARASIMHA MURTY :—నష్టదాయకమని కూడా నా అభిప్రాయం. ఈ బిల్లు రైతు రక్షణ బిల్లు అనే పేరుతో వ్యవహరించ బడుతోంది. ఈ బిల్లు రైతులను - అనగా స్వయంగా వ్యవసాయం చేసి పండించేవారిని - ఏ విధంగా రక్షిస్తుందనేది యోచించవలసిన విషయం, భూస్వామికి రైతుకు సంబంధించిన ఆస్తిగా భూమి వ్యవహరించబడుతోంది. ఉభయులకు ఉండవలసిన సంబంధాలను నిర్ణయించడం కోసము ఈ బిల్లు తీసుకువచ్చాము అంటున్నారు. దయార్ద్రహృదయుడై పరమార్థచింతఉన్న భూస్వామికి నిజాయితీపరుడై కష్టజీవిఅయిన రైతుకు ఈ బిల్లు అవసరమేలేదు. ఇరువురిలోను ఈ స్థితి వ్యతిరేకంగా ఉన్నపుడు మాత్రమే ఈ బిల్లు ప్రయోగింపవలసిన అగత్యం ఏర్పడుతుంది, ఉభయుల మధ్యఉండే సంబంధాలను పాళ్లరూపంలో నిర్ణయించినప్పుడు పంటసమయం పూర్తిఅయిన తరువాత కాని ఎవరి పాలుకు ఎంత వచ్చినదీ తెలియదు. పండించే రైతు ఎక్కడోఉన్నాడు. భూమిగలస్వంతదారు ఏ ఉద్యోగం చేసుకుంటూనో, స్త్రీగానో, వితంతువుగానో ఎక్కడో ఉంటారు. రైతు ఎంతకష్టపడిపండించి న్యాయంగా భూఖామందుకు ఇవ్వవలసిన భాగం ఇచ్చినా ప్రక్కనఉండే మరొక రైతు ఈ భూమిని చేసుకోవాలనే ఉద్దేశంతోనో మరే ఇతర కారణముచేతనో, భూఖామందు దగ్గరకుపోయి చాలా పండింది ; పండినదానిలో కొన్ని బస్తాల ధాన్యం ఆయన దొంగిలించాడు, అని ఈనాంచాముకు చెబితే నిజం అనకుని నిజాయితీపరుడైన రైతుపట్ల కూడా భూస్వామికి అనుమానం, అతన్ని తొలగించాలనే భావం, తద్వారా అనేక విధములయిన తగాదాలు కలుగడానికి - వకాశం ఏర్పడుతుంది. పరస్పరం ఉండే నమ్మకం, ప్రేమాభిమానాలు నశించిపోవడం జరుగుతుంది. ఉభయులూ కోర్టులకు ఎక్కడం కష్టనష్టాలకు గురికావడం జరుగుతుంది. దీనివల్ల అధికాహారోత్పత్తికి గట్టి దెబ్బ తగులుతుందని ప్రత్యక్షంగా చూస్తూ స్వయంగా వ్యవసాయం చేస్తున్న నేను ఘంటాపథంగా చెప్పగలను. ఈవిషయం ఎన్నోసార్లు చెప్పాను ; మొన్నకూడా చెప్పాను. దీని ప్రసక్తి యే సెలక్టు కమీటీ రిపోర్టులో ఎక్కడా కనిపించడం లేదు. ఈవేళ సరిదిద్దని పక్షంలో 12 నెలలు అనుభవం తరువాత మంత్రిగారే ఈ చట్టానికి సవరణ తీసుకువస్తారని నేను సంపూర్ణంగా విశ్వసిస్తున్నాను. ఈ పాళ్ల పద్ధతి సర్వ అనర్థదాయకమైనది. ఇన్ని బస్తాల ధాన్యం భూఖామందుకు ఇవ్వాలని నిర్దిష్టంగా ఉంటే, అంతకుమించి ఎంత పండించినా నాదేనన్న ధీమాతో ఎక్కువ శ్రమపడి ఎక్కువ పండించడానికి ప్రయత్నిస్తాడు ; ఎక్కువ పండించి సుఖపడుతాడు. భూస్వామికి చిక్కులు కలుగచేయకుండా ఉండడంవల్ల భూస్వామికూడా సుఖపడ

తాడు. పాళ్లు పద్ధతివల్ల ఎన్నో చిక్కులు వస్తాయి. స్వయంగా వ్యవసాయం చేసే వాణ్ణి కనుక నాకు తెలుసును. రైతుకు భూస్వామికి ఉండే సంబంధబాంధవ్యాలన్నీ ప్రత్యక్షంగా తెలుసుకుని నేను చెబుతున్నాను. ఈ విషయాన్ని ప్రభుత్వంవారు బాగా గమనించి ఇప్పుడైనా ఈ పాళ్ల పద్ధతిని తొలగించాలని మనవిచేస్తున్నాను. మరొక చిక్కుకూడా ఉన్నది. కవులుకు దస్తావేజు రిజిష్టరు కావలసియున్నది. దానిపై కట్టవలసిన stamp, face value ను బట్టి నిర్ణయించవలసి యున్నది. పాళ్లు పద్ధతి పెడితే ఎన్ని బస్తాలయేది ఈనాడే మనకు తెలియదు. ఆ పరిస్థితిలో ఎంత stamp అని కడతారు? ఇంత భూమికి ఇంత ధాన్యమనో, ఇన్ని కొబ్బరికాయలనో, జొన్నలనో, వేరుశనగలనో - ఏ పంట పండితే ఆ పంట ఉదహరించి కిమ్మతు వేస్తే stamp duty కట్టడానికి వీలుగా ఉంటుంది. కొంత ఆలస్యమయినా అన్ని ఏర్పాట్లు చేసి పాళ్లు పద్ధతిని కాక fixed పద్ధతిని చేయాలని సూచనచేస్తూ విరమిస్తున్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— అధ్యక్షా, జయిక్ గారు ఒకటవ తారీఖున ఉపన్యాసంలో ఒక విషయం చెప్పారు. దానిమీద నూటికి 35 మంది చిన్నవాళ్లు, మధ్యతరగతి జనం మొత్తం తమ జీవితాలు ఆ కట్టుకుని ఉన్నారు అని చెబుతున్నారు. కృష్ణం రాజబహదూర్ గారు చెబుతూ కవులు పద్ధతి ఇదివరకు ఉన్నదానికన్న ఇది బాగాఉన్నది కదా అని అన్నారు. వారికి పరిస్థితులు సరిగా తెలియవు అనుకోవాలి. గన్నవరం తాలూకాలో 23 బస్తాలు భూస్వామికి ఇచ్చి గడ్డిని మాత్రం రైతు మిగుల్చుకునే పరిస్థితి వారికి తెలియదనుకుంటాను. ఆ గడ్డిలో కూడా సగం భూస్వామి తీసుకోడం బాగుంటుంది అని అంటారేమో నాకు తెలియదు. ఈ బిల్లును తీసుకువచ్చినపుడు అభివృద్ధికరమైన మార్పులు జరుగుతాయని అనుకున్నాము. మార్పులు జరిగినాయి; సందేహంలేదు. కాని బండి వెనుకకు నడిచింది. చాలా అభివృద్ధినిరోధకంగా ఉన్నది. Progress లేకుండా reverse న పడింది. ఈ సెలక్టు కమిటీ రిపోర్టు రావడం చాలా ఆలస్యమయినది. Amendments పంపడానికి అవకాశం లేదు. Tenants గురించి కూర్మయ్యగారు చెప్పారు. భూస్వామి, రైతు, వ్యవసాయ కూలీలు— వీరెవరు అని. భూమి విషయంలో ముగ్గురికి సంబంధం ఉన్నది. కూర్మయ్యగారు చెప్పినట్లు ఈ బిల్లులో భూస్వామి, రైతును మాత్రం నిర్వచించారు. వ్యవసాయ కూలీ విషయం ఏమీ చెప్పలేదు. వ్యవసాయ కూలీకి ఈ tenancy తో ఏమైనా సంబంధం ఉన్నదా? పని చేస్తూవుండే వ్యవసాయ కూలీలను వెళ్ళిపోవలసిందని చెప్పడానికి ఏమైనా అవకాశం ఉన్నదా? ఈ సమస్య వచ్చినపుడు Pannials Protection Act లో ఈ విధంగా చెప్పారు.

[23rd August 1956

Mr. SPEAKER :— Please do not confuse.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—నేను ఏమీ confuse చేయడంలేదు. అక్కడ ఉండే వ్యవసాయ కూలీలు మనకుకూడా ఉన్నారు. వారిని అక్కడ Pannials అంటారు; ఇక్కడ కూలీలు అంటున్నాము. వాళ్ళ security విషయంలో మనం ఏమీ చూడడంలేదు. పొలంలో పనిచేసేవారి సంగతి ఇందులో చూడడంలేదు. వారికి రక్షణలేకుండా tenancy ని రక్షింపలేమని చెబుతున్నాను. కవులుదారులలో రెండు రకాలున్నారు. కవులుకు గతిలేక పొలంలేక ఐదెకరాలు, రెండు యకరాలు చేసుకునేవారున్నారు. ఉన్నపొలం చేసుకునే అవకాశంలేక ఇతరులకు ఇచ్చినవాళ్లున్నారు. ఈ బిల్లు కవులుదారుగా ఉండేవానికి వర్తిస్తుంది. గుంటూరు, ఉభయగోదావరి జిల్లాలలో పొగాకుకు కవులు తీసుకునేవాళ్లు చిన్న రైతులు తీసుకోరు. పెద్ద రైతే తీసుకుంటాడు. రెండు, మూడు - ఇలా తక్కువ ఎకరాలుండేవారి దగ్గరనుంచి వందరూపాయలో, రెండువందలో ఇచ్చి కవులుకు తీసికుంటాడు. కవులుకు ఇచ్చే బీదవాణ్ణి రక్షించడమా; కవులుకు తీసుకునే పెద్ద రైతును రక్షించడమా అన్నది సమస్య. ఈ విషయమై సెలక్టు కమిటీకి బిల్లును పంపేటప్పుడు చెప్పాను. చిన్నవాళ్ళను రక్షించకుండా ఇటువంటి బిల్లు తెస్తే వెనుక రాజగోపాలాచారిగారు debt re-conciliation Bill తీసుకు వచ్చినప్పుడు జరిగినట్లే జరుగుతుంది. చిన్నవాడు తన డబ్బును భూమిఉన్న పెద్దవాని దగ్గర దాచుకుంటే scale down అయిపోయినాడు. అటువంటి పరిస్థితి మరల వస్తుందని మనవిచేయక తప్పదు. 100 ఎకరాలు ఉన్నవాడు ఇంకా కవులుకు తీసి కుంటున్నాడు. అంతాకలిపి 50 ఎకరాలో 30 ఎకరాలో మించి కవులుకు తీసుకుంటే చెల్లదని అనాలి. ఇది కూడా అవసరమని మనవి చేస్తున్నాను. ప్లానింగు కమీషన్‌వారి సూచన ప్రకారం పంటభాగంలో 20, 25 భూస్వామి తీసుకోవాలని అన్నారు. ప్లానింగ్ కమీషన్ చెప్పింది వేదవాక్యమా అంటున్నారు. కాకపోవచ్చును. వేదవాక్యం కానివికూడా మనం ఒప్పుకుంటు న్నాము. ఇదివరకు ఉన్నవే సరిగా లేవనుకుంటే దానినే ఇంకాతగ్గించి పంట భాగంలో మార్పు చేశాము అంటున్నారు. కృష్ణంరాజుగారు అంకెలు ఇదివరకు ఇచ్చినవే అన్నారు. వాటినన్నింటిని మరల చదవాలని కోరుతున్నాను. రైతాంగానికి భూస్వాములకు ఉండేసంబంధం చాలా కష్టంగాఉన్నది. వారుచెప్పింది రాఘవేంద్రరావుగారు చెప్పిన అంకె, కుమారప్ప కమిటీ వారు చెప్పింది అంగీకరించ

...నికి లేక రామస్వామి రెడ్డిగారికిని బలపరచేందుకు తయారుచేశారు. క్రింద ...ని కవులుదారులను పరిరక్షించడానికి చేసినదికాదు. రైతు అంటే ఎవరు— కూర్మయ్యగారు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను. కృష్ణంరాజ బహదూర్ గారు రైతా? ఆయనక్రింద పని చేసేవారు రైతా? మనం ఆయన క్రిందపని చేసే కవులుదారును రక్షించడానికి ప్రయత్నిస్తున్నాము. ఆ తేడా మాత్రం ఉన్నదని మనవిచేస్తున్నాను.

Catch crops ఇవ్వనక్కరలేదని చెపుతున్నారు. నేను ఆ మాట అంటే కోపం వస్తుందేమో. ఇదివరకు ఉన్నదానిలో catch crops ఇచ్చేరు. ఇప్పుడు మళ్లీ వెనుకకుపోతూ అర్థం ఇస్తూ ఇంకా catch crops కూడా ఇస్తే అతను చేసేది ఏమిటి.

ఎరువులు ఎవరు పెట్టవలెను అనే విషయము ఉంది. భూస్వామే ఎరువు పెట్టుకోవాలని వ్రాసినారు. ఇవ్వకపోతే ఆ సంవత్సరం అవసరం అయితే కొను క్కొని వాడితే డబ్బు ఇవ్వవలెను అని ఉన్నది. గాని ఇక్కడ చెరిసగం కట్టవలెనని చెబుతున్నారు. తరువాత వ్యాపారపంటలుఉన్నవి. వాటికికూడా ఈ application పెడతారా. మా జిల్లాలలో నిమ్మతోటలు కౌలుకు తీసుకొని ఒక బైట ఆయన వ్యాపారం చేస్తున్నాడు. చిన్న రైతాంగానికి ఇచ్చేది కొట్టిపారేస్తారా? మన వారు China లో reforms ఈ సమయములో ఆలోచించుకొనవలెను. వివరములు experts ను పంపి తెలుసుకొనవలెను. ప్రతిచోట individual case తీసుకొని వివ రంగా ఆలోచించవలెను అనేది ప్రధానవిషయం బాగాఉన్నది. మొదట తాసీల్దారు వద్దకు తరువాత appeal కు Deputy Collector వద్దకు వెళ్లుతున్నారు. ఆయన వద్దకు, వెళ్లి ప్రయోజనం ఏమీ ఉండదు. Conciliation Board ను వేసితీరాలి. లేకపోతే లాభములేదు. అందులో తాసీల్దారు, ఆసామీ కౌలుదారు ఉంటాడు. వారిద్దరు చెప్పుకుంటే నిర్ణయం వస్తుంది.

Stamp Duty ఇంకొక విషయము. ఎంత వచ్చినా సరే ఒక రూపాయికి మించిన Stamp Duty కట్టవలసిన అవసరం లేకుండా చెయ్యవలయును, అని నేను మనవి చేస్తున్నాను, తాసీల్దారు మీద appeal, Deputy Collector కు, దానిమీద appeal లేదు. కాబట్టి law point ఎక్కడైనా ఉంటే పైకి వెళ్ళడానికి అవకాశం ఉండవలెను, అని కోరుచున్నాను. Land Tribunals అనేది ఉండవలెను. దానిలో కౌలుదారు తరఫున ఒకరు, రైతు తరఫున ఒకరు, ప్రభుత్వ ఉద్యోగస్థులు ఒకరు ఈ ముగ్గురు కలసి Tribunal గా ఏర్పాటు చేసిననాడే అది సాధ్యం అగుతుంది. అని నేను మనవి చేస్తున్నాను

Sri Vavilala Gopalakrishnayya] [23rd August 1956

ఈ బిల్లు చాలా ప్రధానమైనది. ఇది మళ్లీ సెలక్టు కమిటీకి, ప్రజాభిప్రాయానికి పంపవలెను అట్లా పంపితే ప్రజలు దానిని మార్చవలెనని చెప్పవచ్చును. ఇది delaying tactics కాదు. కౌలుదారుకు రక్షణ కావలెను అనేదానిలో అందరికన్న ముందు నిలబడతాను. నేను ప్రజల వద్దకుపోతె ప్రజాభిప్రాయం కూడా రావచ్చు. మనకు ordinance pass అయి 6 వారాలలో శాసనము ప్యాసు కాకపోతే ఇది రద్దు అయిపోతుంది. పెద్దవాంకి ఉపయోగపడేు గాకుండా అడు ఉన్నవారికి ఉపయోగపడేటట్లు చెయ్యవలెను. క్రింఎటి నెల 8 వ తేదీన ordinance ప్యాసు అయింది కాబట్టి వచ్చే నెల 28 వరకు గడువు ఉంది. కాబట్టి lapse అగుతుందనే భయము ప్రభుత్వానికి ఉండనవసరం లెదు. ఆరోజు అంటే వచ్చే నెల 28 లోపుననే మనము చెయ్యవచ్చును. ప్రజా అభిప్రాయము తెలుసుకోవచ్చును. ఇతర రాష్ట్రాల శాసనములు తెలుసుకోవచ్చును. సెలక్టు కమిటీలో hurry burry గా నెట్టివేశారు. Amendment లు పెట్టడానికి వీలులేకుండా చేశారు.

THE HON. SRI K. VENKATA RAO :— గోపాలక్రిష్ణయ్యగారికి ఈ సంశయం మనస్సుకు ఎందుకువచ్చింది.

SRI VAVILALA GOPALKRISHNAYYA :—అది ఎందుకంటే మీలో ఇంకా మానవ హృదయం ఉందని ఆలోచిస్తారని నాకు ఆశ ఉంది. అదికూడా మీలో లేదని చెప్పినపుడు సంశయం ఉండదు. మీ సెక్షనులోకూడా opposition ఉన్నదని మాకు తెలుసును. నాసంశయము మీరు తీర్చవలెనని మనవి చేస్తున్నాను.

SRI T. JALAYYA :— అధ్యక్షా! నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. రైతుల రక్షణ నిమిత్తము, భూస్వాముల రక్షణనిమిత్తము, వ్యాపారస్థుల రక్షణ నిమిత్తం ఈ బిల్లును తీసుకువచ్చినందులకు ప్రభుత్వాన్ని అభినందించవలసి ఉన్నది. మా పంతులు చెప్పినది జ్ఞాపకం వస్తుంది. రాముడు రాజ్యం తరువాత భరతుడు రాజ్యం చేసినపుడు రైతులు అడిగారట క్రింది పంట కావాలా, పై పంట కావాలా అని. పై పంట అంటే దుంప పంటలు వేసుకునేవారు, క్రింద పంట కావాలంటే కోత పంటలు వేశేవారు. అభాగ్యరాజ్యానికి ఏమీ ఇవ్వకుండా చేశారు. ఈ విధముగా 14 సంవత్సరములలో బొక్కసం డబ్బుఅంతా అయిపోయింది. కాబట్టి పంతుకు పెడితే ఆవిధముగా అగుతుందనే భయముగా ఉంది. భూస్వాములకు ఒండిగింజలు లేకుండా పోతాయనే భయం ఉంది. భూస్వామికి ఏమీ ఇవ్వడు. అప్పుడు ఏ కోర్టుకు పోవాలి? తాసీల్దారు వద్దకు పొడానికి వీలులేదు. డిప్యూటీ కలక్టరు అంటే ఆయనకు కావలసినంత పని ఉంటుంది, భూస్వామికి సరైన న్యాయము జరగడవే భయముగా ఉంది. నాకు 400 ఎకరాల భూమి

ఉంది. రెండువందల మంది రైతులతో బాధపడుతున్నాను. వారితో నాకు సంబంధం ఉన్నది. ఈబిల్లు చూస్తే భూస్వామందు ఏమగుతాడనే భయముగా ఉన్నది. భూస్వామందు బ్రతకడానికి వీలుఉన్నదా ? భర్త చచ్చిపోతే సొమ్ములు అమ్ముకొని 5000/- ఇచ్చి ఎకరా భూమి కొని పిల్లలకు చదువు చెప్పిస్తున్న ఆడ మనిషి ఏమి కావాలి. పంకలేదంటే ఆమె చచ్చిపోవలసినదేనా ? పొలము మీద పండి వచ్చిన 10 బస్తాలు తిందామనుకునేవారి గతి ఏమికావలెను. ఏమైనా సరే భూస్వామికి నష్టమైనా రే రైతుకు మేలు చెయ్యాలనే ఉద్దేశముతో ఈ బిల్లు తీసుకువచ్చినందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. 14 లక్షల వ్యవసాయదార్లు 41 లక్షల వ్యవసాయ కూలీలు ఉన్నారని రత్నసభాపతిగారు చెప్పారు. రెండు వంతులు రైతు కూలీలకు ఇచ్చేటట్లు పెడితే బాగా ఉండేది అనికూడా అన్నారు. 50% వ్యవసాయదారులకు ఇస్తే కూలీలకు కూడా ఎందుకు ఇవ్వవలెను. నేను 200 ఎకరాలు కౌలుకు తీసుకొని కూలీలకు ఇవ్వాలిగాని నేను తీసుకోడం న్యాయం కాదు.

కూర్మయ్యగారు కాంగ్రెసు పార్టీవారిని చాలా కఠినముగా మాట్లాడారు. సెలక్టు కమిటీ 14 మందిలో కాంగ్రెసుపార్టీవారు కానివారు కొంతమందిఉన్నారు. కాంగ్రెసువారు 6 గురు మాత్రమే. Opposition వారే ఎక్కువగా ఉన్నారు వారు dissent ఇచ్చారు. కాంగ్రెసును గురించి ఆ విధముగా మాట్లాడడము బాగాలేదు. కనుక నేను చెప్పేది ఏమిటంటే భరతుడు రాజ్యంలా కాకుండా రామరాజ్యంలో మాదిరిగా తనవంతు తనకు వచ్చేటట్లు ప్రభుత్వం రక్షణ కల్పించవలెనని కోరుతూ నేను విరమించుచున్నాను.

SRI M. SATYANRAYANA RAJU :—అధ్యక్షా, ఈ Land Tenancy Bill తీసుకువచ్చిన లగాయతు వాదోపవాదాలు జరుగుతున్నాయి. అందులో Select Committee లో కూడా చాలమట్టుకు జరిగింది. దానిలో opposition Members కూడా బయటికి రావలసిన అవసరంకూడా కలిగింది. కారణం ఏమిటంటే మొత్తంమీద — clause by clause కాకుండా — general policy మాట్లాడినప్పుడు మనం దేశదృష్ట్యా మాట్లాడాలిగాని పూర్వం వున్న అలవాట్లను బట్టి ఏదోవిధంగా లాభం వస్తుంది, ఏదోవిధంగా ఆ లాభం మనకు కిట్టుబాటు ఉండేటట్టుగా అన్న భావంతో అధికారవర్గం ఉన్నట్లయితే యీ సమస్య పరిష్కారము కాదు. ఈ యొక్క చిన్న విషయమే land reforms కు ప్రాతిపదికగా ఆదర్శంగా మొట్టమొదట first step అనుకోనేదానికి దీనికే యిన్ని అవకతవకలు వచ్చినప్పుడు land reforms ఎప్పుడు తీసుకువస్తారో అది ఎప్పుడు అమలులోకి

Sri M. Satyanarayana Raju] [23rd August 1956

వస్తాయో చెప్పడానికి వీలులేదు. అందుచేత ముఖ్యంగా యిది ప్రప్రథమంగా భూ సంబంధవిషయమై ప్రభుత్వంవారు తీసుకు వచ్చారు. కాబట్టి ముఖ్యంగా అధికారవర్గ సభ్యులు వారియొక్క భావనలు మార్చుకొన్న ప్రక్కనున్న దేశాలు యిదివరకు దీనిమీదున్న కమిటీలు ఏమి సూచించాయో ఆ సూచనకు అనుగుణంగా అభిప్రాయభేదాలు తగ్గించుకోమని కోరుతున్నాను. ఎందుచేతనంటే ఆంధ్ర రాష్ట్రం వెనుకబడి వుందా, ముందుబడివుందా ? వెనుకబడి వున్న ఆంధ్రరాష్ట్రం మిగతా రాష్ట్రాలతో సమానంగా వెళ్లాలంటే ముఖ్యంగా దేశంలో వ్యవసాయం మీద ఆధారపడేవారు 75% ఉన్నారుకాబట్టి దానిమీద reform తీసుకువస్తున్నారు. కాబట్టి యీ reform లో మనం సామరస్యంగా లేకపోయినట్లయితే మన ఆంధ్ర రాష్ట్రం ఎలా ముందుకు వస్తుందో ఆలోచించమని కోరుతున్నాను. అయితే మాటలు చెబితేకాదు. ఆచరణలో కూడా చేసినట్లయితే చాలా బాగుంటుంది. ఏమనగా యిప్పుడు కొన్ని clause లలో ప్రభుత్వంవారు నీటివసరుల సదుపాయం చేసినటువంటివాటికి 50 percent చెప్పినప్పుడు ఏదో కొంత బాగుంది అనుకున్నాం, కాని మేము మొట్టమొదటనుంచీ ఎకరం ఒక్కింటికి 15 బస్తాలు, 16 బస్తాలు వస్తాయి, యిప్పుడే తగ్గిపోతుంది, కాబట్టి యీ 2 పంటలలో గాని catch crops లో రెండోభాగం ఇచ్చినట్లయితే సరిపోతుందని మేము యీ Select Committee లో కోరడమైనది. రైతులకు చేసిన సుళువు ఏమిటి ? రైతులు ముందుకు రావాలి. వాళ్లకు కూడా మనమాదిరిగానే పిల్లలుంటారు. వారికి విద్యచెప్పించుకోవాలి. మనమాదిరిగా శుభ్రమైనగృహం కట్టుకోవాలి. వారిని ముందుకు తీసుకురావాలంటే ముందు ఏదో మార్పు చూపించి యిదివరకు అభివృద్ధి అయినటువంటి విజ్ఞానం కలిగినటువంటి, అన్నివిధాలా ముందుకు వచ్చినటువంటి వర్గం యికముందు ఆదర్శప్రాయంగా దారి చూపించకపోతే ఎట్లా యీ 75% ముందుకు వస్తారు అన్న సంగతి మనం ఆలోచించుకోవాలి. ఎకరం ఒకటికి 15 బస్తాలు, 16 బస్తాలు పుచ్చుకుని సేద్యం చేసుకునే రైతును అదే position లో వుంచే ఉద్దేశ్యా అయితే ఏ మార్పూచేయనక్కరలేదు. ఈ Bill ఈ రూపంగా, యిప్పుడేవిధంగా వున్నదో ఆ విధంగా, pass చేసినట్లయితే మనం స్వరాజ్యం సంపాదించిన ఉద్దేశ్యం ఏమిటి ? మనం ఏదో విధంగా వాళ్ళను ముందుకు తీసుకువద్దామని, Land సొంతం చేసేదానివల్ల హెచ్చు ప్రతిఫలం వస్తుందని ఆసక్తి కలిగినవాడే హెచ్చు కృషిచేయడానికి హెచ్చు పంట పండించడానికి జాతి అభివృద్ధి కావడానికి ఉద్దేశించి యీ Bill తీసుకురావడం, reform తీసుకురావడం ఉద్దేశ్యం కాబట్టి తదనుగుణంగా వచ్చిన బిల్లు అని ఆ ధోరణిలో మాట్లాడినట్లయితే అలా చేసినట్లయితే వాదోపవాదాలు జరుగవు. ప్రతిపక్షీయులు బయటికి వెళ్లవలసిన

అవసరంకూడా వుండదు. తరువాత రెండు విషయాలు సూచాయగా చెప్పి విరమిస్తాను. ఈ బిల్లులో ప్రభుత్వంవారు గడ్డి వూసు తలచనేలేదు. గడ్డి రైతుకు వెళ్ళిపోవాలని వారు చెప్పినప్పుడు Select Committee లో అధికారంలో వున్న సభ్యులు మాకు కూడా గడ్డిలో వంతివ్వాలి మాకు కూడా దూడలుంటాయి అని చెప్పారు. సంవత్సరంపొడుగునా రైతులు పొలంమీదకష్టపడి తాను తన పశువులు కష్టపడినప్పుడు ఆ గడ్డి కూడా వంతడగడం భావ్యంగాలేదు. అందుచేత మొత్తం మీద మీరు సామరస్యంగా యిదివరకు మేము dissent పెటిన రెట్లు తగ్గించి bill ఆ విధంగా మార్చాలని కోరుతూ విరమిస్తున్నాను.

SRI K. SUBBA RAO: 700 సంవత్సరాల క్రిందట కవి కాళిదాసు ఒకమాట చెప్పినాడు. "నిస్సారం పృథివీః, నిరౌషధ లతాః, నీ చా మహాత్మ్యం గతాః" అన్నాడు. ఆ వాక్యాన్నిబట్టి చూస్తే అనేకమంది పెద్దలు బయలుదేరి దున్నేవానిదే భూమిఅంటే దానికి జవాబు ఉతికేవానిదే గుడ్డ అంటే ఒప్పుకుంటారా అనేది ఒక ప్రశ్న. అట్లానే గొరిగేవానిదే తలకాయ అంటే దానికి ఒప్పుకుంటారా అనేది ప్రశ్న. భూమి అనేది ఎవరిదీకాదు. 'చనినారార్గురు చక్రవర్తులు మహీ చక్రంబు పాలించి' వాళ్ళది భూమి అని అనుకొని పోయిరా? భూమి నవ్వుతుందట; నాది భూమి అని ఎవ్వరైనా అంటే. రైతైనాసరే లేక భూమందయినాసరే నాది అంటే భూమమ్మ నవ్వుతుందట. ఎంతమందో వచ్చినారు, ఎంతమందో పోయినారు, యీ దేశంలో, ప్రపంచం పుట్టినతరువాత, నేనుమాత్రం శాశ్వతంగా వుంటే యిది నాది అంటున్నారు అనేటటువంటిది. రైతుదీకాదు, భూమందుడీ కాదు యీ భూమి, ప్రభుత్వానికి సంబంధించినటువంటిది. మధ్య కవులుదారెవరిందులో? ఇది రైతు రక్షణ బిల్లా, లేక రైతు భక్షణ బిల్లా అని మేము ఆలోచన చేస్తే, ఇందులో రైతు ఎవరంటే, నేను భూ జీవనంచేసి నేను ప్రభుత్వానికి మొత్తంకట్టి నేను దీనిపైన జీవనం చేసుకోవడానికి నాకు అవకాశం యివ్వమని ప్రభుత్వానికి డబ్బు కట్టుతున్న వాళ్ళంతా భూములు ప్రభుత్వం నుంచి కౌలుకు తీసుకున్నారు. తరువాత కౌలుదారు వస్తున్నాడు, రైతు నేను, పంట పండిస్తున్నాను, దీనిని తీసుకుంటానని. ఇది శాశ్వతంగా అనాది కాలంనుంచి వచ్చి పంటపెట్టుకుని 100 సంవత్సరాలు 82 సంవత్సరాలుగా నా యింట్లో రైతు కుటుంబం ఉండి పనిచేస్తూండేటటువంటిది చూస్తున్నాం. తగాదా ఎప్పుడూ లేదు. ఇక మీదట తగాదా వస్తుందేమో యీచట్టం నుంచి అనేటటువంటిది ఒకటి ఏర్పడుతుంది. అయినా యీ భూమి దున్నేవానిదే అనేది లేకుండా సాయం ప్రాతః క్షేత్రదర్శే ఎవడు భూమిని రాత్రి పగలు చూచి ఏ ఎరువు వేస్తే ఎంత పంట పండుతుందో అనేటటు

Sri K. Subba Rao] [23rd August 1956

వంటివాడెవడో వాడు భూభామునకు. రైతుకి మీరిచ్చిన లెక్కల ప్రకారం 6 సంవత్సరాలే అంటే యిక్కడ యిద్దరూ సరిసమానంగా ఎరువు వేసినారు గనుక ఎరువంతా రైతే వేయాలని చెబితే ఆయనకు గిట్టేది ఏమీలేదు. కనుక యిది న్యాయంగా పరిపాలన చేసుకుంటూ వుండే చోట్ల యింతవరకు అనునాయకంగా వచ్చిన సాంప్రదాయాలకు విరుద్ధంలేకుం తగాదా వచ్చినచోట మాత్రం ఉపయోగపడే చట్టం యిది అంతే. తగాదా తెచ్చిపెట్టకూడదని మాత్రం నేను చెబుతున్నాను. కొంతవరకు మీరు ప్రవేశించకుండా వుంటే వారు ఏమీ మాట్లాడరు.

SRI PILLALAMARRI VENKATESWARLU:—మేము ప్రవేశించకుండా వుంటే జమీందారులకు రైతులకు ఎంత సామరస్యంగా వుండేదో మేము ప్రవేశించకుండా వున్నా అట్లాగేవుంది.

SRI K. SUBBA RAO:—మేము జమీందారులు భూస్వాములు అని లెక్కపెట్టే జమీందారులను యింటికి పంపించేశాము. వారెవ్వరూ లేరు. కాబట్టి యీ రైతు కుటుంబాలకు తక్కినటువంటి వ్యవహారాలనుబట్టి సాధ్యమైనంత మట్టుకు అందరూ కూడా ఎక్కువ పంట పండించే అవకాశాలుండేచోట యిప్పుడుండే చట్టప్రకారం లేనిపోని కలతలు తెచ్చిపెట్టకుండా యికముందు సామరస్యంగా వచ్చేటటువంటి పరిస్థితులకు ఉపయోగపడడానికి యింతవరకు తగవులు బయలుదేరినాయి కనుక యిప్పుడు ప్రభుత్వంవారు ఆలోచనచేసి ఇప్పటివరకు ఒక విధమైన చట్టం తీసుకొనివచ్చినారు. ఇందులో కొన్ని పరిస్థితులను బట్టిచూచినట్లయితే Krishna, Guntur రైతులలో 20 బస్తాలు యిచ్చేటటువంటి వాళ్లుంటే యీ దినం మీరు నిర్బంధంచేసి దానికి 10 బస్తాలంటే ఎట్లా ? Catch crops గా 4 బస్తాలో 5 బస్తాలో మినుములుపండించుకుంటే దానిని తీసుకునిపొయ్యే దానికి ఎందుకియ్యవలెనని ప్రశ్న వేస్తున్నాను. రెండింట్లోనూ భాగం ఇవ్వవలసినదే. మూడుపంటలు పండేటటువంటిచోట్లో ఒక పంట మాత్రం 10 బస్తాలు ఎవరో report వ్రాశారని చెప్పి —బుర్రకొక బుద్ధి, అనేకమంది అనేక రిపోర్టులు వ్రాస్తూవుంటారు. రిపోర్టులంతా శాసనాలని ఎవరూ అనుకోవలసిన పనిలేదు. సభాపతిగారు దానికి పుస్తకం చూపించితే అంతకన్నా మోసం చేసినటువంటి వారెవరూ లేరని చెబుతూ— పుస్తకాలు కావలసినటువంటివి వున్నాయి కాబట్టి యిప్పుడున్నటువంటి చట్టం కొన్నాళ్లు అమలుజరిపి యింతలో పరిస్థితులలో వచ్చే చిక్కులేమైనా వుంటే తరువాత తీసుకువచ్చేదానికి వీలుంటుంది కనుక ఇన్నాళ్ళకైనా రైతు రక్షణ అనేటటువంటి దానిని ప్రభుత్వం గమనించిందని

సంతోషిస్తూ దీనిని అందరూ ఆమోదించి తరువాత కావలసినటువంటి ప్రశ్నలు ఉదయించితే - ఎక్కడా ఉదయించవు - చూదాం. సాధారణమైన రైతు కుటుంబాలలో సాధారణమైన భూభాగమందలలో తగాదాకేసిద్ధమై కాళ్లుదువ్వుకొని పోయేటటువంటివాళ్లు ఎక్కువమంది ఉన్నారు కనుక వాళ్లకువస్తుంది. ఇంక వ్యవసాయ కూలీలున్నారు. కూలీలకై మిగిలిందే రైతులకున్నూ భూభాగమందుకు వస్తుంది.

SRI PILLALAMARRI VENKATESWARLU:— అధ్యక్షా, సుబ్బారావుగారు చెప్పినట్టు సవరిస్తే మేము పూర్తిగా ఆమోదిస్తాం. కూలీలకయ్యే ఖర్చుపోగా మిగిలింది వారిద్దరికీ పంచమంటే మాకు అంగీకరమే.

అధ్యక్షా! ఇపుడు మనం చాల ముఖ్యమైనటువంటి చట్టాన్ని చర్చిస్తూ ఉన్నాము. గాని భూమి యొక్క ప్రాముఖ్యతకు తగినంతగ, దీనిమీద చర్చ సాగటానికిమాత్రం మనం అంతా పూనుకోవడంలేదనే అభిప్రాయం ముందు తెలియచేయాల్సి ఉంది. దేశంలోఉండే రైతులు, కౌలుదారులమధ్య ఏ విధమైన సంబంధం ఉండవలెను, కౌలురేట్లు ఏ విధంగా ఉండవలెను, అనే విషయాన్ని మనం తేల్చబోతున్నాం. ఇంతవరకు అనేక రాష్ట్రాలలో మనప్రక్కన ఉన్న మద్రాసు రాష్ట్రంలో ఈ శాసనము ఉన్నప్పటికి కూడ మన రాష్ట్రంలో జాగుచేయడం జరిగింది. కాని ఈనాటికి కౌలుదార్లకు ఒక రక్షణ కలిగించాలనే సూత్రాన్ని ప్రభుత్వం ఆమోదించింది. దానిని ఆధారముగ చేసికొని ordinance ప్రకటించేటప్పుడు కౌలుదార్లకు రక్షణ ఏర్పడుతుంది, అనే విషయాన్ని ప్రధానంగా తీసుకొని, కనీసం ప్రస్తుతంఉన్న రేట్లనుంచి కొంత దిగ కౌలుదార్లకే కొంత ఎక్కువ, బ్రతకడానికైనా సరే, అవకాశాలు కలుగుతాయి అని మేము ఆశించాము. కాని బిల్లువచ్చిన తర్వాత, దానిలో ఇచ్చినరేట్లు అన్ని చూచినపుడు, ప్రజానీకం పెట్టుకొన్నటువంటి ఆశలు అడియాశలు అయిపోయినాయి అనే విషయం బోధపడుతుంది. అందువల్ల ఈ చట్టాన్ని మొట్టమొదటగా మేము ordinance ను బలపరుస్తూ కౌలుదార్లకు అనుకూలంగా మార్చాలని కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపినమీదట ఈ చట్టం వచ్చింది. తిరిగి Select Committee లోకి పోయినతర్వాత బిల్లుకంటే అధ్వాన్నరూపంలో తయారై మనముందుకు వచ్చింది. ఇవన్నీ తీసుకొన్నపుడు ఈ Select Committee రిపోర్టునుగాని బిల్లునుగాని ఏమాత్రం బలపరచలేకుండా ఉన్నాం అని తెలియచేస్తున్నాం. ఈ బిల్లులోకల్లా కౌలుదార్లకు కలిగిన రక్షణ ఏది అని ఆలోచించినపుడు 6 సంవత్సరములు కౌలుదారుకు రక్షణ కలిగించాలి అని చెప్పాము గాని ఇపుడు ఏమిచెప్పారు? ఇకమీద

Sri Pillalamarri Venkateswarlu] [23rd August 1956

ఇవ్వబోయే కవుళ్ళకే ఆరుసంవత్సరాలు. ఇపుడు 3 సంవత్సరాలు కాగానే పంపించివేయవచ్చునని మళ్ళీ చెప్పారు. ఏమిటి కారణం? ఇదికూడా పెట్టేటటువంటి రక్షణేనా? సుబ్బారావుగారు పెద్దవారు. అన్నికూడా ఆలోచించి మాట్లాడవలసిందే. వారికి కూడ ఈ బిల్లు ఆలస్యంగా అందడంవల్ల పూర్తిగా చదివి మాట్లాడలేకపోయారనే అభిప్రాయం నేను వ్యక్తముచేస్తున్నాను. ఇదేనా రక్షణ? మొదట మేము 6 సంవత్సరాలు protect చేయాలని అన్నాము. దాంట్లో మూడు సంవత్సరాలు అయిన తర్వాత పంపించివేయండి, తరువాత మళ్లీ ఆలోచిస్తామని చెబుతున్నారు. ఎక్కడైనాసరే అనేక రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలలోనే, కాంగ్రెసు ప్రభుత్వంలో ఉన్నటువంటి భూస్వాములతోకూడినటువంటి రాష్ట్రాలలో అన్నిచోట్లకూడ శాసనములు వచ్చాయి. ఈలాంటి శాసనం ఎక్కడైనా ఉన్నదా? అని నేను ప్రశ్నిస్తున్నాను. అనేకమంది Lawyers శాసనసభ్యులుగా ఉన్నారు. చట్టాలు తీసుకొనివచ్చి చూపించమని నేను అడుగుతున్నాను. బొంబాయి, రాజస్థాన్, ఢిల్లీలలో ఉండే Tenancy Act గాని, ఏ Tenancy Act అయినా తీసుకొనివచ్చి, అక్కడ ఉండేటటువంటి కాంగ్రెసు ప్రభుత్వాలు చేసినటువంటి Tenancy Act ను దృష్టిలో పెట్టుకొని అయినా సరే, మీరు ఈ బిల్లును సరిపోల్చి చూడమని విజ్ఞప్తి చేస్తున్నాను. అలా పోల్చిచూచేటట్లయితే కౌలుదార్లకు రక్షణ కావాలి. మూడు సంవత్సరములు పెట్టడం ఎక్కడైనా ఉన్నదా? ఈ సంవత్సరం తప్పితే తీరిపోయింది. పోతే మిగిలేది రెండు సంవత్సరాలు అన్నమాట. రెండు సంవత్సరాలు అయిన తర్వాత వెళ్లగొట్టివేయడానికి ఈనాడు అవకాశం ఇస్తున్నాం. ఇదీ మనం కౌలుదార్లకు కలుగచేసే రక్షణ. చెప్పేటప్పుడు ఈ మాటలు మాస్వంతమాటలుగ ఉంటాయి. కాని మనం పరిశీలించేటట్లయితే ఈ అభిప్రాయాలు మా అభిప్రాయాలు కావు. ఈ అభిప్రాయాలు ఈనాడు కమ్యూనిస్టు పార్టీలు చెప్పుతూ ఉండే అభిప్రాయాలు మాత్రమే కాదు. 1946–47 సంవత్సరం నుంచి కూడ కాంగ్రెసు వారు ఏ పాట అయితే పాడారో, ఏ పాఠాన్ని అయితే ప్రజలకు ఇతర పార్టీల వారికి నేర్పారో, అవే ఈనాడు మీముందుకు తీసుకొనివచ్చి పెడుతున్నాం. 1946–47 నుంచి వచ్చిన పరిస్థితులు ఈ నాటి పరిస్థితులతో చూచుకొనేటట్లయితే, కౌలుదార్లు ఇదివరకంటే బాగుపడ్డారా? ఇపుడు ఉన్న కౌలురేట్ల ప్రకారం వాండ్లు కష్టించి పని చేసిన తర్వాత ఏ ఒక కౌలుదారు అయినాసరే, ఒక cent పొలం అయినా సరే కుంట పొలం అయినా సరే, కొనుక్కొనగలిగారా? అలాంటప్పుడు కౌలుదార్ల స్థితిని బాగుపరచవలెనని మేముమాత్రమేకాదు, ఈ నాడు A. I. C. C. దగ్గరినుంచి,

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కమిటీ దగ్గరినుంచి, కాంగ్రెసు ప్రభుత్వంచే నియమింప బడిన ప్లానింగు కమిషను దగ్గరనుంచి అంతాకూడ ఎలుగెత్తి చాటుచూ వచ్చారు. దీంట్లో ముఖ్యంగా, మేము చెప్పేటప్పుడు, మా పార్టీ ఒంటరిగా చెప్పుతున్నదని మాత్రం మేము అనుకోవడం లేదు. కాంగ్రెసు పార్టీలో మీరందరు చేతులు ఎత్తవచ్చును, గాక. కాంగ్రెసు పార్టీలో ఉండే సభ్యులంతా దీనిని మనస్ఫూర్తిగా బలపరుస్తున్నారని కూడ మేము అనుకోవడం లేదు. ముందు మాట్లాడినటువంటి కూర్మయ్యగారు, అలాంటి అభిప్రాయం ఉన్నవారు చాల మంది ఉన్నారు. Jiyyar Das, గారు Select Committee లో మాట్లాడిన ప్రకారం చూచినట్లయితే ఈ పరిస్థితులలో ఈ బిల్లును బలపరచలేని స్థితిలోనే ఉన్నారు. అంతేకాదు, ఎవరైనా సరే ఈ బిల్లులో ఈ మేలు జరుగుతుందని చెప్పలేని పరిస్థితులలో ఏ విధంగా బలపరచడం జరుగుతుంది ? ఒకరకంగా ప్రజానీకాన్ని, ఒకరకంగా పార్టీ సభ్యులకు, ఒక రకమైనటువంటి అభిప్రాయాలు, భావాలు కలుగ చేసి 1945 నుంచి తీవ్రంగా ప్రచారం చేశారు. ఈ నాడు మేము చెప్పినటువంటి మాటలు కాదు. గాంధీ గారే చెప్పారు. దున్నేవానికి భూమి అంటూ లేకపోతే ఏమన్నా జరుగవచ్చు. Violenle రావచ్చునని గాంధీగారు చెప్పిన మాటలను తీసుకొనివచ్చి మీకు జ్ఞాపకం చేస్తున్నాను. ఇవి అన్నీ ఉండగా మన Deputy Speaker గారు, మేము వెళ్ళి ఏదో తగాదాలు పెట్టి కౌలుదార్లు, రైతుల మధ్య బ్రహ్మాండమైన తగాదాలు తీసుకొని రాకుండా ఉంటే అంతా సౌకర్యంగా జరిగిపోతుందిట. ఈ మాటలు పూర్వం, 47, 48 వ సంవత్సరాలలో మన వెంకట్రావు గారు జమీందారి Abolition Act తీసుకొని వచ్చినపుడు, పాపం జమీందారుకు వల్లించారు. అదేమాటలు వాండ్లుకూడ అన్నారు. ఏమీ ఆశ్చర్యంగా లేదు. మీ కాంగ్రెసు వాండ్లు మా estate లో ప్రవేశించకుండా ఉంటే మేము మా రైతులు సుఖంగా హాయిగా కాలం గడుపుతున్నాం, మీరు ఎందుకువచ్చి పాడుచేస్తు న్నారు అని చెప్పారు. ఎందువల్ల తీసుకొనివచ్చారు ? నాకు తెలుసు. ఇదే పరిస్థితులలో కాశేశ్వరరావుగారు ఉండిఉన్నట్లయితే- 1947 వ సంవత్సరంలో ఆ చట్టం వచ్చింది గాని ఈ సంవత్సరంలో అయ్యేటట్లయితే, ఈ కాంగ్రెసు పార్టీలో ఈ విధమైన compulsion ఉండేటట్టయితే ఆ చట్టం ఎప్పటికీ వచ్చి ఉండేది కాదు, వచ్చినా ఆ విధంగా pass అయి ఉండేదికాదు. ఇంకా రైతులకు వ్యతిరేకంగా జమీందార్లకు అనుకూలంగా తయారు అయ్యేది. ఆలాంటి position లోకి ఈనాడు కాంగ్రెసు తయారు అయింది. అందువల్ల మీరు చెప్పినటువంటి మాటలు, మీరు చేసిన వాగ్దానాలు ఇవి అన్నికూడ మరచిపోయి, ఈనాడు తీసుకొనివచ్చేసి, మేము సవరణలుపెట్టుతూఉంటే, మీరు చెప్పండి, మేము మార్చు

కొన్నాం అంటే అర్థం ఉందిగాని, ఏదో కమ్యూనిస్టు పార్టీవాండ్లు చెప్పుతున్నారని, తగాదాలు రెచ్చగొట్టడానికి చెప్పుతున్నారని, ఈ రకమైన వాదాలు తీసుకొనివచ్చి పెట్టడంమాత్రం ఏ విధంగాను సబబుగాదు. అనేకమంది పూర్వం కాంగ్రెసును వ్యతిరేకించి, ఓడించడానికి తయారైనవారంతా కూడా, ఈ రోజున కాంగ్రెసులో వచ్చి కాంగ్రెసు తరపున మాట్లాడుతున్నారంటే నాకు చాలా విచారంగా ఉంది. చంద్రమౌళిగారివంటివారు ఏమన్నా చెప్పితే, కాంగ్రెసు తరఫున మాట్లాడితే అర్థం ఉంది. అంతేగాని ప్రతివారు వచ్చి, భూ సంస్కరణలను వ్యతిరేకించడానికి గాను కాంగ్రెసులో వచ్చి, కాంగ్రెసు తరఫున మాట్లాడుతున్నామని చెప్పుకోడానికి మాత్రం వాండ్లకు సాహసం ఎట్లా ఉన్నదో నాకు బోధపడడం లేదు. ఈ House లో మా దృక్పథానికి బలం లేకపోవచ్చు.

THE HON. Dr. B. GOPALA REDDI:—ఈ విషయంలో చంద్రమౌళిగారు మొదటినుంచి ఏది చెప్పుతున్నారో, వారు దానిని అనుసరిస్తున్నారేగాని, వారు ప్రత్యేకమైన అభిప్రాయం చెప్పడంలేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU:— మీరు తొందరపడకుండా ఉంటే ఆ విషయానికి వద్దామనే, ఆ విషయం చెప్పాను. కళా వెంకట్రావుగారు కూడ ఆనాడు ఆ శాసనం తీసుకొనివచ్చారు. ఈనాడు అయితే తీసుకొనివచ్చేటటువంటివారు కారు. చంద్రమౌళిగారు కనుక ఆనాడే ఈ కౌలుదారి బిల్లు తెచ్చిఉంటే ఇంతకంటే తీవ్రంగా చక్కటి బిల్లు తప్పకుండా ప్రవేశపెట్టి ఉండేవారు. కౌలుదార్ల హక్కులను కాపాడేదానికి సరియైన బిల్లు వచ్చిఉండేది. ఈనాడు ఎట్లా తీసుకొనిరాగలుగుతారు? మీలాంటివారు కమ్యూనిస్టు పార్టీని ఓడించడానికి అని అనేక మంది పెద్ద భూస్వాములను తెచ్చుకొని మీ పార్టీలో పెట్టుకొన్న తర్వాత, రైతులకు కూలీలకు ఉపయోగపడేటటువంటి శాసనాలు తీసుకొనిరావటం మీవల్ల కాదనే విషయం ఈ బిల్లు ద్వారా రుజువు అయింది. అంతేకాదు ఈ బిల్లు తీసుకొంటే ఇది రాబోయే భూసంస్కరణలకు నాంది అనేది అగుపడుతున్నది. రాబోయే భూసంస్కరణలు ఏమైనా చేసేటట్లయితే, మీరు ceiling లాంటిది ఏదైనా పెట్టేటట్లయితే అది ఏ విధంగా ఉండబోతుందో దీనిని బట్టి స్పష్టంగా బోధపడుతుందన్నమాట. ఇదేవిధంగా ఉంటుందా? అంతేకాదు, ఈనాడు మనం చూస్తున్నాం. ఎప్పటినుంచి ఈ సమస్య పరిష్కారం కాకుండా ఉందో చూడండి. ఇప్పుడేబయలుదేరింది కాదు. 1885 వ సంవత్సరం దగ్గరనుంచి కూడా కౌలుదారుకు రక్షణ ఇవ్వవలెను అని ఉన్నది. జమీందారి estate లలో ఉండే రైతులకు ఏవిధమైన రక్షణ వచ్చిందో అదేవిధంగా పెద్దపెద్ద భూస్వాముల

క్రింద ఉండేటటువంటి కౌలుదార్లకు కూడా రక్షణ ఇవ్వాలి అనే తలంపు అనాటి ప్రభుత్వంనుంచి కూడా ఉంది. 1919 వరకు కూడ సాగినాయి. 1945–46 లో మళ్లీ కాంగ్రెసు కమిటీలు వేసి విచారణచేశారు. Congress Agrarian Committee రిపోర్టు ఎందుకు వచ్చింది? ఉద్యోగస్తులతో కూడింది కాదు. అనుభవం కలిగిన ఆర్థిక వేత్తలతో, అనాడు త్యాగాలు చేసిన నాయకులతో, కూడుకొన్నటువంటి వారి రిపోర్టు ఉంది. ఇవి అన్ని ఏమి అయిపోయినాయి? వాంట్లో పెట్టినటువంటి విషయాలైనా తీసుకొని, పురస్కరించుకొని, మనకు చట్టం వచ్చిందా? ఏమి కూడా లేదు.

ఈ కమిటీలన్నీ చేసిన సూచనలను పురస్కరించుకొని ఈ చట్టమును తీసుకు రాలేదు. ఈ బిల్లులో 50–50 అన్నారు. 50–50 అని ఏ కమిటీ రిపోర్టులో వుంది? అందువల్ల ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ఇవి మాస్వంత అభి ప్రాయాలు కాదు. ఎవ్వరికీ సంబంధం లేకుండా మా పార్టీ చేసిన నిర్ణయాలు కాదు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు "భూసంస్కరణలను వెంటనే చేసి తీరాలి" అన్నారు. ఏ కమిటీ రిపోర్టును శాసన సభలోని ఒక్క సభ్యుడుకూడా బలపర్చలేక పోయాడో, ఆ కమిటీయొక్క రిపో ర్టును ఆధారంగా తీసుకొని ఈ బిల్లు తయారు చేశారు. లక్కరాజు సుబ్బారావు గారి నాయకత్వం క్రింద యేర్పడిన భూసంస్కరణల కమిటీయొక్క రిపోర్టును ఆధారంగా చేసికొని ఈ బిల్లు తయారు చేయబడింది. ఆ కమిటీ రిపోర్టులోని అంశాలన్నింటినీ కూడ ఈ బిల్లులో పెట్టారు. శ్రీ కాశీశ్వరరావుపంతులుగారు ఆ కమిటీ రిపోర్టునుగురించి ఏమన్నారో ఒక్కసారి ఆలోచించాలి.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులయిన శ్రీ అల్లూరి సత్యనారాయణగారు "ఈ లక్కరాజు సుబ్బారావు కమిటీ రిపోర్టును consider చేయడానికి వీలులేదు; ఇది చెత్త" అన్నారు.

THE HON. Dr. B. GOPALA REDDI :—ఎవరు ఏమి చెప్పినప్పటి కిన్నీ అన్ని విషయాలనూ ఆలోచించడానికి ఈ శాసనసభా సభ్యులకు సర్వాధి కారం వున్నది.

SRI PILLALAMARRI VENKATESWARLU :— అట్టి అధికారం ఈ శాసనసభా సభ్యులకు ఉండబట్టే మనం ఇక్కడ కూర్చుని చట్టాలు చేస్తు న్నాము. అవి శాసనాలవుతున్నాయి. అట్టి శాసనాలను మార్చుటకు అధికారం వున్నప్పుడే సరైన పరిపాలన, ప్రజోపయోగకరమైన శాసనాలు వస్తాయి. లేక

Sri Pillalamarri Venkateswarlu] [23rd August 1956

పోతే ఇట్లాంటి శాసనాలే ముందు ముందుకూడా వస్తాయి. సుబ్రహ్మణ్యం కమిటీ, రాఘవేంద్రరావు కమిటీ రిపోర్టులను పరిశీలిస్తే కౌలుదార్ల పరిస్థితి రోజురోజుకు అధ్వాన్నమైపోతుందని తెలుస్తోంది. భూస్వాములంతా నాశనం కావాలా అని కొందరడుగుతున్నారు. రమణయ్యనాయుడుగారి లాంటివారు చాల కష్టంగా మాట్లాడారు.

లక్కరాజు సుబ్బారావుగారి కమిటీ రిపోర్టును ఆదర్శంగాతీసుకొని ఈ బిల్లు తయారు చేయబడింది. దీనికి ప్రజలెవ్వరు ఆమోదించలేదు. ఈ నాడు భూస్వాముల పరిస్థితి ఏమిటి ? అని అంతా అడుగుతున్నారు. భూస్వామికి, కౌలుదారుకూ పోల్చి చూడాలంటున్నారు. "ఇట్లాంటి శాసనాలు వచ్చిన తరువాత నాకు మిగిలే ఆదాయం ఎంత వుంటుంది ? నేను నా కుటుంబాన్ని ఎట్లా పోషించుకో గల్గుతాను ? నా బిడ్డలనుMedical College, Engineering మున్నగు కాలేజీలలో చేర్పించి పెద్ద చదువులు ఎట్లా చదివించ గలుగుతాను" అని ప్రశ్నలు వేస్తున్నారు. అట్లాగే కూర్మయ్యగారు గాని, గంజి నాగేశ్వరరావుగారు గాని "నా బిడ్డకు కావలసిన గంజి ఎట్లా దొరుకుతుందని ప్రభుత్వం వారిని అడిగితే ఏమి సమాధానం చెప్పబోతున్నారు ? కౌలుదారు వచ్చి "నేను నా కొడుకును First Form అయినా చదివించుకోలేక పోతున్నాను; నాకు కౌలురేటు కొంతతగ్గించండి" అని అడిగితే కళా వెంకటరావుగారైనా ఏమి సమాధానం చెప్పగలరు ? గోపాలరెడ్డిగారు ఎప్పుడో ఉచిత విద్యావిధానం ప్రవేశ పెడతారు; అప్పుడు చదివించుకోమని చెప్పాలి. అనేక త్యాగాలు చేసిన కాంగ్రెసు సంస్థ ఈ నాడు అధికారంలోనికి వచ్చింది. అట్టి త్యాగాలన్నిటినీ ఈ నాడు మరిచిపోయి "భూస్వాములు ఏమైపోతారు!" అనే విషయాన్ని తీసుకు వచ్చారు. ఇది చాలా ఆశ్చర్యంగా వుంది.

ఈ విధంగా భూసంస్కరణల చట్టాని తీసుకు వస్తే Socialstic Pattern of Society ఎట్లా వస్తుంది ? Socialistic Pattern of Society అనే దానిని ఆమోదించి ఎలక్షనులలో దాని పేరు చెప్పుకొని నిలిచి గెలిచి ఈ నాడు అధికారంలోకి వచ్చిన తరువాత ఆ సోషలిస్టు సామాజిక వ్యవస్థను ఏ గంగలో కలిపారు, కౌలు రేట్లు తగ్గించితే భూస్వాములు ఏమై పోతారు, అంటూంటే నాకు చాల ఆశ్చర్యంగా వుంది. ఈనాడు గుంటూరు, కృష్ణా జిల్లాలలో మాగాణి ప్రాంతాలకు ఎంత కౌలు ఇస్తున్నారు ? రాయలసీమ ప్రాంతాలలో ఎంత ఇస్తున్నారు ? ఇప్పుడు అనేక చోట్ల 25% యిచ్చే భూములు కూడా వున్నాయి. కొన్ని చోట్ల ఖర్చులలో భూస్వామి, కౌలుదారు చెరిసగం భరించుకొంటున్నారు.

ఈనాడు catch crop లో భాగం పెట్టారు. గడ్డిలో భూస్వామికి భాగం ఇవ్వకపోతే భూస్వామి పశువులు ఎట్లా బ్రతుకుతాయి అంటున్నారు. అంతే కాని కష్టపడి పని చేసే కౌలుదారుకు గ్రాసం లేకపోతే అతని పశువులు ఎట్లా బ్రతుకుతాయని ఆలోచించారా ? ఇప్పుడున్న పరిస్థితులను బట్టి ఈ బిల్లు కౌలుదార్లకు ఉపయోగంగాలేదు.

మెట్ట ప్రాంతాలలో 45% భూస్వామి కివ్వాలని బిల్లులో తీసుకువచ్చారు. మొత్తం అయిన ఖర్చులను చెరిసగం భరించి మిగిలిన పంటలో 50 : 50 అని నిర్ణయిస్తే ఏమీ ఆక్షేపణ లేకుండా అంగీకరిస్తాము. అట్లా కాకుండా యిప్పుడున్న చోటునుంచి ఇంకా అధ్వాన్నపరిస్థితులలోనికి తీసుకుపోతుంటే నాకు చాలా బాధగా వుంది. నేను చెప్పిన సూచనలను ప్రభుత్వం పాటిస్తుందనుకొని Select Committee లోకి పోయాను. అక్కడ నేను చెప్పిన మాటలను వినిపించుకోకుండా ఇంకా అధ్వాన్నం చేయుటకు ఆలోచించారు. కొన్ని భూములకు 50 : 50 అని పెట్టారు. కొన్నింటికి 45 : 55 అన్ని పెట్టారు. Select Committee లో అన్నింటికి కలిపి 50% నిర్ణయించారు.

Catch crop విషయంలో భాగం ఎక్కడుందో చూపండి. గడ్డిలో వాటా యిమ్మంటున్నారు. గడ్డి యివ్వకపోతే భూస్వామి భూమిని లాక్కుంటాడేమో అనే భయంవల్ల కౌలుదార్లు గడ్డి యిస్తున్నారు. వీటన్నింటినీ legalise చేయాలంటున్నారు. ఈనాడు కౌలుదారు ఎందుకు వ్యవసాయం చేస్తున్నాడు. ఏమైనా తినడానికి మిగులుతుందనే దృష్టితో చేస్తున్నాడు. ఆ పొలం 20 బస్తాలు పండినట్లయితే 15 బస్తాలు భూస్వామికిచ్చినట్లయితే మిగిలిన 5 బస్తాలు ఖర్చులకు పోతాయి. Catch crop లో మినుములు, పెసలు పండితే 100 రూ.లు మిగులుతాయనే ఆశతో చేస్తున్నాడు. ఈ catch crop లో కూడా భాగం కావాలనడం ఏ విధంగా న్యాయమో నాకు అర్థంకావడంలేదు. Catch crop లో భాగం కావాలంటున్నారు కాబట్టి కౌలుదారుకు సహాయంచేయాలనే ఉద్దేశ్యంలేనట్లు స్పష్టంగా తెలుస్తోంది.

ఈనాడు maximum rate fix చేశామంటున్నారు. 45 : 55 అని నిర్ణయించారు. అంతకంటె తక్కువ కౌలుకు చేసుకోకూడదంటున్నారు. 60% interest maximum అని fix చేశారు. అంతకన్నా తక్కువకు తీసుకొనేవారు ఎవరున్నారు ? ఎక్కువ తీసుకొనేవారిని నేను చూపగలను. "నీవు ఇంత తీసుకోవచ్చును" అని fix చేసిన తరువాత ఎవ్వరూ కూడా తక్కువ తీసుకోరు. ఎక్కువ తీసుకోడానికి అవకాశం కల్పించారు. తక్కువ తీసుకోడానికి భూస్వాములు తెలివి తక్కువవారు కాదు.

Commercial crops లో 45% అనేది ఎక్కడయినా వున్నదా? దుగ్గిరాలలో ఉయినా సరే 12 పుట్ల పసుపు పండితే 3, 4 పుట్లు ఇవ్వాలని ఉన్నదా?

Select Committee Report లో కూడా ⅓ కంటె ఎక్కువ ఎక్కడాలేదు. ⅓ భాగం తీసుకుంటామంటూనే బిల్లులో మాత్రం 45% అని వ్రాశారు. అట్లా ఎందుకు వ్రాయవలసి వచ్చింది? కనీసం existing కౌలు రేటు పెట్టాలని కోరినాము. ఇందాక ఒక suggestion చేశాను. ఇప్పుడు మళ్లీచేస్తున్నాను. ఈ బిల్లులో existing కౌలు రేటు అని ఒక క్లాజు తప్పకుండా వ్రాయాలని కోరుతున్నాను. అది వ్రాయడానికి ప్రభుత్వం సమ్మతిస్తున్నట్లు కనబడుటలేదు.

Tenants కు ఏదో కొద్దిగా కాకపోతే కొద్దిగానైనా సహాయం చేస్తామన్నట్లు ఈ బిల్లులో సూచించినట్లయితే దీనిని ఇంకా ముందుకు తీసుకుపోవడానికి అవకాశం ఉంటుందని మేము ఆశించాము. కాని దీనిలో కనీసం ఆ పోకడగాని, చిహ్నముగాని ఎక్కడా కనపడకపోవడం చాల శోచనీయమైనటువంటి విషయం. Inams Bill వచ్చినపుడు చంద్రమౌళిగారిని చిన్న చిన్న రైతుల విషయం ఏమిటి? అని అనేక తడవలు ప్రశ్నించారు. 4 ఎకరాలు, 5 ఎకరాలు చేసుకొనేవాళ్లు చాలమంది ఈ రోజున ఉన్నారు. వాళ్ల సంఖ్యకూడా ఇప్పుడు గోపాలరెడ్డిగారికి చూపించాను. మొత్తం కౌలుకు ఇచ్చేటటువంటి భూమి 15,47,000 ఎకరాల చిల్లర ఉన్నది. దానిలో 5 ఎకరాలకులోపు ఉండేటటువంటి వాళ్లక్రింద ఉన్నభూమి 2,15,000 ఎకరాలు మాత్రమే. ఇంకా 13 లక్షల ఎకరాల భూమి ఉన్నది. Tenant అయినా, చిన్నరైతు అయినా, కౌలుదారు అయినా, ఎవరయినాసరే అంతాబ్రతికి సుఖంగాఉండాలనే కోరుతున్నాము. కాని మీలాగ చిన్నవాళ్ల పేరుచెప్పి, పెద్దవాళ్లకు రక్షణ కలిగించడానికి పూనుకోలేదు. ఇప్పుడున్నటువంటి కౌలు 3 ఏండ్లు అయ్యేటప్పటికి అంతం ఐపోతుంది. అంటే చిన్నవాళ్ళకు, పెద్దవాళ్ళకు అందరు కూడా 3 సంవత్సరాల అనంతరం కౌలుదారుని భూమినుంచి తొలగించడానికి అవకాశం కల్పించారు. దీనివల్ల పెద్ద భూస్వాములవల్ల కౌలుదారునికి చాల కష్టము కలుగుతుంది. అందువలన 3 ఏండ్లు అనేది 5 ఎకరాల లోపువాళ్లకు పెట్టి మిగిలినవాళ్లకు 6 సంవత్సరాలు పెట్టండి. లేకపోతే రేపే రాజాగారిలాంటివారు పొలంలోనుంచి కౌలుదార్ల నందరిని తొలగించడానికి తయారౌతారు. అనేక శాసనాలున్నప్పటికి ఇప్పటికి తొలగించబడినవాళ్లే దిక్కులేనటువంటి పరిస్థితిలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితులలో బిల్లులో ఈ విషయాలేమి లేకపోవడం చాల శోచనీయమని మేము అనుకొంటున్నాము. ఈ బిల్లును ఏ విధంగాచూసినా, కౌలుదార్లకు ఏమాత్రం ఉపయోగ

పడడంలేదని నేను చెబుతున్నాను. ఈనాడు కౌలుదారుల సంఖ్య అతి తక్కువ మొత్తానికే పరిమితం అయింది. 8·1% కంటె ఎక్కువలేదు. అలాంటివానిని పరిష్కారం చేయడానికే మనం ఈ విధంగా బిల్లు తీసుకువచ్చినప్పుడు ఇంకా పెద్ద పెద్ద భూసంస్కరణల విషయం ఆలోచించే పనికూడా ఉండదేమో ననుకొంటాను. వ్యవసాయ కూలీల విషయంకూడ ఆలోచించాము. అందువల్లనే మొత్తం కౌలుకు తీసుకొన్నటువంటి భూమిని, తనకున్నటువంటి భూమిని, రెంటినికూడా పరిమితం చేయాలని మేము కోరుతున్నాము. తనకున్నటువంటి భూమి, కౌలుకు తీసు కొన్నటువంటి భూమి ఈ రెండు కలిసి 10 ఎకరాలకు మించకుండా చేసి, మిగిలిన భూమిని, ఎవరికైతే బిల్లులోనుంచే తొలగించుతామో అంటే 5 ఎకరాల లోపు వాళ్లకి ఇచ్చినట్లయితే మనం తప్పకుండా ఈ సమస్యను పరిష్కారం చెయ్య గలుగుతాము. నిజంగా భూ సంస్కరణలు ఎప్పుడైనా చేయాలనే కోరిక, ఆశయం ప్రభుత్వానికి ఉండి ఉంటే ఈ బిల్లులో ఇంకొకటి కూడా పెట్ట వచ్చు. ఒక వ్యక్తి personal cultivation ఎంత చేయగలడని, ట్రాక్టర్లతో గాకుండా మామూలు ఎద్దులు, నాగళ్ళతో ఎంతవరకు personal గా cultivate చేయగలడని చూస్తే పెద్దపెద్ద ఆర్థిక వేత్తలంతా 15 ఎకరాలకంటే ఎక్కువ చేయలేడని చెపుతున్నారు. కనుక 15 ఎకరాలని limit పెట్టి మిగిలినది కౌళ్లకు ఇప్పించండి. Land reforms తెచ్చేలోపల కౌలురేట్లు అమలులో ఉంటాయి. ఈ విధంగా సమస్య పరిష్కారం అవుతుంది. మన దేశాన్ని ముందుకు తీసుకుపోవాలన్న, Socialistic Pattern of Society తీసుకురావాలన్న భూసంస్క రణల అవసరం ఎంతైనా ఉన్నది. ఈనాడు ప్రజలలో కొనుగోలు శక్తి పెరగా లనేట్లయితే కనీసం కౌలుదార్లకు ఎక్కువ అవకాశాలు కలిగేటట్లుగా, లాభ కరంగా ఉండేటట్లుగా ఈ సమస్య పరిష్కారం అయినప్పుడే అది సాధ్యపడుతుంది. లేకుంటే మనం వేసుకున్న plan లన్నీ తల్లక్రిందులవడం తప్ప మరేమిలేదని తెలియజేస్తున్నాను. ఈ కారణాలవల్ల Select Committee report తో వచ్చినటు వంటి బిల్లును మేము ఏమాత్రం కూడా బలపరచలేకుండా ఉన్నామని తెలియ జేస్తున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI:—అధ్యక్షా, చాలమంది సభ్యులు ఇప్పుడు ప్రవేశపెట్టినటువంటి కౌలుదారు రక్షణ బిల్లును గురించి మాట్లాడారు. మొట్టమొదటగా మాట్లాడిన రత్నసభాపతిగారు 4, 5 విషయాలలో జనరల్ గా ఆ point తీసుకువచ్చారు. వాటిని గురించి మాట్లాడబోయేముందు 2, 3 విషయాలు ఈ House కి మీద్వారా మనవి చేయదలచుకొన్నాను. కాంగ్రెసువారికి ఎన్నో సిద్ధాంతాలు ఉన్నాయి. ఎన్నో ఆశయాలు ఉన్నాయి.

Sri Pillalamarri Venkateswarlu] [23rd August 1956

ఎన్నో కమిటీలను వేశారు. వాటినన్నిటిని కొట్టివేసి ఒక్క లక్కరాజు సుబ్బారావుగారి కమిటీని పట్టుకొనే ఇదంతా చేశారనేటటువంటి general observation ఒకటి ఉన్నది. ఇది చాల అన్యాయమని నేను అంటున్నాను. లక్కరాజు సుబ్బారావు కమిటీవారు ఆ కమిటీలో ఉన్నటువంటి వారి అభిప్రాయాలన్నిటిని ఆలోచించడమే కాకుండా అక్కడక్కడకు వెళ్లి గ్రామాలలోను, ఇతర ప్రాంతాలలోను ఉన్నటువంటి పరిస్థితులను విచారించారనే విషయం నేను సభ్యులకు మనవి చేస్తున్నాను. రాఘవేంద్రరావుగారి కమిటీలో ౩ వ వంతు land owner కి ఉండాలని చెప్పినట్లు వారే చెబుతున్నారు.

SRI B. RATHNASABHAPATHI:—Existing rates ఆ విధంగా ఉన్నాయని, దానిని మార్చాలని చెపుతున్నాము.

THE HON. SRI K. CHANDRAMOULI :—Existing rates ఆ విధంగా ఉన్నాయనే వాదన అయినా ఉన్నది కదా, కాబట్టి ఆ విధానం వల్ల ఒక వైపువారు ఒప్పుకోకుండా, ఒక పక్షమువారే వాదన చేయడం న్యాయం కాదు. ఎక్కడైనా కష్టాలు, చిక్కులు ఉంటే వాటన్నిటిని ఒకేసారి అమాంతంగా తొలగించుతామని గట్టిగా చెప్పలేను గాని, తొలగించడానికి ప్రయత్నం చేసి సాధ్యమైనంత వరకు తొలగించుతామే గాని, ఒక్కసారి ప్రపంచాన్నంతా స్వర్గ రాజ్యంగా మార్చుతామని అంటే అది సాధ్యంకాని విషయం. మానవుల మానసిక తత్వము, సామాజిక తత్వము గాని తెలిసిన వారెవ్వరు కూడా అటువంటి వాదన చెయ్యరనే నేను అనుకొంటాను. గోపాలకృష్ణయ్యగారు ఒక observation చేశారు. తోటలు వేలం వేస్తారని వారికి ఎట్లా తెలిసిందో నాకు తెలియదు. తోటలు వేలం వేయరు. ఫలసాయం వేలం వేస్తారు. నిమ్మ, నారింజ, దబ్బ ఇటువంటి తోటలను చాల చోట్ల పెంచుతారు. పెంచిన తరువాత వచ్చే ఫలసాయాన్ని వేలం వేస్తారు. అందరికి మంచిహృదయం కావాలని కూడా చెప్పారు. విధానాలలో అభిప్రాయ భేదాలు ఉంటే ఉండవచ్చు గాని దయ విషయంలో మీ కంటె తీసిపోమని నేను గట్టిగా చెప్పుతున్నాను. ఎప్పుడూ కూడా వెంకటేశ్వర్లుగారు కాంగ్రెసు సభ్యులను చూపించి వారిలో ఏవో అభిప్రాయభేదాలున్నాయని, వారు ఇట్లా అన్నారని వీరు ఇట్లాన్నారని చెప్పడం పరిపాటి అయిపోయింది. అందువల్ల ముందు మీ యిల్లు మీరు చక్క బెట్టుకోవడం చాలమంచిదని వారికే నేను చెపుతున్నాను.

అందువల్ల ఇప్పుడు ఈ బిల్లు అంతా పరిపూర్ణంగా, సమగ్రంగా ఉన్నది. దీనిలో ఏమీ లోపాలు ఉండవు. పని చేసేటప్పుడు ఏమి చిక్కులు, కష్టాలు రావు అనేటటువంటి పిడివాదము చేసేవాణ్ణి గాను. నిజంగా కష్టమైన విషయం ఏదైనా

ఉంటే దానిని ఆలోచించడానికి ఎప్పుడూ అభ్యంతరంలేదు. నేను ఒక విషయము మనవి చేయదలచినాను. కూర్మయ్యగారు ఎప్పుడుకూడ కాంగ్రెసువారే. నా కన్నా ముందునుంచి కాంగ్రెస్‌లో ఉన్నవారు. కాంగ్రెస్‌లో ఉన్నటువంటి వ్యవహారం వారికి బాగా తెలుసు. అయినప్పటికీ వారు ఎప్పుడూ స్వాతంత్ర్యముకన్నా స్వేచ్ఛనే ఎక్కువ ప్రేమిస్తూఉంటారు. అయితే ప్రతి సభ్యుడు ఎవరి అభిప్రాయాలు వారు చెప్పడం న్యాయమే. కాని ఉన్నవి, లేనివి కలగూరగంపగా చెప్పితే మాత్రం న్యాయమనిపించుకోదు. అనేక విషయాల, అనేక దృక్పథాలతో దీన్ని ఆలోచించకుండా తెచ్చిపెట్టారు అనడం మాత్రం న్యాయం కాదు. దీంట్లో ప్రధానమైనది, పంటను పంచుకొనే విషయంలో 50 percent చాలా ఎక్కువ అని, అది తగ్గిస్తే బాగుంటుందని చెప్పారు. దీనిని 45 percent చేయండని చెప్పారు. ఈ rates లో అభిప్రాయభేదాలు ఉన్నాయి. అవి honest గా ఉన్నటువంటి అభిప్రాయభేదాలే నని ఒప్పుకొంటున్నాను. కాని, ఈ వ్యవసాయం విషయంలో మామూలుగా ఎవరి ప్రాంతాల గురించి వారు ప్రధానంగా చెప్పుకోవడమనేది మానవ స్వభావము. నేను తెనాలి తాలూకానుంచి వస్తే, ఎక్కువగా తెనాలి తాలూకా నా దృష్టిలోఉంటుంది. కనుక ఏ యే ప్రాంతాలనుంచి వచ్చినవారు, ఆయా ప్రాంతాల గురించి stress చేసి ఎక్కువగా చెప్పుతూ ఉంటారు. మిగిలిన విషయాలు కొన్ని వారికి తెలియకపోవచ్చు. ఆ దృష్టితో చూచినప్పుడు అభిప్రాయభేదాలు ఉంటే ఉండవచ్చు. కాని వారు చెప్పేదానికంటె కొన్నిచోట్ల ఇంకా దారుణపరిస్థితులున్నాయి. వీటన్నింటిని ఆలోచించి ప్రభుత్వము పెట్టినటువంటి ప్రధానమైన సూత్రము మాత్రము గమనించవలసి యున్నదని మనవి చేస్తున్నాను. దీంట్లో ముఖ్యంగా రైతుకు కౌలుదారుకు మధ్యన సామరస్యం ఉండడానికిగాను వారికి విశాల స్వాతంత్ర్యాన్ని, అధికారాన్ని ఇచ్చాము. వారిలోవారికి సామరస్యం కలుగజేసుకోవలసిందని, అది ఉంటేనే వ్యవసాయం సక్రమంగా జరుగుతుందని, ఫలసాయం ఎక్కువ అవుతుందని ఇది ఉభయులకు శ్రేయస్కరమని, పరస్పరంగా చీటికిమాటికి తగాదాలు పెట్టుకొంటె లాభములేదు అనేటటువంటి ప్రధాన సూత్రమును ఈ బిల్లులో పెట్టాము. చాలామట్టుకు వీరిరువురికి మధ్యన సామరస్యం లేనిది వ్యవసాయం బాగా జరుగదు. వ్యవసాయమే కాదు, ఏ వ్యవహారమైన జరగడం కష్టము. అయితే ముఖ్యంగా వ్యవసాయంలో అనేకమైన చిక్కులు, కష్టాలు, నష్టాలు ఉంటాయి. వీరిద్దరు పరస్పరంగా చేసుకోవలసిన వ్యవహారాలు ఉంటాయి. అనక తరుణం మించిపోయినట్లయితే, అనేక కష్టాలు కలుగతాయి. అందువల్ల ఈ సామరస్యాన్ని దృష్టిలో పెట్టుకొని, ఎక్కువ abnormal గా పోకుండా, అన్ని ప్రాంతాల విషయాన్ని చూచి, ప్రభుత్వము ఈ rates ను fix

Sri K. Chandramouli] [23rd August 1956

చేయించవని నేను మనవిచేస్తున్నాను. దీనివల్ల ఒక చోట కొంత hardship కన్పక వచ్చును. ఇంకొక దృష్టితో చూస్తే, ఇంకొకచోట రైతుకు కష్టం కలుగవచ్చు; మరొకచోట కౌలుదారుకు కష్టంగా ఉండవచ్చు. అన్ని చోట్ల పరిస్థితులు ఒకే విధంగా ఉంటాయని నేను అనను. ఒక జిల్లాలోనే, ఒక తాలూకాలోనే, లేక ఒక గ్రామంలోనే మార్పులు ఉండేటటువంటి వ్యవహారమిది. అందువల్ల ఈ బిల్లు ఇటువంటి విశాలమైన దృక్పథంతో తెచ్చినది గాని కేవలం ఏదో భూస్వాములందరిని రక్షించడానికని, కౌలుదారులందరిని భక్షించడానికని ఆ ఉద్దేశంతో తెచ్చినటువంటిదికాదు. ఏదైనా ఒక చట్టము చేసినప్పుడు, దానివల్ల ఏవైన చిక్కులువస్తే, వాటిని సవరించడానికిగాని సరిదిద్దడానికిగాని ఈ సభకు సంపూర్ణమైనటువంటి అధికారమున్నదని నేను మొదటినుంచి చెప్పుతూనే ఉన్నాను. మేము ఏదో పెట్టాము, కాబట్టి ఇది ఉండవలసిందే అనేటటువంటి పిడివాదము చేసి false prestige మీద నిలబడేటటువంటిది కాదు ఈ ప్రభుత్వము అని మనవి చేస్తున్నాను. ఇదివరకు కూడా, అనేక సందర్భాలలో, సభ్యులనుంచి చక్కని సలహాలు, చక్కని విషయాలు వచ్చినపుడు, నేను అనేకసార్లు అలాంటి సవరణలను ఒప్పుకొన్నానుకూడ. కనుక ఈ విషయాన్ని ఆ విశాలమైన దృక్పథంతో చూడవలసిందని కోరుతున్నాను. పంటలవిషయంలో గాని, catch crop విషయంలోగాని, గడ్డి విషయంలోగాని పంచుకొనే విషయంలో అనేక చోట్ల అనేక విధాలుగా ఉండవచ్చు. కొన్నిచోట్ల catch crop పంచుకొనేది ఉన్నదని, కొన్ని చోట్ల లేదని, ఆ ప్రాంతములో గడ్డి మాత్రమే ఇస్తారని ఇటువంటి విషయాలన్ని ఉన్నాయి. పంటలో కొంత భాగము తీసుకొంటే మరి గడ్డి ఏమి ఇవ్వలేదని అన్నప్పుడు, ఆ విషయం కూడ ఆలోచించండి. ఒక్కొక్కప్పుడు ధాన్యంకన్నా గడ్డికి ఎక్కువ ధరలు ఉండేటటువంటి ప్రాంతాలుకూడా ఉన్నాయి. అందువల్ల ఈ విషయాలన్ని ఆలోచించకుండా ఎంతసేపటికి ఇదే చేద్దామని అంటే న్యాయమైన విషయం కాదు. ఒక విషయం మాత్రం మనమందరము ఒప్పుకోవాలి. ఏది ఎట్లు ఉన్నా, భూమిమీద కౌలుదారు, రైతు అనే పదనిర్వచనం ఉన్నంతకాలము ఏ proportion లో నైనా కొంత భాగము ఉండాలనేది మాత్రం మనం ఒప్పుకోకుండా అసలు భాగమే అక్కరలేదు అనే పిడివాదన చేసినట్లయితే అది న్యాయమైన విషయం కాదు. అందువల్ల catch crop విషయంలో ప్రభుత్వం పెట్టినటువంటి clause లో భాగం కావాలి అన్నప్పుడు మామూలుగా గడ్డి విడిచిపెట్టడం జరిగిందంటే, అది ఇటువంటి ఉద్దేశంతోనే, tenant ను దృష్టిలో పెట్టుకొనే ప్రభుత్వము ఈవిధంగా చేసిందని చెప్పుతున్నాను. ఇంకా తక్కిన విషయాలు ఉన్నాయి. ఇదంతాకూడ ఇదివరకే మూడుసార్లు discuss చేశాము. Clause by clause వచ్చినప్పుడు

అవన్నీ ఆలోచిస్తాము కాబట్టి సభ్యులందరు కొంతశాంతంగా ఈబిల్లు త్వరగా pass అయ్యేటట్లు తోడ్పడవలెనని మనవిచేస్తున్నాను.

Mr. SPEAKER :—There are two dilatory motions, of which one is to refer to the Select Committee and the other is to circulate the Bill for eliciting public opinion. Of these two motions the one for circulating the Bill for eliciting public opinion is more dilatory and that motion is that of Sri Vemayya. I suppose Sri Vemayya is not pressing his motion.

SRI S. VEMAYYA :—I am pressing my motion, Sir,

Mr. SPEAKER :—The question is—

The Andhra Tenancy Bill, 1956 be circulated for eliciting public opinion.

The motion was declared lost. Sri S. Vemayya wanted a poll to be taken. Voting by counting of heads was taken, 18 voted for the motion and 69 against the motion. The motion was lost.

Mr. SPEAKER :—I will now put the amendment of Sri Vavilala Gopalakrishnayya to the vote of the House.

The question is:

"That the Bill be recommitted to a Select Committee."

The motion was declared lost.

Sri Vavilala Gopalakrishnayya demanded a poll.

Mr. SPEAKER :—There is a rule in the Assembly Rules that where the poll is unnecessary or frivolous, the Speaker has the discretion in the matter. If you persist, you will be compelling me to call it by the latter.

Then, voting by counting of heads was taken; 18 voted for the motion and 69 against the motion.

The motion was lost.

Mr. SPEAKER :—I will now put the main motion to vote.

The questlon is :

"That the Andhra Tenancy Bill, 1956, as reported by the Select Committee, be taken into consideration."

The motion was carried and the Bill was taken into consideration.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా, నేను దీనికి protest క్రింద walk-out చేస్తున్నాను.

Mr. SPEAKER :—What is it you are walking for?

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఈ బిల్లును consideration stage కు తీసుకుని రాకుండా, తిరిగి దీనిని ఆలోచించకుండా ప్రభుత్వం rush through చేస్తున్నందుకు దానికి protest గా నేను walk-out చేస్తున్నాను.

Mr. SPEAKER :—ఓ. అంతేనా! Not for the ruling of the Chair (Laughter).

Clause 3

Mr. SPEAKER :—The motion is:

"That clause 3 do stand part of the Bill."

SRI PILLALAMARRI VENKATESWARLU :—All the amendments will be moved from our side. Because it is an important clause. I wish to have some debate on this.

Mr. SPEAKER :—Yes.

SRI PILLALAMARRI VENKATESWARLU :—If the Minister is entitled to speak and if he has got any thing to say, it is better he explains it to us also.

THE HON. SRI K. CHANDRAMOULI :— ఇప్పుడు నేనేమీ ఉపన్యాసము చేయ దలచుకోలేదండి. దీనిని గురించి యిదివరకే చాల భాగము discussion జరిగింది. అందువల్ల నేను యీ క్లాజును ప్రతిపాదించు చున్నాను.

SRI PILLALAMARI VENKATESWARLU :—Sir, I move

1. In sub-clause (i) (a) of clause 3, for the figures "50%", substitute the figures "40%".

2. In sub-clause (i) (b) of clause 3, for the figures "$28\frac{1}{3}$%" substitute the figures "25%".

3. In sub-clause (i) (c) of clause 3, for the figures "45%", substitute the figures "25%".

4. In sub-clause (ii) of clause 3, for the figures "45%", substitute the figures "25%".

5. Delete the Explanation in clause 3.

6. For the existing Explanation, substitute the following Explanations :—

"*Explanation* (*1*).—All catch crops including straw grown on wet lands shall go entirely to the tenants"

Explanation (*2*).—Instead of " bear " substitute " share ". After " threshing" add the following " In proportion to the division of the produce between the landlord and the tenant "

అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనక్లాజు. దీనిమీదనే అసలు ప్రభుత్వం యొక్క దృక్పథము, opposition పార్టీ యొక్క దృక్పథము మీద ఆధారపడి యున్నది. దీనిలో మొదటి పాయింటు ఏమిటంటే, maximum rent అని తీసుకువచ్చారు. Maximum యింతకంటె ఎక్కువ ఉండకూడదు అని అంటున్నారు. ఇంత maximum rent ఉండటానికి ఏ basis మీద నిర్ణయించారు ? Maximum rent కు, fair rent కు ఏమైనా సంబంధము ఉన్నదా ? Fair rent కావా లని అంటూంటే, maximum rent తెచ్చి సూచిస్తున్నారు. అన్నిచోట్ల లోనూ యీ రోజున యింత fair rent అని చెబుతున్నారు. ఆ విధముగా కాకుండా, యిక్కడ దీనికే maximum rent అని తెచ్చి చెబుతున్నారు. అంటే ఇంత ఎక్కువ రెంటు వసూలు చేయటానికి వీలు ఉన్నదని చెబుతున్నారు. అయితే కొంత మంది maximum rent అని పెట్టినప్పుడు, యింక దానిపైన వసూలు చేయవలసిన పనిలేదు. ఈ రోజున 50% తీసుకోమని భూస్వాములకు చెబుతున్నా రంటే, కొన్ని జిల్లాలలో యింత రెంటు లేనేలేదు. ఉదహారణకు అనంత పురం జిల్లా చూడండి. అక్కడ కూడా యీ రోజున 25% ఉన్న చోట్లలో కూడ 50% తీసుకోమని చెప్పడము లేదు అని సమాధానము చెప్ప వచ్చు. కాని ఎప్పుడైతే 50% maximum rent అని, తెలియజేశామో, అదే minimum rent గా అనేకచోట్లలో తయారవుతున్నది. అందువల్ల maximum rent 50% ముఖ్యముగా delta areas లో తీసుకునివచ్చి సూచిస్తున్నారు. అంటే first class irrigation sources ఉన్న చోట్లలో అన్నమాట. దీనికి ఎప్పుడైతే 50% అని చెప్పారో దీనిని గురించి మనము యిప్పుడు ఆలోచించవలసి యున్నది. 50% అంటే, ఏమిటి ? ఈనాడు. కృష్ణా జిల్లాలో ఉన్న గుడివాడ తాలూకా ఉదహారణగా తీసుకుంటే అక్కడ ఎకరానికి 15 బస్తాల దగ్గరనుంచి తీసుకుంటు న్నారు. ఆ తాలూకాలో ఎకరమునకు 20 బస్తాలు పండే చోట్లలో 18, 19 బస్తాల వరకు తీసుకునే చోట్లు ఉన్నవి. అంత ఎక్కువ మక్తా తీసుకునే మహాన్సు

Sri Pillalamarri Venkateswarlu] [23rd August 1956

బాపూజీ అక్కడ ఉన్నారు. అయితే అటువంటివారందరిని ఆదర్శపురుషులుగా తీసుకోవద్దని, వారిని మనకు measuring rod గా తీసుకోవద్దని నా కోరిక. అంతే కాని కొన్నిచోట్ల తీసుకొని, average మీద ఎంత అవుతుందో ఆలోచించండి. ఎకరానికి ఇరవై బస్తాలు పండించే చోట్లలో, 15 బస్తాలు తీసుకోవచ్చు. మిగతా అయిదు బస్తాలు కౌలుదారుకు. వ్యవసాయపు ఖర్చులు భరిస్తాడు గనుక, అవి అతనికే వదిలివేస్తున్నారు. ఈ రోజులలో జరిగేపద్ధతి అదే. ఇది ఒక customary గా వస్తున్నది. ఇది మా అనుభవాన్నిబట్టి చెప్పడములేదు. దేశములో అందులో ముఖ్యంగా యీ delta areas లో జరిగే పద్ధతిని మీ దృష్టికి తెస్తున్నాను. ఈ అయిదు బస్తాలు వ్యవసాయపు ఖర్చులకు చాలవుగనుకనున్నూ, అతని కుటుంబము పోషించుకోవలసిఉంటుంది గనుక catch crop లో గాని, గడ్డి వగైరాలు గాని భూస్వామి కోరడములేదు. కోరడమనేది లేకుండా, యిది కౌలుదారుడే తీసుకుంటాడు. ఇందులో ఏమాత్రపు భాగము కూడా భూస్వామికి యివ్వరు. ఇదే ఈనాటి వరకూ జరిగే పద్ధతి అని అంటున్నాను. బహుశ ఎక్కడైనా బ్రాహ్మణులు గడ్డి గాని, catch crop లో ఏదైనా కోరితే, కౌలుదారుడు దాక్షిణ్యము వహించి ఏదో కొంత యిస్తే యివ్వవచ్చును. అంతేగాని యిది condition అనేది ఎక్కడనూ లేదు. ఈ విధముగా ఏదైనా యిస్తే, అది భూస్వాముల కళ్ళనీళ్ళు తుడవటానికనే చెప్పవచ్చు. గట్టిగాఅడగటానికి వీలులేదు. ఇదిగాక ముందు సంవత్సరము కవులుకు భూమి యిస్తారో యివ్వరో అనే obligation మీద, catch crop లో గడ్డిగాని, జనపకట్టె, మినుములు, పెసలు ఏవైనా పండితే, కొంచెము దయదలచి యిస్తాడు. ఆ యివ్వడము కూడ వాళ్ళ యిద్దరి మధ్యనున్న మంచితనమును బట్టి ఉంటుంది. ఇప్పుడు యీ చట్టము ప్రకారము కవులు ఆరు సంవత్సరాలు అని నిర్ణయిస్తున్నారు. ఆరు సంవత్సరాల వరకు కవులు కాలపరిమితి గ్యారంటీ ప్రభుత్వము యిస్తున్నప్పుడు, యిక ఆ కౌలుదారుడు భయపడవలసిన అవసరము ఏమిఉన్నది? ప్రభుత్వమే కౌలుదారునియొక్క interests కాపాడుతున్నట్లే. అప్పుడు ఆయనకు భయము ఉండదు. భూస్వామి కౌలుదారుమీద ఎంత వత్తిడి తీసుకుని వచ్చినాకూడా, ప్రభుత్వము కౌలుదారుని పక్షమున ఉంటున్నప్పుడు, కౌలుదారుడు భయపడవలసిన పనిలేదు. పైగా భూస్వామికి, catch crop లో భాగముకూడ యిప్పించుచున్నది. అసలు main crop అంతాకూడా భూస్వామికే యిచ్చినప్పటికూడ భూస్వామికి కనీసము రెండు వందలకు తక్కువ కాకుండా మిగులుతున్నది. మన డిప్యూటీ స్పీకరుగారు కూడ కౌలుదారునికి వ్యవసాయపు ఖర్చులు చాలా అవుతాయి గనుక catch crop లో భాగము యివ్వనక్కరలేదన్నారు. ఈ విషయము ప్రభుత్వం దృష్టిలో పెట్టుకున్నారా?

Catch crop లో భూస్వామికి భాగము యిచ్చేటట్లయితే, అప్పుడు వ్యవసాయపు ఖర్చులు మినహాయించండి; దానిమీద భూస్వామికి భాగము పెంచండి. అప్పుడు మా కేమీ అభ్యంతరము ఉండదు. అందులో అర్థము ఉన్నది. కౌలుదారుడు వ్యవసాయపు ఖర్చులు భరించి, catch crop లో భాగము యిస్తే యిక అతనికి ఏమి మిగులుతుంది? పైగా main crop లో 50% యివ్వాలని అంటున్నారు. ఎకరానికి ఇరవై బస్తాలు పండిస్తే, అందులోవి 15 బస్తాలు భూస్వామికి యిచ్చినట్లయితే యిక కౌలుదారునకు మిగిలేవి main crop లో నుంచి, 5 బస్తాలేగదా! ఈ అయిదు బస్తాలున్నూ వ్యవసాయపు ఖర్చులక్రిందపోతే, catch crop లో ఏ 150 రూపాయలో వస్తే, అందులో యింకా భాగము భూస్వామికి యిప్పించడము న్యాయముకాదు. కాబట్టే, మేము యీ catch crop లో భాగము యివ్వమని చెప్పేదానికి వ్యతిరేకిస్తున్నాము. మా ప్రాంతాలలో ఎక్కడైనాసరే 45% భాగము యిచ్చే కౌళ్లు అయినా ఎక్కడనూ లేవు. అలాంటిది ప్రభుత్వం యీనాడు 50% భాగము భూస్వామికి యివ్వాలంటున్నారు. ఇంకనూ ప్రభుత్వము యీనాటి రేట్లకంటే యింకా తగ్గించి నిర్ణయించడానికి బదులు, ఎక్కువగానే యిప్పిస్తున్నది. అది అంతా ఆలోచించినట్లు లేదు. ఏమైనా మార్గాలు కవులుదారుకు నష్టపడకుండా చూడాలి. కాని కవులుదారుడు యిదివరకటికంటే యింకా నష్టపడే ఏర్పాటు యీ బిల్లుద్వారా అవుతున్నది. ఇదివరకు ఉన్న రేటుకంటె ఎక్కువగా నిర్ణయించుచున్నారు. అంతేకాదు, 45%, 50% నిర్ణయించేటట్లయితే ఖర్చులు చెరిసగముగా భరించేటట్లుగా కూడా నైనా చేయలేదు. పోనీ ఆ విధముగా చేసేటప్పుడు ఖర్చులు చెరిసగము భరించేటట్లుగానైనా చేయండి. ఆ విధముగా చేస్తే కొంతవరకు కాకపోయినా కొంతవరకైనా కవులుదారుడు నష్టపడకుండా ఉంటాడు గదా!

తరువాత commercial crops విషయము ఒకటి ఉన్నది. మనకు చెరుకు పండే చోట్లు ఉన్నవి. Commercial crops విషయములో భూస్వామికి 45% భాగము యివ్వాలని అంటున్నారు. ఇక్కడ మన ప్రక్కన కూర్చునిఉన్న సభ్యులలో కొంత మంది చెరుకు పంట వేయటానికి కౌలుకు యిచ్చి వచ్చినవారున్నారు. ఈలాంటి పరిస్థితులు మరచి పోయి, యిక్కడ 45% యివ్వాలని అంటున్నారు. ఇది ఎంతవరకు న్యాయమో అర్థము కావడము లేదు. పోనీయండి. నేనొక సూచన చేయదలచాను. అది ప్రభుత్వము పరిశీలించుతారని ఆశిస్తున్నాను. ఏమిటంటే, ఇప్పుడు ఉండే existing rates ను పెంచకుండా ఉండే నిబంధన యీ బిల్లులో పెట్టండి. చంద్రమౌళిగారు యిందులో రాజీ యేమీ లేదని అంటున్నారు. వారు చెప్పేదానిని బట్టి యేమేమో ఏదో

తగాదాలు చేయటానికి యిక్కడికి వచ్చినట్లు దానికి రాజీ యేమీ లేదని వారు చెబుతున్నట్టుగా ఉన్నవి. మేము కోరేదల్లా కౌలుదారుకు యిక మీదట నష్ట పడకుండా చేయాలంటే, యిప్పుడు ఉండే రేటును పెంచకుండా ఏర్పాటు చేయండి. అప్పుడు భూస్వామి నష్ట పడడు, దేశములో చాలా చోట్లలో 25%, 30% ఉంటూంటే, 50%,45% ప్రకారము యిచ్చే ఘటనలు ఎన్నో ఉన్నవి. వ్యవసాయపు ఖర్చులుకూడ sharing system మీద కౌలుకు తీసుకొనేచోట్లుకూడ చాలా ఉన్నవి. ఆ పద్ధతి ప్రభుత్వానికి తెలిసిఉండినను, యీబిల్లులో ఆ ప్రస్తావన ఎక్కడనూ లేదు. ఆ విధముగా చేయటానికి సెలెక్టు కమిటీలో నచ్చచెప్పటానికి మేము ప్రయత్నించాము. కాని అది మావల్ల కాలేదు. అక్కడ కమిటీలోకి మామూలు సభ్యులు ఒకరో యిద్దరో తప్ప మరెవ్వరూ రాలేదు. అక్కడ వచ్చి కూర్చున్న వారందరూ పెద్దపెద్ద భూస్వాములే. అటువంటి వారు అక్కడ వచ్చి కూర్చుంటే, యిక మామాట వినేవారు ఎవ్వరూ లేకపోయినారు. అందువల్ల యీ సభలోనైనా నేను యీ కనీసపు సవరణ చేయమని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వానికి నిజముగా కౌలుదారుడు నష్టపడకూడదు అనే ఉద్దేశ్యము ఉంటే, యిప్పుడు ఉంటువున్న కౌలురేట్లు యిక మీదట పెంచము అనే హామీ యివ్వమని కోరుతున్నాను. ప్రభుత్వము యీబిల్లు విషయములో ప్రకటించిన ordinance భూస్వాముల హక్కులను రక్షించటానికి తప్ప, కౌలుదారునకు సహాయపడేదేమీ కాదని అంటున్నాను. మేము చేసిన సూచనలలో ఒకటైనాసరే అంగీకరించి యీ బిల్లులో తగిన మార్పులు చేయమని నా కోరిక. ప్రభుత్వము యీకాస్త సవరణ ఆమోదిస్తారనుకుంటున్నాను. మంత్రిగారు రాజీ అంటున్నారు. రాజీ అంటే, ప్రతిదానిని అంగీకరించమని మేము చెప్పడము లేదు. మేము చేసిన సవరణలు సరియైనవి అవునా కాదా అనేది ఆలోచించండి. 50% ఎక్కడైతే పెట్టుతున్నారో అంతకంటె తక్కువగా ఉన్నదానిని పెంచకుండా వుండే అవకాశము అయినా ప్రభుత్వాన్ని యివ్వమని అంటే, అదికూడా అంగీకరించకుండా, అసలు మమ్ములను ఏదోవిధముగా ప్రారంభించనివ్వండి, యింకా కొంతమందిని పొలము లలోనుంచి వెళ్లగొట్టనివ్వండి. తరువాత ఆ విషయము చూస్తాము అని అంటే, అదేమీ సబబుగాలేదు. రెవిన్యూ మంత్రిగారిని కూడా యీ విషయము ఆలోచించ మని అంటున్నాను. ఆ విధముగా చేయకపోతే, యికమీదట యిది శాసనముకూడా కాబోతున్నది గనుక, యిది శాసనము అయితే, యిది చాలా దుష్ఫలితాలకు దారి తీస్తుందని నేను హెచ్చరిక చేస్తున్నాను. ఒకసారి కౌలు రేటును పెంచిన తరువాత, యిక ముందు అది మార్చటానికి చేయగలిగింది యేమీ ఉండదు. ఇప్పుడు తహ శ్శీలుదార్ల విషయము ఎట్లా ఉన్నదో మనము చూస్తూనే ఉన్నాము. తహశ్శీలు

వాళ్లు భూస్వాముల చేతులలో కీలుబొమ్మలుగా లేనివారు ఒక్కరూకూడా కన్పించరు. ఎక్కడైనా ఒకటి అర ఉన్నారేమో ననిపిస్తుంది.

THE HON. Dr. B. GOPALA REDDY :—Even if there is one, better bring it to the notice of the Government.

SRI PILLALAMARRI VENKATESWARLU :— Yes, I can bring to the notice of the Government many names of Tahsildars.

THE HON. Dr. B. GOPALA REDDY :—There are many Tahsildars who are bullied by political parties also.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఆ పాయింటు మీద stick on అయితే తేలిపోతుంది. అందువల్ల నేను యిప్పుడు విజ్ఞప్తి చేయబోయేది యేమిటంటే, ప్రభుత్వంవారు fix చేసిన 45% బదులు 40% అయినా తగ్గించమని అంటున్నాను. కూర్మయ్యగారు కూడ 40% అనే అన్నారు. పోనీ, వారు మీ కాంగ్రెసు పార్టీలోనివారు. ప్రభుత్వము యొక్క పార్టీవారే గదా, వారు చెప్పినదైనా ఆమోదించండి. అదైనా చేస్తే సంతోషిస్తాము. లేకపోతే 33%. 25% యీ విధముగా కౌలురేట్లు ఉన్నవి. ఈ విషయము ప్రభుత్వాన్ని కొంత వరకైనా ఆలోచించమని కోరుతున్నారు. నేను కోరేదల్లా, చివరకు ప్రభుత్వాన్ని కనీసముగా కోరేది కూడా, యిప్పుడు ఉన్నటువంటి rates ఎట్లా ఉన్నవో, అవి మించకుండానైనా చేయమని అంటున్నాను. అది అంగీకరిస్తే యీ బిల్లులో పెట్టవలెనని కోరుతూ, మేము తెచ్చిన amendments అన్ని బలపరుస్తున్నాను.

SRI M. NAGI REDDI :—Mr. Speaker, Sir, I move the following amendments :

1. In sub-clause (i) (a) of clause 3, for the figures "50%", substitute the figures "45%".

2. In sub-clause (i) (c) of clause 3, for the figures "45%", substitute the figures "$33\frac{1}{3}$%".

In sub-clause (i) (c) of clause 3, for the figures "45%", substitute the figures "40%".

3. In sub-clause (ii) of clause 3, for the figures "45%", substitute the figures "$33\frac{1}{3}$%".

Sri M. Nagi Reddi] [23rd August 1956

In sub-clause (ii) of clause 3, for the figures " 40% "45% substitute the figures

